WWW.nindam.co.in
తెలుగు దినపత్రిక
# నినాదం
నిఖార్సైన జర్నలిజం
బుధవారం, జూన్ 11, 2025 | సంపుటి - 21 | సంచిక 265 | వెల - 7 | పేజీలు - 12 - 8
Published from Hyderabad, Vijayawada Circulated from TS and AP.. Hyderabad, Karimnagar, Khammam, Mahabubnagar, Nalgonda, Nizamabad, Warangal, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Ananthapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam

## డ్రోన్లు, మిస్సైళ్లతో దాడి
### ఉక్రెయిన్‌పై విరుచుకుపడ్డ రష్యా

రష్యా 315 షాహిద్ టైప్ యూఏవీలను, డెకాయ్ డ్రోన్లు, రెండు కేఎన్-23 బాలిస్టిక్ మిస్సైళ్లు, అయిదు ఇస్కాండర్ కే క్రూయిజ్ మిస్సైళ్లను ప్రయోగించింది..



2లో..

TV3 CHANNEL

## హైకోర్టులో హరీష్ రావుకు ఊరట
ఎన్నికల పిటిషన్‌ను కొట్టేసిన కోర్టు

# మంత్రుల శాఖల్లో భారీ మార్పులు
### శాఖల కేటాయింపులపై కసరత్తు
## ఢిల్లీలోనే మకాం వేసిన సీఎం
### కేసీ వేణుగోపాల్, ఖర్గేలతో రేవంత్ మంతనాలు



- మంత్రి ఉత్తమ్‌కు హైకమాండ్ పిలుపు
- హుటాహుటిన ఢిల్లీకి పయనం
- పార్టీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, నేతల సమాచారంతో.. మంత్రుల పనితీరుపై ఇప్పటికే మీనాక్షి నటరాజన్ నివేదిక
- ఆసక్తిగా మారిన టీ కాంగ్రెస్ పాలిటిక్స్

2లో..

తెలంగాణ మంత్రుల శాఖల్లో భారీ మార్పులకు అవకాశం ఉన్నట్లు సమాచారం. కొత్త మంత్రులకు శాఖల కేటాయింపుతో పాటు శాఖల మార్పులపైన కాంగ్రెస్ అధిష్టానం కసరత్తు చేస్తోంది. ఇప్పటికే రెండురోజులుగా ఢిల్లీలో మకాం వేసిన సీఎం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ అగ్రనేతల మధ్య చర్చలు జరుగుతున్నాయి. ఈ క్రమంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి ఢిల్లీ నుంచి పిలుపు వచ్చింది. దీంతో ఆయన హుటాహుటిన ఢిల్లీకి బయలుదేరి వెళ్లారు.

- హైదరాబాద్, నినాదం



# రూ. 2125 కోట్లు
### యూఏఈ కంపెనీలు శైవ గ్రూప్, టారనిస్ కేపిటల్ పెట్టుబడి
- రాష్ట్రానికి చెందిన 5 కంపెనీలతో అవగాహన ఒప్పందం
- 5020 మందికి ఉపాధి
- ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు వెల్లడి



'రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకొచ్చి... తెలంగాణ యువతకు ఉద్యోగాలు కల్పించాలన్నదే సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం సంకల్పం' అని మంత్రి శ్రీధర్ బాబు వెల్లడించారు. రాబోయే మూడేళ్లలో బయోటెక్, ఏఐ, డేటా సెంటర్, డిఫెన్స్, ఎనర్జీ, ఫిన్ టెక్, పబ్లిక్ సెక్టార్స్ తదితర రంగాల్లో మరో రూ.24వేల కోట్లు పెట్టుబడులు వస్తాయని తెలిపారు.

**హైదరాబాద్,జూన్10(నినాదం):** రాష్ట్రంలో యూఏఈకు చెందిన శైవ గ్రూప్, టారనిస్ కేపిటల్ సంయుక్తంగా రూ.2125 కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు ముందుకొచ్చినట్లు రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు వెల్లడించారు. ఇందుకు రాష్ట్రానికి చెందిన అయిదు స్థానిక కంపెనీలతో.. ఈ రెండు సంస్థలు మంగళవారం డా.బీఆర్ అంబేద్కర్ సచివాలయంలో అవగాహన ఒప్పందం చేసుకున్నాయన్నారు.

▸▸తరువాయి 2లో..

### ఆర్సీబీకి కర్ణాటక హైకోర్టులో దక్కని ఊరట



బెంగళూరు చిన్నస్వామి తొక్కిసలాట కేసులో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు కి కర్ణాటక హైకోర్టులో ఊరట దక్కలేదు. ఈ కేసులో అరెస్ట్ అయిన ఆర్సీబీ మేనేజర్‌కు బెయిల్ ఇవ్వడానికి హైకోర్టు నిరాకరించింది. హైకోర్టు తన తీర్పును బుధవారానికి రిజర్వ్ చేసింది. చిన్నస్వామి తొక్కిసలాట ఘటనపై తదుపరి విచారణ జూన్ 12న జరగనుంది. కర్ణాటక హైకోర్టు మంగళవారం మార్కెటింగ్ అండ్ రెవెన్యూ హెడ్ నిఖిల్ సోస్లేకు మధ్యంతర బెయిల్ ఇవ్వడానికి నిరాకరించింది.

### బంగ్లాదేశ్‌తో టీ20 సిరీస్..
18 మంది సభ్యులతో భారత జట్టు

టీం ఇండియా ఇంగ్లాండ్ పర్యటనలో ఉంది. అక్కడ బంగ్లాదేశ్‌తో టెస్ట్ సిరీస్ ఆడనుంది. ఆ తర్వాత, భారత జట్టు వైట్ బాల్ క్రికెట్‌లోకి తిరిగి వస్తుంది. ఆగస్టులో, నీలిరంగు జెర్సీలో ఉన్న జట్టు బంగ్లాదేశ్‌తో పరిమిత ఓవర్ల క్రికెట్ సిరీస్ కోసం పొరుగు దేశంలో పర్యటిస్తుంది. ఈ సమయంలో, భారత్ వర్సెస్ బంగ్లాదేశ్ మధ్య 3 వన్డేలతోపాటు టీ20 మ్యాచ్‌ల సిరీస్ ఆడనుంది. టీ20 సిరీస్‌లో ఎవరికి అవకాశం లభిస్తుందో అందరూ గమనిస్తూ ఉన్నారు.అందువల్ల బంగ్లాదేశ్‌తో జరిగే టీ20 సిరీస్ ముఖ్యమైనది. ఆ తర్వాత, భారత జట్టు ఆసియా కప్ ఆడాల్సి ఉంది. ఇది సెప్టెంబర్‌లో జరగనుంది.



### సీన్ రీ కన్‌స్ట్రక్షన్
సోనమ్‌ను ఘటనా స్థలికి తీసుకెళ్లిన మేఘాలయ పోలీసులు

రఘువంశీ హత్య కేసులో..



2లో..



కవిత ధర్నాతో స్థానికంగా ఉద్రిక్త పరిస్థితి ఏర్పడింది. దీంతో కల్వకుంట్ల కవితను పోలీసులు అరెస్ట్ చేశారు. అనంతరం ఆమెను చంద్రాయణగుట్ట పోలీస్ స్టేషన్‌కు తరలించారు.

# కవిత అరెస్ట్
### బస్ పాస్ ధరల పెంపుపై జాగృతి నిరసన
- బస్ భవన్ ముట్టడికి ఎమ్మెల్సీ యత్నం
- రోడ్డుపై బైఠాయించడంతో అరెస్ట్
- బస్ భవన్ ఎదుట బీఆర్ఎస్వీ మెరుపు ధర్నా

**హైదరాబాద్,జూన్10(నినాదం):** తెలంగాణ జాగృతి నేత, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అరెస్టయ్యారు. పెంచిన బస్ పాస్ ధరలను వెంటనే తగ్గించాలంటూ తెలంగాణ జాగృతి కార్యకర్తలతో కలిసి మంగళవారం బస్ భవన్‌ను ముట్టడిరచేందుకు కవిత ప్రయత్నించారు. ఆ క్రమంలో ఆమె ప్రయత్నాన్ని పోలీసులు అడ్డుకున్నారు. దీంతో ఆమె రోడ్డుపై బైఠాయించడంతో భారీగా ట్రాఫిక్ స్తంభించింది. ఈ మేరకు కవిత, పోలీసుల మధ్య తీవ్ర వాగ్వివాదం చోటు చేసుకుంది. తెలంగాణ ప్రజలను రేవంత్ రెడ్డి ప్రభుత్వం అడ్డగోలుగా దోచుకుంటోందని.. విద్యార్థులు, ప్రజలపై తీవ్ర భారం పడుతోందని ఈ సందర్భంగా కవిత ఆవేదన వ్యక్తం చేశారు. చంద్రాయణగుట్ట పోలీస్ స్టేషన్‌కు కవితను తరలించడంతో జాగృతి కార్యకర్తలు సైతం భారీగా పోలీస్ స్టేషన్‌కు చేరుకుని పోలీసులు, ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

▸▸తరువాయి 2లో..

## పాక్ ఉగ్రవాద చర్యలను ఏమాత్రం సహించం
- ఇలాగే కొనసాగితే పాక్‌లో చొచ్చుకు వెళ్లి దాడి చేస్తాం
- విదేశాంగ మంత్రి జై శంకర్ ఘాటు హెచ్చరికలు



**బ్రసెల్స్, నినాదం:** ఉగ్రదాడులతో రెచ్చగొడితే పాక్‌స్థాన్ లోపలకు చొచ్చుకెళ్లి మరీ భారత్ దాడులు చేస్తుందని విదేశాంగ శాఖ మంత్రి ఎస్.జైశంకర్ దాయాది దేశాన్ని మరోమారు హెచ్చరించారు. పహల్గాం వంటి పాశవిక ఉగ్రదాడులకు టెర్రరిస్టు సంస్థలు, వారి నేతలు పాల్పడితే దెబ్బకు దెబ్బ తీస్తామని స్పష్టం చేశారు. బహిరంగంగా పాక్ ఉగ్రవాదులకు శిక్షణను ఇస్తూ వారిని భారత్‌పైకి ఉసిగొల్పుతున్నారని, దీనిని ఇకముందు సహించేది లేదన్నారు. ▸2లో..

### భారతీయ విద్యార్థిని హింసించిన తీరుపై విమర్శలు
చట్టవిరుద్ధమైన వారికి యూఎస్‌లో ప్రవేశం లేదు

చట్టబద్ధ ప్రయాణికులకు స్వాగతం ఉంటుందని వివరణ



2లో..



## నేడు కాళేశ్వరం కమిషన్ ముందుకు కెసిఆర్
- మరోమారు కేసీఆర్‌తో హరీష్ సుదీర్ఘ మంతనాలు
- చర్చనీయాంశాలపై ఇరువురు నేతల మల్లగుల్లాలు
- భారీ కాన్వాయ్‌తో కేసీఆర్ హాజరయ్యేలా ప్లాన్

**గజ్వేల్, నినాదం:** కాళేశ్వరం కమిషన్ విచారణకు బుధవారం బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ హాజరు కానున్నారు. ఈ సందర్భంగా భారీగా జనసమీకరణతో రావాలని పార్టీలో చర్చించారు. కెసిఆర్ వెంట భారీ కాన్వాయ్‌తో వచ్చి హల్‌చల్ చేయాలని భావిస్తున్నట్లు సమాచారం. ఇదిలావుంటే మాజీ మంత్రి హరీశ్ రావు మరోసారి కెసిఆర్‌తో భేటీ అయ్యారు.

▸▸తరువాయి 2లో.

### ఏజెన్సీ ప్రాంతాల్లోని స్థానికులకే ఉద్యోగాలు
- ఉట్నూరు, ఏటూరునాగారం ఐటిడిఎల అభివృద్ధికి రూ. 12 కోట్లు
- గ్రామసభల అనుమతితోనే అటవీ అధికారుల చర్యలు ఉండాలి
- ఏజెన్సీ ప్రాంత ఎమ్మెల్యేలతో సమీక్షలో మంత్రి సీతక్క



వివరాలు 2లో..

## మూడ్రోజుల్లో నివేదిక ఇవ్వాలి
- అమరావతి మహిళలపై వ్యాఖ్యలపై డీజీపీకి ఆదేశం
- సుమోటగా తీసుకున్న జాతీయ మహిళా కమిషన్

**న్యూఢిల్లీ, నినాదం:** అమరావతి మహిళలను ఉద్దేశించి ఓ ఛానెల్‌లో జర్నలిస్టు కృష్ణంరాజు చేసిన అసభ్యకర వ్యాఖ్యలను జాతీయ మహిళా కమిషన్ సుమోటోగా తీసుకుంది. ఈ మేరకు రాష్ట్ర డీజీపీకి కమిషన్ ఛైర్‌పర్సన్ విజయ రహత్కర్ లేఖ రాశారు. కృష్ణంరాజు చేసిన అసభ్యకర వ్యాఖ్యలను ఎన్‌సీడబ్ల్యూ తీవ్రంగా ఖండించింది.

వివరాలు 2లో..

## 11 ఏళ్లలో అవినీతి రహిత సమర్ధ పాలన



- అనేక సంక్షేమ కార్యక్రమాలకు శ్రీకారం
- ప్రపంచ దేశాలు భారత్‌వైపు చూసేలా చేసిన మోడీ
- 11 ఏళ్ల అభివృద్ధి కార్యక్రమాలపై పుస్తకం విడుదల
- కార్యక్రమంలో మాట్లాడిన కేంద్రమంత్రికిషన్ రెడ్డి

5లో..

## కొమ్మినేనికి బిగ్ షాక్
### 14 రోజుల రిమాండ్ విధించిన కోర్టు



అమరావతి మహిళలపై అసభ్యకర వ్యాఖ్యలు చేసిన కేసులో..



# రూ.2125 కోట్ల పెట్టుబడులు

తద్వారా కొత్తగా మరో 5020 మంది తెలంగాణ యువతకు ఉపాధి లభిస్తుందని వివరించారు. ఈ సందర్భంగా సచివాలయంలో నిర్వహించిన పాత్రికేయ సమావేశంలో మాట్లాడారు. '18 నెలల్లో 60వేలకు పైగా ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేశాం. ఏడాదిన్నర కాలంలో రూ.3 లక్షల కోట్ల పెట్టుబడులను తెలంగాణకు తీసుకొచ్చాం. ఫలితంగా ప్రైవేట్ రంగంలో లక్ష మందికి పైగా తెలంగాణ యువతకు ఉద్యోగాలు లభించాయి. ఈ ప్రయాణంలో ఈరోజు మరో గొప్ప అడుగు ముందుకేశాం' అని అన్నారు. 'అటు సంక్షేమం.. ఇటు అభివృద్ధిలో ఇతర రాష్ట్రాలకు ధీటుగా దూసుకెళ్తున్న తెలంగాణ పురోగతిలో భాగస్వామయ్యేందుకు ముందు కొచ్చిన యూఏఈకి చెందిన ప్రముఖ కంపెనీలు శైవ గ్రూప్(Shaiva Group), టారనిస్ కేపిటల్(Taranis Capital) ను ప్రభుత్వం తరపున సాదరంగా ఆహ్వాని స్తున్నాం' అని చెప్పారు. 'శైవ గ్రూప్, టారనిస్ కేపిటల్ సంయుక్తంగా రివలేషన్స్ బయోటెక్ లో రూ.1360 కోట్లు, మనాకిన్ బయోలో రూ.340 కోట్లు, స్వబోధ ఇన్ఫినిటీ ఇన్వెస్ట్ మెంట్స్ అడ్వైజర్స్ లో రూ.80 కోట్లు, ఎగ్జిగెంట్ డ్రిల్లింగ్ టెక్నాలజీ ప్రైవేట్ లిమిటెడ్ రూ.90 కోట్లు, యంత్ర టెక్ కంట్రోల్స్ లో రూ.255 కోట్లు పెట్టుబడులు పెడుతున్నాయి' అని చెప్పారు. 'ఇది తొలి అడుగు మాత్రమే. రాబోయే మూడేళ్లలో బయోటెక్, ఏఐ, డేటా సెంటర్, డిఫెన్స్, ఎనర్జీ, ఫిన్ టెక్, పబ్లిక్ సెక్టార్స్ తదితర రంగాల్లో లో మరో రూ.24వేల కోట్లు పెట్టుబడి పెట్టేందుకు శైవ గ్రూప్, టారనిస్ కేపిటల్ సంసిద్ధత వ్యక్తం చేశాయి' అంటూ హర్షం వ్యక్తం చేశారు. 'ఈ రెండు కంపెనీలు రాబోయే మూడేళ్లలో బయోటెక్ రంగంలో తినుబండారాల్లో చక్కెర శాతాన్ని తగ్గించడం, యాంటీ డయాబెటిక్, ఫుడ్ మేనేజ్ మెంట్ ఉత్పత్తులు, పబ్లిక్ సెక్టార్ లో ఫోర్త్ సిటీ, ఏఐ సిటీలో పెట్టుబడులు పెట్టను న్నాయి. సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వంపై నమ్మకం ఉంచి... 'తెలంగాణ రైజింగ్'లో భాగస్వామ్యమయ్యేందుకు ముందుకొచ్చిన వీరికి ప్రత్యేక ధన్యవాదాలు' అని చెప్పారు. 'కొందరు రాష్ట్రానికి పెట్టుబ డులు రావడం లేదు... పరిశ్రమలు తరలి వెళ్లిపోతున్నా యంటూ మా ప్రభుత్వంపై దుష్ప్రచారం చేస్తున్నారు. ఇలాంటి వారికి మేం తీసుకొస్తున్న పెట్టుబుడులు, కల్పిస్తున్న ఉద్యోగాలు కనిపించడం లేదా..? ఒక్కసారి తెలంగాణ ప్రజలు ఆలోచించాలి' అని కోరారు. 'ఇక్కడి యువత ప్రతిభే మాకున్న పెద్ద ఆస్తి. డిగ్రీ, ఇంజినీరింగ్ పట్టా తీసుకుని బయటికొచ్చే విద్యార్థుల్లో పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాలు ఉండటం లేదనే ఫిర్యాదు పారి శ్రామికవేత్తల నుంచి తరచూ వస్తోంది. ఈ అంతరాన్ని తగ్గించేందుకే అంతర్జాతీయ ప్రమాణాలతో 'యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ'ని ఏర్పాటు చేశాం. మీ అందరి భాగస్వామ్యంతో కోర్సులకు రూపకల్పన చేసి.. మీకు కావాల్సిన మానవ వనరులను రెడీమేడ్ గా అందిస్తున్నాం. మీకు ఖర్చు, శ్రమ తగ్గిస్తున్నాం' అని పారి శ్రామికవేత్తలకు వివరించారు. 'తెలంగాణ ఒక రాష్ట్రం కాదు... అవకాశాల గని. ప్రతిభకు కేరాఫ్ అడ్రస్. కొత్త ఆలోచనలు, సృజనాత్మకత, ఆవిష్కరణలకు కేంద్రం. అంతర్జాతీయ భాగస్వామ్యాలకు గమ్యస్థానం. మీ ఎదుగు దలే... మా రాష్ట్రాభివృద్ధి అని నమ్మే సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం అన్ని రకాలుగా అండగా ఉంటుంది. అందుకే తెలంగాణలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు రావాలి' వారిని కోరారు. కార్యక్ర మంలో మాజీ ఎమ్మెల్యే రాయ్ డిన్ రోచ్, శైవ గ్రూప్ ఛైర్మన్, సీఈవో అమిత్ జగన్నాథ్ వర్మ, టారనిస్ కేపిటల్ సీఈవో నికోలస్ ఎస్.బింగ్ హామ్, రివలేషన్స్ బయోటెక్ ఎండీ రవిచంద్ర బీరం, మనాకిన్ బయో డైరెక్టర్ జశ్వంత్ ప్రణవ్ యతిరాజాం, స్వబోధ ఇన్ఫినిటీ ఇన్వెస్ట్ మెంట్స్ అడ్వైజర్స్ సీఈవో సంకర్ష్ చందా, ఎగ్జిగెంట్ డ్రిల్లింగ్ టెక్నాలజీ ప్రైవేట్ లిమిటెడ్ డైరెక్టర్ పాండురంగా రావు తమ్మినేని, యంత్ర టెక్ కంట్రోల్స్ సీఈవో సమీర్ కాంత్ తదితరులు పాల్గొన్నారు.

## హైకోర్టులో హరీష్ రావుకు ఊరట

**హైదరాబాద్, నినాదం:**



తెలంగాణ హైకోర్టులో మాజీ మంత్రి హరీశ్‌రావుకు ఊరట లభించింది. ఆయనపై వేసిన ఎన్నికల పిటిషన్‌ను కోర్టు కొట్టివేసింది. ఎన్నికల అఫిడవిట్‌లో హరీశ్‌రావు సరైన వివరాలు ఇవ్వలేదని గతంలో చక్రధర్ గౌడ్ వేసిన పిటిషన్‌ను కొట్టివేసింది. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో సిద్దిపేటలో బీఆర్ఎస్ నుంచి హరీశ్‌రావు, కాంగ్రెస్ నుంచి హరికృష్ణ, బీఎస్పీ నుంచి చక్రధర్ గౌడ్ పోటీ చేశారు. అయితే ఈ ఎన్నికల్లో గెలిచిన హరీశ్‌రావు అఫిడవిట్‌లో పూర్తి సమాచారం వెల్లడిరచకుండా రహస్యంగా ఉంచారని చక్రధర్ గౌడ్ పిటిషన్ దాఖలు చేశారు. తన కుమారుడి వివరాలను అఫిడవిట్‌లో వెల్లడి రచలేదని పేర్కొన్నారు. ఈ పిటిషన్‌పై తాజాగా మరోసారి విచారణ చేపట్టిన హైకోర్టు.. దాన్ని కొట్టివేసింది. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ.. ఇప్పటికైనా ప్రతిపక్ష నాయకులపై కాంగ్రెస్ పార్టీ, రేవంత్ రెడ్డి కక్ష సాధింపు రాజకీయాలు మానుకోవాలని హితవుపలికారు. ప్రజలకు ఇచ్చిన హామీలపై దృష్టిసారించాలని సూచించారు. అక్రమ కేసులకు భయపడేది లేదని.. ప్రజాక్షేత్రంలో కాంగ్రెస్ పార్టీ నయవంచనను ఎండగట్టి తీరుతామని హెచ్చరించారు. ప్రజల తరపున ప్రశ్నిస్తూనే ఉంటామని స్పష్టం చేశారు.

## మూడ్రోజుల్లో నివేదిక ఇవ్వాలి

న్యూఢిల్లీ, నినాదం:

అమరావతి మహిళలను ఉద్దేశించి సాక్షి ఛానెల్‌లో జర్నలిస్టు కృష్ణంరాజు చేసిన అసభ్యకర వ్యాఖ్యలను జాతీయ మహిళా కమిషన్ సుమోటోగా తీసుకుంది. ఈ మేరకు రాష్ట్ర డీజీపీకి కమిషన్ ఛైర్‌పర్సన్ విజయ రహత్కర్ లేఖ రాశారు. కృష్ణంరాజు చేసిన అసభ్యకర వ్యాఖ్యలను ఎన్‌సీడబ్ల్యూ తీవ్రంగా ఖండించింది. ఈ వ్యవహారంలో ఎలాంటి చర్యలు తీసుకున్నారో మూడు రోజుల్లో నివేదిక ఇవ్వాలని డీజీపీని ఆదేశించింది. అమరావతి ఉద్యమంలో మహిళా రైతులు కీలకపాత్ర పోషించారని మహిళా కమిషన్ పేర్కొంది. కృష్ణంరాజు వ్యాఖ్యలపై మీడియాలో వచ్చిన కథనాల ఆధారంగా సుమోటోగా తీసుకుని మహిళా కమిషన్ విచారణకు ఆదేశించింది. అలాగే అసభ్య వ్యాఖ్యలపై జాతీయ మహిళా కమిషన్ ఆగ్రహం వ్యక్తం చేసింది. అమరావతిని 'వేశ్యల రాజధాని'గా సంబోధించడం అనేది రాజధాని ఉద్యమంలో ముఖ్యపాత్ర పోషించిన మహిళా రైతులను తీవ్రంగా అవమానించడమేనని జాతీయ మహిళా కమిషన్ పేర్కొంది. ఈ అసహ్యకరమైన, రెచ్చగొట్టే వ్యాఖ్యలను తీవ్రంగా జాతీయ మహిళా కమిషన్ ఖండిస్తోందని ఛైర్‌పర్సన్ విజయా రహట్కర్ అన్నారు. కాగా మహిళలపై అసభ్యకర వ్యాఖ్యలు చేసిన ప్రధాన నిందితుడైన కృష్ణంరాజు మూడు రోజుల కిందటే విజయవాడలోని తన ఇంటికి తాళం వేసి కుటుంబంతోపాటు అజ్ఞాతంలోకి వెళ్లిపోయాడు. అతని కోసం మూడు ప్రత్యేక పోలీస్ బృందాలు వివిధ ప్రాంతాల్లో గాలిస్తున్నాయి. వేరే రాష్ట్రానికి వెళ్లి ఉంటాడని పోలీసులు అనుమానిస్తున్నారు. సాధ్యమైనంత త్వరలోనే కృష్ణంరాజును అరెస్టు చేసి కోర్టులో హాజరుపరుస్తామని పోలీసులు చెబుతున్నారు. మరోవైపు జగన్ మీడియా తీరుపై ఏపీ వ్యాప్తంగా మహిళల నిరసనలు రోజురోజుకూ తీవ్రమవుతున్నాయి.

## సీన్ రీ కన్‌స్ట్రక్షన్



షిల్లాంగ్, నినాదం:

మధ్యప్రదేశ్ వ్యక్తి రాజా రఘువంశీ హనిమూన్‌లో ఉండగా హత్యకు గురైన ఘటనలో నిందితులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. షిల్లాంగ్‌లో హనీమూన్‌లో ఉండగా అతడు దారుణ హత్యకు గురయ్యాడు. ఈ హత్యకు కుట్ర పన్నిన మృతుడి భార్య సోనమ్‌ను షిల్లాంగ్ తరలించారు. సీన్ రీ కన్‌స్ట్రక్షన్ చేసే క్రమంలో పోలీస్ బందోబస్తు మధ్య ఆమెను మేఘాల పోలీసులు తీసుకుని వెళ్లారు.ఆమె యూపీలో పోలీసులకు పట్టుబడిరది. ఆమె ట్రాన్సిట్ రిమాండ్‌లో ఉంది. మరోవైపు, రఘువంశీని హత్య చేసిన సోనమ్ ప్రియుడు రాజ్ కుశ్వాహా, అతడి స్నేహితులను మేఘాలయ పోలీసులు విచారిస్తున్నారు. ఇక సోనమ్ తనకు ఎవరో మత్తుమందు ఇచ్చి యూపీకి తీసుకొచ్చారని విచారణలో తొలుత పేర్కొన్నట్టు– యూపీ అడిషనల్ జనరల్ అమితాబ్ యశ్ వెల్లడిరచారు. 'సోమవారం ఆమె ఘాజీపూర్‌లోని ధాబా వద్దకు చేరుకుంది. ఆ తరువాత తన కుటు–ంబానికి తాను ఎక్కడున్నదీ సమాచారం అందించింది. పోలీసులు తానున్న చోటకు వస్తారని తెలిసి ఇలా చేసింది. ఆమె కుటు–ంబసభ్యులు వెంటనే మధ్యప్రదేశ్ పోలీసులకు సమాచారం అందించారు. వారు యూపీలో స్థానిక పోలీసులను అలర్ట్ చేశారు. దీంతో, వారు ఆమెను అదుపులోకి తీసుకున్నారు. తనకు ఎవరో డ్రగ్స్ ఇచ్చి అక్కడ వదిలిపెట్టారని ఆమె పేర్కొంది. ఆ తరువాత ఆమెను మెడికల్ చెకప్‌కు పంపించాము'సోనమ్‌కు పోలీసుల దర్యాప్తు తీరుతెన్నుల గురించి ఏమీ తెలియదు. బాధితురాలిగా నటించి తప్పించుకుందామని అనుకుంది. కానీ మేఘాలయ పోలీసుల అద్భుతంగా పనిచేస్తున్నారు. ప్రస్తుతం ఈ కేసును వారే హ్యాండిల్ చేస్తున్నారు' అని యశ్ అన్నారు. రాజా హత్యలో అతడి భార్య సోనమ్ ప్రధాన సూత్రధారి అని మేఘాలయ పోలీసులు బలంగా విశ్వసిస్తున్నారు. ప్లాన్ ఆమెదే అని అనుమానిస్తున్నారు. భర్తను హత్య చేయించేందుకు కాంట్రాక్ట్ కిల్లర్‌లను రంగంలోకి దిపిందని చెబుతున్నారు. రాజాను నిందితులు హత్య చేసి ఓ లోయలో పడేశారు. దాదాపు రెండు వారాల తరువాత అతడి మృతదేహం పోలీసులకు లభించింది. అక్కడికి సమీపంలోనే రక్తపు మరకలు ఉన్న కొడవలిని కూడా పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.



## డ్రోన్లు, మిస్సైళ్లతో దాడి

కీవ్:

ఉక్రెయిన్‌పై మంగళవారం రష్యా దాడి చేసింది. రకరకాల డ్రోన్లు, మిస్సైళ్లతో అటాక్ చేసింది. కీవ్‌లోని రెసిడెన్షియల్ ప్రాంతాలతో పాటు ఒడిసా నగరంలోని మెటర్నిటీ ఆస్పత్రిని టార్గెట్ చేశారు. రష్యా తన అటాక్ సమయంలో 315 షాహిద్ టైప్ యూఏవీలను, డెకాయ్ డ్రోన్లు, రెండు కేఎన్–23 బాలిస్టిక్ మిస్సైళ్లు, అయిదు ఇస్కాండర్ కే క్రూయిజ్ మిస్సైళ్లను వాడింది. ఉక్రెయిన్ రాజధాని కీవ్‌నే ప్రధానంగా టార్గెట్ చేశారు. అటాక్ తర్వాత అనేక జిల్లాల్లో ఎమర్జెన్సీ సర్వీసులు నిర్వహిస్తున్నామని కీవ్ మేయర్ విటాలీ క్లిచ్‌కో తెలిపారు.మంగళవారం ఉదయం కీవ్ అధికారులు స్థానిక ప్రజలకు వార్నింగ్ ఇచ్చారు. ఒడిసా పట్టణంపై కూడా మంగళవారం భీకర దాడులు జరిగాయి. రష్యాకు చెందిన వైమానిక టార్గెట్లను నిర్వీర్యం చేశామని, 322 టార్గెట్లలో 284 కూల్చినట్లు ఉక్రెయిన్ వైమానిక దళం పేర్కొన్నది. కీవ్, ఒడిసా, డిన్‌ప్రో, చెర్నిహైవ్ ప్రాంతాలపై అతిపెద్ద దాడి జరిగినట్లు ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ తెలిపారు.

## నేడు కాళేశ్వరం కమిషన్ ముందుకు కెసిఆర్

ఎర్రవల్లి ఫామ్‌హౌస్‌లో కేసీఆర్, హరీశ్ రావు మధ్య కాళేశ్వరం కమిషన్ విచారణ అంశంపై సుదీర్ఘ చర్చ జరిగింది. కాళేశ్వరం కమిషన్ ఎదుట కేసీఆర్ హాజరుకానున్న నేపథ్యంలో ఇద్దరు నేతలు విచారణ అంశంపై చర్చించారు. బలప్రదర్శన ఏర్పాట్లపై కూడా చర్చ జరిగినట్లు తెలుస్తోంది. కాళేశ్వరం కమిషన్‌కి ఇచ్చేందుకు ఇప్పటికే కేసీఆర్ నివేదిక సిద్ధం చేశారు. అయితే హరీష్ రావును కాళేశ్వరం కమిషన్ అడిగిన ప్రశ్నల ఆధారంగా మరో నివేదిక కూడా సిద్ధం చేస్తున్నారని తెలుస్తోంది. హరీష్ రావుతో పాటు– ఫామ్‌హౌస్‌లో మాజీ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి కూడా ఉన్నారు. సోమవారం కాళేశ్వరం కమిషన్ విచారణకు సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు హాజరయ్యారు. విచారణ అనంతరం నేరుగా ఎర్రవల్లి ఫామ్‌హౌస్‌కు వెళ్లిన హరీశ్ రావు.. కేసీఆర్‌తో భేటీ అయ్యారు. కాళేశ్వరం కమిషన్ అడిగిన ప్రశ్నలు, విచారణ తీరుపై కేసీఆర్‌కు వివరించారు. వీరి భేటీ సుమారు 5 గంటల పాటు సాగింది. మంగళవారం మరోసారి హరీశ్ రావు ఎర్రవల్లి ఫామ్‌హౌస్‌కు వెళ్లి కేసీఆర్‌తో భేటీ– అయ్యారు. కాళేశ్వరం కమిషన్ విచారణకు బుధవారం కేసీఆర్ హాజరుకావాల్సి ఉండడంతో వీరి భేటీకి ప్రాధాన్యం ఏర్పడిరది. విచారణ సందర్భంగా కమిషన్‌కు అందించాల్సిన డాక్యుమెంట్స్ ఇప్పటికే సిద్ధం చేసినట్లు తెలుస్తోంది. పవర్ పాయింట్ ప్రజెంటేషన్ కూడా ఇచ్చే యోచనలో కేసీఆర్ ఉన్నట్లు– సమాచారం. కాళేశ్వరం కమిషన్ విచారణకు హాజరయ్యేందుకు కేసీఆర్ వెళ్లే సమయంలో ఆయనకు మద్దతుగా భారీ సంఖ్యలో బీఆర్ఎస్ శ్రేణులు వెళ్లేందుకు సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇప్పటికే ప్రణాళికలు రూపొందించినట్లు– సమాచారం. హైదరాబాద్, ఉమ్మడి రంగారెడ్డితో పాటు– చుట్టుపక్కల జిల్లాల నుంచి కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివస్తారని తెలుస్తోంది. మేడిగడ్డ బ్యారేజీ పియర్స్ కుంగడం.. అన్నారం, సుందిళ్ల బ్యారేజీల్లో బుంగలు బయటపడిన నేపథ్యంలో గతేడాది రాష్ట్ర ప్రభుత్వం జస్టిస్ పీసీ ఘోష్ నేతృత్వంలో విచారణ కమిషన్‌ను నియమించింది. ఇప్పటికే ఈటెల, హరీశ్‌లతో విచారణ ముగిసింది.



## కవిత అరెస్ట్

అన్ని రకాల బస్ పాస్ ఛార్జీలను టీజీఎస్ఆర్టీసీ పెంచింది. ఆర్డినరీ, మెట్రో ఎక్స్‌ప్రెస్‌తోపాటు– మెట్రో డీలక్స్ ఛార్జీలనూ పెంచేసింది. మరోవైపు పెంచిన బస్ పాస్ చార్జీలను తగ్గించాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్వీ రాష్ట్ర అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో విద్యార్థులు బస్ భవన్ ఎదుట మెరుపు ధర్నా చేపట్టారు. ధర్నాకు దిగిన అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్ యాదవ్, ఉపాధ్యక్షుడు పడాల సతీష్, కడారి స్వామి యాదవ్‌తో పాటు– బీఆర్ఎస్వీ శ్రేణులను, విద్యార్థులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా గెల్లు శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ.. ఆర్టీసీ బస్సు పాస్ ఛార్జీలు పెంచడం వల్ల పేద విద్యార్థులపై ఆర్థిక భారం పడుతుంది. ఒక్కో విద్యార్థిపై రూ. 250 నుంచి రూ. 350 వరకు భారం పడుతోంది. కేసీఆర్ ముఖ్య మంత్రిగా ఉన్న సమయంలో విద్యార్థులపై ఈ విధమైన భారం ఏదీ విధించలేదు. మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించి, ఒకవైపు బస్సులను పెంచక విద్యార్థులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తూ.. మరోవైపు చార్జీలు పెంచి విద్యార్థులపై రేవంత్ సర్కార్ ఆర్థిక భారాన్ని మోపుతుందని గెల్లు శ్రీనివాస్ యాదవ్ మండిపడ్డారు. పెంచిన బస్సు చార్జీలను వెంటనే రద్దు చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని పేర్కొన్నారు. దాదాపు 20 శాతం మేర ఛార్జీలను పెంచడంతో హైదరాబాద్ నగర వాసులపై అధిక భారం పడనుందని ప్రతిపక్షాలు ఆరోపిస్తున్నాయి. అయితే ఈ బస్ పాస్ ఛార్జీల పెంపుపై రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఇప్పటికే స్పందించారు. బస్ ఛార్జీల పెంపు నేపథ్యంలో ప్రజలపై ఆర్థిక భారం పడుతుందంటూ ఆర్టీసీ క్రాస్ రోడ్స్‌లోని బస్ భవన్‌ను ముట్టడిరచేందుకు యత్నించి బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అరెస్టయ్యారు.

## భారతీయ విద్యార్థిని హింసించిన తీరుపై విమర్శలు

న్యూఢిల్లీ, నినాదం:

భారతీయ విద్యార్థి పట్ల అమెరికా అధికారులు ప్రవర్తించిన తీరు ప్రస్తుతం చర్చనీయాంశమవుతున్న వేళ అమెరికన్ ఎంబసీ దీనిపై వివరణ ఇచ్చుకుంది. న్యూయార్క్ ఎయిర్‌పోర్ట్‌లో విమానం దిగిన అతడ్ని సెక్యూరిటీ అధికారులు అడ్డుకున్నారు. తలను నేలకేసి నొక్కిపెట్టి హింసించారు. ఇదుకు సంబంధించిన వీడియో వైరల్ అయ్యింది. ఈ ఘటనను భారతీయులు తీవ్రంగా ఖండిరచారు. ఈ ఘటన నేపథ్యంలో భారత్‌లోని యూఎస్ రాయబార కార్యాలయం తాజాగా కీలక వ్యాఖ్యలు చేసింది. చట్టబద్ధమైన ప్రయాణికులను అమెరికా స్వాగతిస్తూనే ఉంటుందని పేర్కొంది. అయితే, చట్టవిరుద్ధమైన వారికి తమ దేశంలోకి ప్రవేశించే హక్కు లేదని పేర్కొంది. ఈ మేరకు ఎక్స్‌లో పోస్టు పెట్టింది. 'మా దేశంలోకి వచ్చే చట్టబద్ధమైన ప్రయాణికులను అమెరికా స్వాగతిస్తూనే ఉంటుంది. అయితే, చట్టవిరుద్ధమైన వారికి యూఎస్‌ను సందర్శించే హక్కు లేదు. అక్రమ ప్రవేశం, వీసాల దుర్వినియోగం, యూఎస్ చట్టాలను ఉల్లంఘించడాన్ని మేము సహించము. వారిని మా దేశంలోకి అనుమతించబోము' అని భారత్‌లోని యూఎస్ ఎంబసీ తన టీ వట్‌లో పేర్కొంది. ప్రస్తుతం ఈ టీ–`వట్ వైరల్ అవుతోంది. కాగా, రెండోసారి అమెరికా అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన డొనాల్డ్ ట్రంప్.. అక్రమ వలసలపై ఉక్కుపాదం మోపుతున్నారు. ఆ దేశంలో అక్రమంగా నివసిస్తున్న వారిని గుర్తించి స్వదేశాలకు పంపుతున్నారు. ఈ క్రమంలో భారత్‌కు చెందిన ఓ విద్యార్థి న్యూయార్క్ ఎయిర్‌పోర్ట్‌లో దిగగానే అక్కడి పోలీసులు అతడిని అదుపులోకి తీసుకున్నారు.

## ఏజెన్సీ ప్రాంతాల్లోని స్థానికులకే ఉద్యోగాలు

హైదరాబాద్ :



ఏజెన్సీ ప్రాంతాల్లోని ఉద్యోగాలు స్థానికులకే దక్కేలాగా జీఓ నెం.3ను పునరుద్ధరించాలన్న ప్రక్రియను ప్రభుత్వం ప్రారంభించిందని మంత్రి సీతక్క తెలిపారు. వెనకబడ్డ ఉట్నూరు, ఏటూరునాగారం ఐటిడిఎల అభివృద్ధికి రూ. 12 కోట్లు– ప్రత్యేకంగా కేటాయించినట్లు వెల్లడిరచారు. మంగళవారం మంత్రి సీతక్క అధ్యక్షతన మాసబ్ ట్యాంక్ లోని సంక్షేమ భవన్ లో గిరిజన, ఆదివాసి ఎంఎల్ఎల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో డిప్యూటీ కానున్న డోర్నకల్ ఎమ్మెల్యే రాంచంద్రు నాయక్, ఎంఎల్ఎలు పాయం వెంకటేశ్వర్లు, వెడ్మ బొజ్జు పటేల్, కోవ లక్ష్మీ, అనిల్ జాదవ్, ఆదినారాయణ, –ట్రైకార్ ఛైర్మన్ బెల్లయ్య నాయక్, జిసిసి ఛైర్మన్ కోట్నాక్ తిరుపతి, –ట్రైబల్ సెక్రటరీ శరత్, ఎస్‌టి గురుకుల సంస్థ కార్యదర్శి సీతాలక్ష్మీ, అడిషనల్ డైరెక్టర్ సర్వేశ్వర్ రెడ్డి, జిసిసి, గిరిజన సంక్షేమ శాఖ అధికారులు పాల్గొన్నారు.

## పాక్ ఉగ్రవాద చర్యలను ఏమాత్రం సహించం

పహల్గాం ఉగ్రదాడికి జవాబుగా భారత్ ఆపరేషన్ సిందూర్ నిర్వహించిన నెల రోజుల అనంతరం యూరప్‌లో జైశంకర్ పర్యటిస్తున్నారు. ఇందులో భాగంగా బెల్జియం, లక్సంబర్గ్‌లో భారత సంతతి ప్రజలను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. ఎంతో మంది అమాయకులను పొట్టన పెట్టుకున్న ఉగ్రవాదులకు బహిరంగంగానే పాకిస్థాన్ శిక్షణ ఇస్తూ, వారిని ఇండియాపైకి ఉసిగొలుపుతోందని కేంద్రమంత్రి దుయ్యబట్టారు. ఉగ్రవాదాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ సహించేది లేదన్నారు. భారత్‌పై దాడులకు ఉగ్రవాదాన్ని ఒక సాధనంగా పాకిస్థాన్ మార్చుకుందని, ఇదే రెండు దేశాల మధ్య సమస్యలకు దారితీస్తోందని చెప్పారు. పాక్‌తో గత నెలలో యుద్ధం చెలరేగడానికి దారి తీసిన పరిస్థితులు ఇప్పటికీ అలాగే ఉన్నాయా? అనే ప్రశ్నకు జైశంకర్ బదులిచ్చారు. ఉగ్రవాదంతో ఉద్రిక్తతలు పెంచడానికే వాళ్లు కట్టుబడి ఉంటే ఆ పరిస్థితులు ఉన్నట్టేనని ఆయన సమాధానమిచ్చారు. యుద్ధం సందర్భంగా జరిగిన నష్టంపై కేంద్రమంత్రిని ప్రశ్నించగా.. సంబంధిత అధికారులు ఇందుకు సిద్ధంగా ఉన్నప్పుడు వెల్లడిస్తారని చెప్పారు. ఉగ్రవాదం అనేది ఏ రెండు దేశాలకో సంబంధించిన అంశంగా చూడరాదని,



ప్రపంచ సమస్యగానే చూడాలని అన్నారు. ఈ సమావేశంలో బెల్జియం విదేశాంగ మంత్రి మాక్సిమ్ ప్రెవోట్ సైతం పాల్గొన్నారు.

# మంత్రుల శాఖల్లో భారీ మార్పులు!

**హైదరాబాద్,జూన్10(నినాదం):**

తెలంగాణ మంత్రుల శాఖల్లో భారీ మార్పులకు అవకాశం ఉన్నట్లు సమాచారం. కొత్త మంత్రులకు శాఖల కేటాయింపుతో పాటు శాఖల మార్పులపైన కాంగ్రెస్ అధిష్టానం కసరత్తు చేస్తోంది. ఇప్పటికే రెండురోజులుగా ఢిల్లీలో మకాం వేసిన సీఎం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ అగ్రనేతల మధ్య చర్చలు జరుగుతున్నాయి. ఈ క్రమంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి ఢిల్లీ నుంచి పిలుపు వచ్చింది. దీంతో ఆయన హుటాహుటిన ఢిల్లీకి బయలుదేరి వెళ్లారు. ఇకపోతే సోమవారం కాంగ్రెస్ కార్యదర్శి కేసీ వేణుగోపాలతో గంటకుపైగా రేవంత్ రెడ్డి సమావేశమయ్యారు. మంగళవారం మధ్యాహ్నం 12 గంటలకు ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేతో సీఎం రేవంత్ రెడ్డి బేటి అయ్యారు. ఖర్గేతో భేటీ తరువాత మంత్రుల శాఖల మార్పులు ఖరారు కానున్నాయి సమాచరం. అలాగే కొత్త మంత్రులకు కూడా శాఖల కేటాయింపు జరుగుతుంది. ఈ క్రమంలో ప్రస్తుతం వివిధ శాఖలను నిర్వహిస్తున్న మంత్రుల శాఖల్లో కూడా మార్పులు చోటుచేసుకుంటాయని ప్రచారం నడుస్తోంది. మంత్రి పదవులే కాదు.. శాఖల కేటాయింపుల్లోనూ సామాజిక న్యాయంకు ప్రాధాన్యత నివ్వాలని కాంగ్రెస్ అధిష్టానం పేర్కొంది. కొందరు మంత్రుల పనితీరు సరిగా లేదంటూ ఇప్పటికే కొందరు పార్టీ నేతలు అధిష్టానానికి నివేదించారు. అలాగే మంత్రుల పనితీరుపై ఇప్పటికే పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ అధిష్టానానికి నివేదిక ఇచ్చారు. పార్టీ ఎంపీలు, ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు, వివిధ స్థాయి నేతలతో భేటీలో అందిన సమాచారం ఆధారంగా ఆమె నివేదికలు రూపొందించారు. కీలక శాఖల బాధ్యతలు అన్ని కొందరు మంత్రులే నిర్వహిస్తుండటంతో పని భారం కారణంగా కొన్ని శాఖల్లో ఆశించిన



ఫలితాలు రావట్లేదనే అంచనలో కాంగ్రెస్ ముఖ్య నేతలు ఉన్నారు. మంత్రుల పనితీరు వ్యవహార శైలిపై కేసి వేణుగోపాల్ గతంలోనే ఢల్లీలో సమావేశం నిర్వహించి సూచనలు సలహాలు ఇచ్చారు. ప్రభుత్వ పాలనా వ్యవహారాలు, మంత్రుల వ్యవహార శైలి, పనితీరుపై తన అంచనాలను అధిష్టాన ముఖ్యులతో సీఎం రేవంత్ రెడ్డి పంచుకున్నారు. విద్య, మున్సిపల్ పట్టణాభివృద్ధి, హోం, న్యాయం సహా పదికి పైగా కీలక శాఖలు ముఖ్యమంత్రి వద్దే ఉన్నాయి. ప్రస్తుతం ముఖ్యమంత్రి వద్ద ఉన్న మున్సిపల్ పట్టణాభివృద్ధి శాఖను విడగొట్టి మున్సిపల్ శాఖను మరొకరికి ఇచ్చే అవకాశం ఉంది. కాగా తనకు విద్యుత్తు లేదా విద్యాశాఖ ఇవ్వాలని వివేక్ కోరుతున్నారు. ప్రస్తుతం ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క వద్ద విద్యుత్ శాఖ ఉంది. త్వరలో కొన్ని కార్పొరేషన్ చైర్మన్ పోస్టులను భర్తీ చేసే అవకాశం ఉన్నట్లు సమాచారం. కాగా తెలంగాణలో కొత్తగా ప్రమాణ స్వీకారం చేసిన మంత్రులకు శాఖల కేటాయింపుపై హస్తినలో కసరత్తు మొదలైంది. ఇందులో భాగంగా సోమవారం సాయంత్రం ఢల్లీలోని ఇందిరా భవన్‌లో ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్‌తో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భేటీ అయి దాదాపు గంటసేపు చర్చించారు. మంత్రులకు శాఖల కేటాయింపుపైనే ప్రధానంగా వీరి చర్చ సాగినట్టు– తెలిసింది. ప్రస్తుతం మంత్రివర్గంలో ఎవరెవరి దగ్గర ఏయే శాఖలున్నాయి? రెండు, మూడు మంత్రిత్వ శాఖలు నిర్వహిస్తున్న వారెవరు? కొత్తగా మంత్రివర్గంలో చేరిన వాకిటి శ్రీహరి, గడ్డం వివేక్, అడ్లూరి లక్ష్మణ్‌కు ఏ శాఖలు కేటాయించాలి? అనే అంశాలపై సుదీర్ఘంగా చర్చించినట్టు సమాచారం. దీనికి సంబంధించిన జాబితాను కేసీ వేణుగోపాల్‌కు సీఎం రేవంత్ అందించినట్టు పార్టీ వర్గాల ద్వారా తెలిసింది. ప్రస్తుతం ఎవరికీ కేటాయించని శాఖలను కొత్తవారికి కేటాయించే అంశంపై సమాలోచన జరిగినట్టు– తెలుస్తోంది. అయితే, ప్రస్తుతం ఎవరికీ కేటాయించని శాఖలన్నీ ముఖ్యమంత్రి వద్దే ఉన్నాయి. అందులో ప్రధానమైనవి.. విద్య, పురపాలకం, హోం, గనులు, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ– సంక్షేమం, వాణిజ్య పన్నులు, పశుసంవర్ధక శాఖ, న్యాయ, కార్మిక, క్రీడలు యువజన శాఖ. వీటిలో విద్యా శాఖను తనకు కేటాయించాలని గడ్డం వివేక్ కోరుతున్నట్టు– తెలిసింది. ఇదే విషయాన్ని మల్లికార్జున ఖర్గేకు సైతం తెలియజేసినట్టు– సమాచారం. అయితే, వివేక్‌కు కార్మిక, మైనింగ్, క్రీడల శాఖ.. అడ్లూరి లక్ష్మణ్‌కు ఎస్సీ, ఎస్టీ సంక్షేమం, వాకిటి శ్రీహరికి పశుసంవర్ధక, యువజన, న్యాయ లేదా మత్స్య శాఖ కేటాయించే అవకాశం ఉన్నట్టు– జోరుగా ప్రచారం జరుగుతోంది. దీంతోపాటు–.. మంత్రివర్గంలో స్థానం దక్కుతుందని ఆశించి నిరాశ చెందిన వారి ప్రభావమెంత వారిని శాంతింపజేయడం ఎలా అనే అంశాలపై కూడా కేసీ, రేవంత్ రెడ్డి మధ్య చర్చ జరిగినట్టు సమాచారం.

మంత్రివర్గంలో మరో ముగ్గురికి అవకాశం ఉన్న నేపథ్యంలో మిగిలిన వారికి ఈసారి చోటు– కల్పిస్తామనే నమ్మకం కలిగించాలని రేవంత్ రెడ్డికి కేసీ సూచించినట్టు తెలిసింది. అలాగే.. ప్రస్తుతం కీలక మంత్రిత్వ శాఖలు నిర్వహిస్తున్న వారి వ్యవహారశైలి, పనితీరు తదితర అంశాలను ఆయన అడిగి తెలుసుకున్నట్టు– సమాచారం. ఈ నేపథ్యంలో ఒకరిద్దరి మంత్రుల శాఖల్లో మార్పులు చేసే అవకాశం ఉన్నట్టు– కాంగ్రెస్ వర్గాల్లో చర్చ జరుగుతోంది. ఈ క్రమంలోనే ఉత్తమ్‌కు పిలుపు రావడంతో అనుమానలు బలపడుతున్నాయి. ఉత్తమ్ నీటిపారుదలతో పాటు పౌరసరఫరాల శాఖ నిర్వహిస్తున్నారు. దీంతో ఆయన శాఖల్లో మార్పులు జరగవచ్చని అంటున్నారు.



# బడి బస్సు.. భద్రమేనా?

## రేపటి నుంచి తెరుచుకోనున్న పాఠశాలలు

**మంచిర్యాల ప్రతినిధి, జూన్ 10 (నినాదం న్యూస్):** వేసవి సెలవులు ముగింపుకు వస్తున్నాయి. పాఠశాలలు ఈనెల 12 నుంచి కొత్త విద్యా సంవత్సరం ప్రారంభం కానుంది. విద్యార్థులను తీసుకెళ్లే ప్రతి బస్సుకు ఏడాదికోసారి విధిగా సామర్థ్య పరీక్షలు నిర్వహించాలని రవాణా శాఖ ఆదేశాలు జారీ చేశారు. విద్యా సంస్థల ఫిటెనెస్ పరీక్షలు జిల్లాలో నత్తనడకన సాగుతున్నాయి. తల్లిదండ్రులు తమ పిల్లలను ఉత్తమ విద్య అందించేందుకు వేలాది రూపాయలు ఫీజులు చెల్లించి ప్రైవేటు పాఠశాలలకు పంపిస్తున్నారు. చదువుపైనే దృష్టి కాకుండా పాఠశాల రాకపోకలకు సాగించే బడి బస్సుల సామర్థ్యం పైన దృష్టి సారించాల్సిన అవసరం ఎంతైన ఉంది. పాఠశాలల బస్సుల సామర్థ్య పరీక్షలు ఇంకా కొనసాగుతుండటంపై తల్లిదండ్రుల ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సామర్థ్యం లేని బస్సులకు ఫిటెనెస్ పత్రాలు ఇచ్చిన, అనుభవం లేమి డ్రైవర్లు స్టీరింగ్ ఇచ్చినా భారీ మూల్యం చెల్లించుకోవాల్సిందే. పాఠశాల యాజమాన్యలు బస్సుల నిర్వహణపై శ్రద్ధ చూపిస్తే ప్రయాణం సురక్షితం అవుతుంది.

**నిబంధనలు...** పాఠశాల, కళాశాలల బస్సులు నడిపే డ్రైవర్ వయసు 60 ఏళ్లలోపు ఉండాలి. భారీ వాహనాల డ్రైవింగ్‌లో 5 ఏళ్ల అనుభవం ఉండాలి. ప్రతి బస్సుకు డ్రైవర్ తో పాటు సహాయకుడిని (అటెండర్)ని నియమించుకోవాలి. బస్సు లోపలి భాగంలో, డ్రైవర్ కు ఇరుపక్కల బయట భాగంలో అద్దాలను అమర్చాలి. డ్రైవర్ ప్రయాణ సమయంలో ప్రతి క్షణం విద్యార్థులను ఇరుపక్కల వస్తున్న బస్సులను ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండాలి. బస్సు కండీషన్లో ఉండేలా చూసుకోవాలి. 15 ఏళ్ల జీవిత కాలం దాటకూడదు. బస్సుకు పసుపు రంగు తప్పక ఉండాలి. అగ్ని ప్రమాదం సంభవిస్తే మంటలు ఆర్పేందుకు వీలుగా ఫైర్ ప్రొటెక్షన్ సిలిండర్ అందుబాటులో ఉండాలి. ప్రథమ చికిత్స కిట్టు బస్సులలో కిటికీలకు ఇరువైపుల తల బయట పెట్టి చూడకుండా ఉండేలా పైపులు అమర్చాలి. పరిమితికి మించి విద్యార్థులు ఉండకూడదు. తలలు బయట పెట్టి చూడకుండా ఉండలా పైపులు అమర్చాలి. పరిమితికి మించి విద్యార్థులు ఉండకూడదు.

**తప్పనిసరి..** పాఠశాల, కళాశాలల బస్సుల సామార్థ్య పరీక్షలు చేయించేందుకు వీలుగా ఆర్టీఏ కార్యాలయంలో అధికారులు అందుబాటులో ఉంటారు. ఫిట్నెస్ ధ్రువపత్రం, పర్మిట్, బీమా, పొల్యూషన్ పత్రాలు, డ్రైవర్‌కి సంబంధించి వ్యాల్యుడ్ లైసెన్స్ సమర్పించి పరీక్షలు చేయించుకోవాలి.

**పూర్తి కాని బడి బస్సుల పరీక్షలు..** పిల్లలున్నారు జాగ్రత్త అని బడి బస్సుల వెనకాల రాసి ఉంటుంది. ఆ విష యాన్ని మరిచిపోతున్నారు. నిబంధనల ప్రకారం ఏటా పాఠశాల ప్రారం భానికి ముందే బడి బస్సులకు ఫిట్నెస్ పరీక్షలు చేయించాలి. కానీ క్షేత్ర స్థాయిలో అవేమీ అమలు కావడం లేదనే విమర్శలున్నాయి. జిల్లాలో510 బస్సులు ఉండగా ఫిట్నెస్ అయిన బస్సులు 192. ఇంకాఫిట్నెస్ కావాల్సినవి 192కాగ, 126బస్సులు15ఏళ్ల దాటాయి.

**పిట్ నెస్ లేకుండా బయట తిరిగితే సీజ్...**

**లిరంజిత్, ఎంవీఐ, మంచిర్యాల**

పాఠశాలు ప్రారంభమవుతున్న దృష్ట్యా తప్పకుండా బస్సుల సామార్థ్య పరీక్షలు చేయించుకోవాలి. జిల్లాలోని అన్ని పాఠశాలల బస్సులు ఫిట్నెస్ పరీక్షలు చేయించి సర్టిఫికెట్ పొందాలి. బస్సులను పూర్తి స్థాయిలో పరిశీలించిన తర్వాత సర్టిఫికెట్ అందజేస్తాం. జిల్లాలో నమోదైన పాఠశాలల బస్సుల యాజమానులు వీటిపై దృష్టి సారించాలి. ఏ ఒక్క పత్రం లేకుండా రోడ్డెక్కితే అలాంటి వాటిపై చర్యలు తీసుకోవడమే కాకుండా సీజ్ చేస్తాం.

# పేదలకు దక్కని ఇందిరమ్మ ఇండ్లు

## ప్రజా ప్రభుత్వంలో పేదలకు అన్యాయమా?

**ధర్మ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షులు బోయిని సదన్ మహారాజ్**




**హుస్నాబాద్ జూన్ 10 (నినాదం న్యూస్):** నియంతృత్వ టిఆర్ఎస్ పాలన కూల్చి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వాన్ని తీసుకువచ్చామని చెబుతున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ పెద్దలు ప్రభుత్వ పథకాల అమలులో ప్రజా ప్రభుత్వం తీరు కనబడడం లేదని ధర్మసమాజ్ పార్టీ జిల్లా నాయకులు బోయిని సదన్ మహరాజ్ అన్నారు.తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇల్లు పథకంలో హుస్నాబాద్ నియోజ కవర్గ వ్యాప్తంగా చాలా అవకతవకలు జరిగి అర్హులకు ఇండ్లు మంజూరు కాలేదని ఆయన అన్నారు. జిల్లా పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో మాట్లాడుతూ, జిల్లా వ్యాప్తంగా ఇందిరమ్మ ఇండ్ల కమిటీల పేరుతో జరిపిన ఇండ్ల ఎంపికలో చాలా వరకు ఇండ్లు వ్యవసాయ భూమి, ట్రాక్టర్లు మరియు హార్వెస్టర్లు కలిగి ఉండి అధిక ఆదాయం ఉన్న వారికి మంజూరి చేయడం జరిగింది. దీనివలన అసలైన అర్హత కలిగి ఇల్లు శిథిలావస్థలో ఉన్న వారు, గుంట భూమి లేని వారు కూలి మాత్రమే చేసుకొని బ్రతికే కటిక పేదల కుటుంబాలకి అన్యాయం జరిగింది. చాలా మండలాల స్క్రూటినీ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటన చేయకుండా వాస్తవ పరిస్థితినీ తెలుసుకోకుండా అనర్హులకే ఇండ్లు మంజూరు చేయడం జరిగినది. దీనిని జిల్లా కలెక్టర్ పున:పరిశీలించి అర్హులకు ఇల్లు మంజూరు చేయాలని లేనియెడల ధర్మసమాజ్ పార్టీ ఆధ్వర్యంలో అర్హత కలిగి ఇండ్లు రానీ అన్ని కుటుంబాలతో కలిసి పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేయడం జరుగుతుందని అన్నారు...సమావేశంలో జిల్లా నాయకులు డి. బి రాజు, చందు, ప్రసన్న, ఎల్లన్న, రఫీ, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ నాయకుల సంబరాలు

**మహాదేవపూర్ జూన్ 10,( నినాదం న్యూస్):** రాష్ట్ర ఐటీ పరిశ్రమలు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సోదరుడు శ్రీను బాబుకు పీసీసీ ప్రధాన కార్యదర్శిగా పదవి ఇవ్వడం పట్లసంతోషం వ్యక్తం చేస్తూ జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సంబరాలు చేశారు. సీనియర్ కాంగ్రెస్ నాయకుడు కటకం అశోక్ ఆధ్వర్యంలో శ్రీపాదరావు చౌరస్తా వద్ద బాణాసంచా పేల్చి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అక్బర్ ఖాన్, పిఏసిఎస్ చైర్మన్ చల్లా తిరుపతిరెడ్డి, మాజీ డిసిసి ప్రధాన కార్యదర్శి మతిన్ ఖాన్, కాలుష్య దేవస్థానం డైరెక్టర్ కుంభం పద్మ, కదార్లనాగరాజు, మోతే సాంబయ్య, శివరాజ్, నయూమ్, సోహెల్, రాఘవేంద్ర తో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఆదాయ పెంపు మార్గాలను మహిళలు అన్వేషించాలి

**స్త్రీ శక్తి భవనం పెండింగ్ పనులకు 5 లక్షల రూపాయల చెక్ అందజేసిన కలెక్టర్**

**చింతకాని మండలం తహసిల్దార్ కార్యాలయం ఎదుట ఏర్పాటు చేసిన ఇందిర మహిళా శక్తి స్త్రీ టీ స్టాల్ ను సందర్శించిన జిల్లా కలెక్టర్**

**ఖమ్మం, జూన్ 10(నినాదం న్యూస్):** ఆదాయ పెంపు మార్గాలను మహిళలు అన్వేషించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. మంగళవారం చింతకాని మండల తహసిల్దార్ కార్యాలయం ఎదుట ఏర్పాటు చేసిన ఇందిరా మహిళా శక్తి స్త్రీ టీ స్టాల్ ను జిల్లా కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్స్ టీ స్టాల్ షాపు ను పరిశీలించి వ్యాపారం ఎలా నడుస్తుంది, ఆర్థికంగా లాభాలు ఉన్నయా అంటూ వివరాలు అడిగి తెలుసుకున్నారు. స్త్రీ టీ షాప్ దగ్గర కాఫీ త్రాగి డబ్బులను ఫోన్ పే ద్వారా కలెక్టర్ చెల్లించారు. వ్యాపారం ఎదుగుదలకు వినూత్న పద్ధతులు ఆలోచించుకోవాలని కలెక్టర్ సూచించారు. సిటిజన్ సర్వీసెస్ పై శిక్షణ తీసుకొని షీ రాక్స్ సెంటర్ కూడా ఏర్పాటు చేయాలని అన్నారు. సీజన్ కు అనుగుణంగా స్నాక్స్ అందుబాటులో పెట్టి విక్రయించాలని అన్నారు. వ్యాపారం విస్తరణ చేయుటకు అవసర రమైన సహాయ, సహకారాలు ప్రభుత్వం తరపు నుండి పూర్తి స్థాయిలో అందిస్తామని అన్నారు. మహిళా సంఘాల గ్రేడింగ్ పెంచేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. బ్యూటీ పార్లర్ ఏర్పాటు చేస్తే ఎలా నడుస్తుందో పరిశీలించాలని అన్నారు. చింతకాని మండల కేంద్రంలోని స్త్రీ శక్తి భవనం నిర్మాణ పెండింగ్ పనులకు 5 లక్షలు అవుతుందని కోరగా జిల్లా కలెక్టర్ వెంటనే 5 లక్షల చెక్ ను ఎంపిడీవోకు అందిస్తూ వచ్చే నెల రోజుల లోపు నిర్మాణ పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. చింతకాని స్త్రీ శక్తి భవనంలో ముందస్తుగా కనీస అవసరాలతో భవన నిర్మాణ పనులు పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు. మహిళలు రెగ్యులర్ గా సమావేశం అవుతూ చర్చలు జరిపి ఆదాయ సంపాదన మార్గాలు అన్వేషించాలని, మహిళా మార్ట్, షీ రాక్స్ సెంటర్, స్త్రీ టీ స్టాల్ మహిళల నుంచి వచ్చిన ఆలోచనల ప్రకారం ఏర్పాటు చేశామని అన్నారు. మహిళా మార్ట్ లో ఎటువంటి పదార్థాలు విక్రయించాలో జిల్లా మహిళా సమాఖ్యలో చర్చించి నిర్ణయం తీసుకోవాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో మంచి మార్పులు తీసుకువస్తున్నామని, తనకు ఒక నెల సమయం ఇచ్చి పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని కలెక్టర్ అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులలో వైద్యం ఎలా అందుతుందని వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రసవాల సమయంలో అనవసరంగా సిజేరియన్ ఆపరేషన్ లు జరుగుతున్నా యని, మహిళా సమాఖ్య సమావేశాల్లో ఇటువంటి అంశాలను చర్చించి సాధారణ ప్రసవాల వల్ల కలిగే లాభాలు వివరించాలని కలెక్టర్ కోరారు. ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలకు ఏక రూప దుస్తుల కుట్టు డబ్బులు చివరి మహిళకు అందించాలని అన్నారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట చింతకాని మండల తహసీల్దారు అనంతరాజు, ఎంపిడిఓ శ్రీనివాస్ రావు, ఏపిఎం శ్రీనివాస్ రావు, స్త్రీ టీ షాప్ నిర్వాహకురాలు కె. భవాని, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



IN THE COURT OF THE HONBLE PRINCIPAL SENIOR CIVIL JUDGE: MEDCHAL-MALKAJGIRI DISTRICT: AT MALKAJGIRI
O.S.NO. 267 OF 2025
Between:
Meesala Narsimha and 4 others .....Plaintiffs
AND
The Tahsildar Ghatkesar and others Defendants
To.
All Concerned
Please take notice that the Plaintiffs herein have filed the above suit for declaration, to declare them as the legal heirs of Late. Meesala Sailu before the Hon'ble Principal Senior Civil Judge,Medchal-Malkajgiri District at Malkajgiri to declare the legal status of the deceased Late. Meesala Sailu as the plaintiffs are his legal heirs.
Therefore, the General Public are hereby informed that if any person or persons have got any objection or interest should appear and file the same before the above said Hon'ble Court on 20-06-2025 at 10:30AM through counsel or in person failing which the matter will decided on merits.
(BY ORDER OF THE COURT)
M. RAVI PRAKASH REDDY
Advocate
M/S. KOTA LAW ASSOCIATES
H.No. 40-254/1/1, Raghavendra Nagar, Moula-Ali, Hyderabad-40.
Cell No. 93980 41912

# ప్రైవేట్ స్కూళ్లలో జోరుగా పుస్తకాల దందా..!

## నిబంధనలకు విరుద్ధంగా ప్రైవేట్ పాఠశాలలో అధిక రేట్లకు అమ్మకాలు

**సుల్తానాబాద్, జూన్ 10 (నినాదం న్యూస్):** ప్రైవేటు స్కూళ్లలో పుస్తకాల దందా జోరుగా కొన సాగుతుంది. చదువు చెప్పవలసిన పాఠశాలయ జమాన్యాలు సిబ్బంది ప్రవేట్ పాఠశాలలో బుక్ స్టాల్ ఏర్పాటు చేసి విద్యార్థులకు అధిక ధరలకు అమ్మకాలు చేస్తున్నారు. సుల్తానాబాద్ మున్సిపల్ కేంద్రంలో ప్రైవే టు పాఠశాలలు నిబంధనలకు విరుద్ధంగావిద్యార్థులకు పుస్తకాలు అమ్ముతున్నా రు.ప్రైవేటు పాఠశాలలో నిబంధనలకు విరుద్ధంగా పుస్తకాలు అమ్మడమే కాకుండా అధిక రేట్లకు పుస్త కాల అమ్ము తున్నారని తల్లిదండ్రులులబోదిబో అంటున్నారు. సంబంధిత అధికారులకు విన్నపించు కున్న ప్రైవేట్ పాఠశాలలపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంపై తల్లిదండ్రులు ఆవేదనకు గు రి అవుతున్నారు. జూన్ మాసం వచ్చిం దంటే అధి క ఫీజులు కట్టలేక బాధపడుతున్న తల్లిదండ్రులకు పుస్తకాలు కూడా మా పాఠశాలలో కొనాలని తల్లిదండ్రులపై ఆంక్షలువిధిస్తూఒక్కొక్క విద్యార్థి నుండి ప్రైవేట్ యజమాన్యాలు పుస్తకాల పేరిట, డ్రెస్, బెల్ట్ పేరిట పదివేల వరకు దండుకుంటున్నారు.

**విద్యార్థి నాయకులు ఉన్నట్టా! లేనట్టా.!**
సుల్తానాబాద్ మండలంలో అసలు విద్యార్థి నా యకులు ఉన్నారా లేదా అని పిల్లల తల్లిదండ్రులు అనుకుంటు న్నారు. ప్రవేట్ పాఠశాలలో పుస్తకాల దందా జోరుగా జరుగుతున్న విద్యార్థి సంఘ నాయకులు పట్టించుకో కపోవడం ప్రవేట్ పాఠశాల యాజమాన్యం నుండి వారికి మామూలు ముడు తున్నాయని గుసగుసలాడుకుంటున్నారు.



**పట్టించుకోని సంబంధిత అధికారులు...**
సుల్తానాబాద్ పట్టణం, మండలంలో ప్రైవేటు పా ఠశాలలు విద్యార్థులకు పాఠశాలలో పుస్తకాలు అమ్మడమే కాకుండా నిబంధనకు విరుద్ధంగా అధి క ఫీజులు వసూలు చేయడంపై సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకునేవారులే రంటూ తల్లిదండ్రులు అంటున్నారు. ఇప్ప టికైనా సంబంధిత అధికారులు ప్రైవేట్ పాఠశాలలపై చర్యలు తీసుకొని తల్లిదండ్రులకు న్యాయం చేయాలని వేడుకుంటున్నారు.

# భూభారతితో భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం

## జిల్లా అడిషనల్ కలెక్టర్ పి .రాంబాబు

**కోదాడ(అనంతగిరి), జూన్ 10 (నినాదం న్యూస్):** భూభారతి నూతన ఆర్వోఆర్ చట్టం అమలులో భాగంగా నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులతో భూసమస్యలకు శాస్వత పరిష్కారం లభిస్తుందని జిల్లా అడిషనల్ కలెక్టర్ రాంబాబు అన్నారు. అనంతగిరి మండలం, త్రిపురవరం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం నిర్వహించిన సదస్సుల్లో అడిషనల్ కలెక్టర్ పాల్గొని దరఖాస్తుల ప్రక్రిను పరిశీలించారు.. రైతుల నుంచి వచ్చిన దరఖాస్తులను పరిశీలించి రికార్డు లతో సరిచూసి, క్షేత్రస్థాయిలో పరిశీలించి సమస్యను పరిష్కరిస్తామన్నారు. ఈ నెల 20వ తేది వరకు జిల్లాలోని అన్ని మండలాల్లో సదస్సులు నిర్వహించి దరఖాస్తులు తీసుకుంటామన్నారు. నూతనం చట్టం ద్వారా రికార్డుల్లోని తప్పులను సవరించే అవ కాశం ఉందన్నారు. రిజిస్ట్రేషన్, మ్యుటేషన్ చేసేముందు భూములు వివరాలు పూర్తి స్థాయిలో సర్వే చేసి, నక్ష తయారు చేస్తారని చెప్పారు. పెండింగ్ సాదాబైనా మా దరఖాస్తులను నిబందనల ప్రకారం పరిశీలించి, అర్హులకు పట్టాచేస్తామన్నారు. వార సత్వ భూములకు నిర్ణీత కాలంలో సమగ్ర విచారణ చేపట్టి వారసులకు నోటీసులు ఇస్తామన్నారు. దరఖాస్తుతో పాటు రిజిస్టర్ దస్తావేజులు, రెవెన్యూ రికార్డులు జత చేస్తే త్వరగా పరిష్కారం లభిస్తుందన్నారు. ఇప్పటివరకు అనంతగిరి మండల వ్యాప్తంగా 154 దరఖాస్తులు అందినట్లుగా ఎమ్మార్వో హిమబిందు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో సూర్యనారాయణ, సంబంధిత అధికారులు రైతులు పాల్గొన్నారు.



केनरा बैंक Canara Bank
Syndicate
ఎఆర్ఎం బ్రాంచ్, గ్రౌండ్ ఫ్లోర్, సర్కిల్ ఆఫీస్ బిల్డింగ్, రైల్ నిలయం ప్రక్కన, సికింద్రాబాద్-500026, ఇ మెయిల్: cb2752@canarabank.com, ఫోన్: 040-27725260, 27725259
Ref: 2752/ARMB/KB/050625/2024-25 అమ్మకపు ప్రకటన Date: 05-06-2025
సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8(6) రూల్ 9(1)లోని నిబంధనలతో చదవబడుతూ స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలము అమ్మకపు ప్రకటన.
ఈ నోటీసు ద్వారా ప్రత్యేకించి రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు) మరియు సాధారణ ప్రజానీకమునకు తెలియజేయడమేనగా క్రింద తెలిపిన స్థిరాస్తిని సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖా పెట్టగా వాటిని కెనరా బ్యాంక్ యొక్క ఎఫ్ హైటెక్ బ్రాంచ్ యొక్క అధీకృత అధికారి ద్వారా లాంఛనముగా స్వాధీనము చేసుకొని అనంతరం బకాయిల వసూలు కొరకు ప్రస్తుత ఎఆర్ఎం బ్రాంచ్, హైదరాబాద్ వారికి బదిలి చేయబడి, కెనరా బ్యాంక్ యొక్క ఎఫ్ హైటెక్ బ్రాంచ్‌కు బకాయి ఉన్న మొత్తం శ్రీ కుర్వ బాలరాముడు మరియు శ్రీమతి కుర్వ దేవమ్మ వారి నుండి బకాయి మొత్తం రూ. 4,35,30,289.88 (31.0.2025 నాటికి ఒప్పంద బకాయిలు)ను వసూలు చేసుకొనుటకు క్రింద తెలిపిన ఆస్తులను ఎక్కడ ఎలా ఉందో ఏది ఎలా ఉందో, ఏదైతే ఎలా ఉందో అది అలానే ప్రాతిపదికన తేది: 27.06.2025న అమ్మబడును.
వేలం తేది & సమయం: 27.06.2025న ఉ. 11.30 గం॥ల నుండి మ. 12.30 గం॥ల వరకు
(అమ్మకం ముగిసేంత వరకు ప్రతి 10 నిమిషాల వ్యవధిగల అపరిమిత పొడిగింపులతో)
స్థిరాస్తి వివరాలు మరియు పూర్తి వివరణ
లాట్ నెం. 1: కుర్వ బాలరాముడు తండ్రి కుర్వ దస్తగిరి పేరున ఉండి తెలంగాణ, జోగులాంబ గద్వాల్ జిల్లా, ఇటిక్యాల మం॥, మునగల గ్రా॥ వద్ద సర్వే నెం. 146/2లో భూమి విస్తీర్ణం ఎ. 3.20 గుంటల విస్తీర్ణములో పౌల్ట్రీ ఫామ్ బేరింగ్ లేయర్ షెడ్‌లు, బ్రూడ్ & గ్రోవర్ షెడ్‌లు, ఫీడ్ గోడౌన్లు, లేబర్ క్వార్టర్లు మరియు దానిపై ఇతర సివిల్ నిర్మాణ పనులు గల ఆస్తి యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: శ్రీమతి సర్వానంద్ యొక్క భూమి, దక్షిణం: శ్రీ కె నల్లన్న యొక్క భూమి, తూర్పు: శ్రీ గొల్ల హనుమంత యొక్క భూమి, పడమర: ఇటిక్యాల రోడ్డు.
రిజర్వు ధర రూ. 90,83,000/- మరియు
బయానా: రూ. 9,08,300/-
బయానా డిపాజిట్‌కు ఆఖరు తేది: 26.06.2025న సా. 05.00 గం॥లకు లేదా ఆలోగా
బ్యాంకుకు తెలిసినంత వరకు తాకట్టు రుణభారములు ఏమీలేవు. అయితే బిడ్డర్లు ఆస్తి యొక్క రుణభారాలు మరియు టైటిల్ మొదలైన వాటికి సంబంధించి స్వతంత్ర విచారణలు చేసి, ఇ-వేలంలో పాల్గొనవలసి ఉంటుంది.
అమ్మకానికి సంబంధించిన వివరణాత్మక నిబంధనలు మరియు షరతుల కోసం దయచేసి కెనరా బ్యాంక్ వెబ్‌సైట్ (www.canarabank.com)లో అందించిన "ఇ-వేలం" లింక్‌ను చూడండి లేదా ఏదైనా పని దినంలో కార్యాలయ వేళల్లో అధీకృత అధికారి, ఎఆర్ఎం బ్రాంచ్, కెనరా బ్యాంక్, ఫోన్ నంబర్ 040-27725283/27725285 ని సంప్రదించవచ్చును.
ఇతర నియమనిబంధనలు - ఎ) వెబ్‌సైట్ www.baanknet.com ద్వారా "ఆన్‌లైన్ ఎలక్ట్రానిక్ బిడ్డింగ్" ద్వారా మాత్రమే వేలం/బిడ్డింగ్ నిర్వహించబడును. ఇ-వేలం అమ్మకపు ప్రొసీడింగ్స్ నందు పాల్గొనుటకు ముందు వివరములతో కూడిన నిబంధనల కొరకు వెబ్‌సైట్ వద్ద దర్శించవలసిందిగా బిడ్డర్లను కోరడమైనది. బి) అధీకృత అధికారి ముందస్తు అనుమతితో ఆస్తులను తేది: 26/06/2025న ఉ. 11:00 గం॥ల నుండి సా. 4:00 గం॥ల మధ్య తనిఖీ చేసుకొనవచ్చును. సి) రిజర్వ్ ధరలో 10% బయానా మొత్తం ధరను మెస్సర్స్ పిఎస్‌బి అలయన్స్ ప్రైవేట్ లిమిటెడ్ (BAANKNET) పోర్టల్ యొక్క E-Walletలో నేరుగా లేదా చలాన్‌ను రూపొందించడం ద్వారా జమ చేయాలి. 26/06/2025న సా.5:00 గం॥లకు లేదా అంతకు ముందు RTGS/NEFT ద్వారా బయానాని ఖాతా వివరాలలో జమ చేయాలి. మరిన్ని వివరాలు/రిజిస్ట్రేషన్ కోసం ఉద్దేశించిన బిడ్డర్లు సర్వీస్ ప్రొవైడర్ మెస్సర్స్ పిఎస్‌బి అలయన్స్ ప్రైవేట్ లిమిటెడ్ (BAANKNET) వెబ్‌సైట్ www.baanknet.com ను సంప్రదించాలి, సంప్రదింపు నంబర్లు 8291220220 మరియు ఇమెయిల్: support.baanknet@psballiance.com. డి) రూ. 50.00 లక్షలు (రూపాయలు యాభై లక్షలు) కంటే పైబడిన అమ్మకం రాబడుల కొరకు గెలుపొందిన బిడ్డరు అమ్మకం రాబడులపై 1% రేటు వంతున టిడిఎస్ తగ్గించవలెను మరియు బ్యాంకుకు టిడిఎస్ సర్టిఫికెట్ అసలు రశీదును దాఖలు చేయవలెను. ఇ) ఇంటర్నెట్ సదుపాయం లేకుండా, ఇ-వేలంలో పాల్గొనదానికి ఆసక్తి ఉన్న బిడ్డర్లు ఉంటే, వారు ఎఆర్ఎం బ్రాంచ్‌ను సంప్రదించవచ్చు, వారు ఒక సులభతరం చేసే కేంద్రంగా అవసరమైన ఏర్పాట్లు చేయబడును.
వేలం సర్వీస్ ప్రొవైడర్ వివరాలు: మెస్సర్స్ పిఎస్‌బి అలయన్స్ (BAANKNET) వెబ్‌సైట్: www.baanknet.com, సంప్రదించు నంబర్లు-8291220220, ఇ-మెయిల్: support.baanknet@psballiance.com
వేలం విధానం: ఆన్‌లైన్ ఎలక్ట్రానిక్ బిడ్డింగ్
తేది: 05.06.2025, ప్రదేశం: హైదరాబాద్ అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

UNITY Small Finance Bank
Unity Small Finance Bank Limited
కార్పొరేట్ కార్యాలయము: సెంట్రమ్ హౌస్, విద్యానగరి మార్గ్, కలిన, సాంటాక్రుజ్ (ఈ), ముంబయి-400098
స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తుల కొరకు) రూల్ 8(1) చూడుము
ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదవబడు సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ యూనిటీ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకముదారు దిగువ తెలిపిన తేదీనా జారీ చేసిన డిమాండ్ నోటీసు ప్రకారం క్రింద తెలిపిన రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీతలు/హామీదార్లను నోటీసులో తెలిపిన బకాయి మొత్తము నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించమని కోరడమైనది. కానీ దిగువ తెలిపిన రుణగ్రహీత/సహ-రుణగ్రహీతలు/హామీదారులు సదరు మొత్తమును చెల్లించుటలో విఫలమైనందున, సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8తో చదవబడు సదరు చట్టములోని సెక్షన్ 13(4) క్రింద అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ దిగువ సంతకముదారు క్రింద తెలిపిన ఆస్తిని స్వాధీనము చేసుకోవడమైనదని రుణగ్రహీత/ సహ-రుణగ్రహీతలు/ హామీదారులు మరియు సాధారణ ప్రజానీకమునకు తెలియజేయడమైనది. కావున ప్రత్యేకించి రుణగ్రహీతలను/సహ-రుణగ్రహీతలను మరియు హామీదారులను మరియు సాధారణ ప్రజానీకమును హెచ్చరించడమేమనగా సదరు ఆస్తితో ఎటువంటి లావాదేవీలు జరుపకూడదనియు, ఒక వేళ జరిపినట్లయితే యూనిటీ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ వారికి చెందవలసిన బకాయి మొత్తం మరియు దానిపై తదుపరి వడ్డీ క్రింద వర్తించును. సదరు చట్టములోని సెక్షన్ 13 సబ్‌సెక్షన్ (8)లోని నిబంధనల క్రింద మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు గల లభ్యతను పొందగలరని రుణగ్రహీతలను/సహ-రుణగ్రహీతలను మరియు హామీదారులను కోరడమైనది.

| రుణగ్రహీత/సహ-రుణగ్రహీతలు/ హామీదారుల పేరు & రుణ ఖాతా నెం. | డిమాండ్ నోటీస్ తేది మరియు రావాల్సిన బకాయి మొత్తం |
|---|---|
| 1. శ్రీ మహాంకాళి మాతా సెంట్రింగ్ వర్క్స్ 2. బురిగల్ల రమేష్ 3. బురిగల్ల సుమిల రుణ ఖాతా నెంబర్ USFBHYDLOAN000005008865 స్వాధీనత రకం: లాంఛనప్రాయ స్వాధీనత స్వాధీనత తేదీ: 06-06-2025 | డిమాండ్ నోటీసు తేదీ 08.03.2025 06/03/2025 నాటికి రూ. 15,50,997.78/- (రూపాయలు పదిహేను లక్షల యాభై వేల తొమ్మిది వందల తొంభై ఏడు మరియు పైసలు డెభ్బై ఎనిమిది మాత్రమే) |

తనఖా పెట్టిన ఆస్తుల /సెక్యూర్డ్ ఆస్తి(ల) వివరణ: మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా, ముద్చింతపల్లి మండలం, ఉద్దేమర్రి గ్రామం మరియు గ్రామ పంచాయతీ వద్ద ఉన్న 200.00 చ.అ.ల (ఆర్‌సిసి) కట్టుబడి ప్రదేశముతో 120 చ.గ.లు లేదా 100.32 చ.మీ.ల విస్తీర్ణము గల నెం. 4-126 గల స్థిరాస్తి యావత్తు. సరిహద్దులు: (తనఖా పత్రం ప్రకారం): తూర్పు: బాల నర్సింహా ఇల్లు, పశ్చిమం: రోడ్డు, ఉత్తరం: కె మల్లేష్ ఇల్లు, దక్షిణం: బి నాగమ్మ ఇల్లు.
తేది: 11/06/2025, ప్రదేశం: తెలంగాణ సం/- అధీకృత అధికారి-యూనిటీ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్

# రుచి,సంస్కృతిని అనుసంధానించడంపై దృష్టి పెట్టిన ఫ్రీడమ్

**హైదరాబాద్, (నినాదం):** భారతదేశంలో వంట నూనెల పరంగా ప్రముఖ బ్రాండ్ అయిన ఫ్రీడమ్ హెల్తీ కుకింగ్ ఆయిల్స్ , ప్రేమతో వండిన రుచికరమైన సాంప్రదాయ ఆహారం ద్వారా హృదయాలను అనుసంధానించడంపై దృష్టి సారించే ఒక వినూత్నమైన ప్రచారాన్ని ప్రారంభించింది. ఈ ప్రచారం బ్రాండ్‌ప్రధాన సందేశం – ఫ్రీడమ్ ఆయిల్ తెలుగు రుచుల ప్రామాణికతను సంరక్షిస్తుంది. జెమిని ఎడిబుల్స్ డఫ్యాట్స్ ఇండియా లిమిటెడ్ సేల్స్ అండ్ మార్కెటింగ్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ పి చంద్రశేఖర రెడ్డి మాట్లాడుతూ, "ఫ్రీడమ్ హెల్తీ కుకింగ్ ఆయిల్స్‌లో, మేము ఎల్లప్పుడూ భారతీయ కుటుంబ విలువలను, అవి భారతీయ సమాజాన్ని బంధించే విధానాన్ని గౌరవిస్తావల. ఈ వినూత్న ప్రచారం ద్వారా, వ్యత్యాసాలను తగ్గించడంలో కుటుంబాన్ని కలిపి ఉంచడంలో ఆరోగ్యకరమైన వంట నూనెతో వండిన సాంప్రదాయ వంటకాలతో కూడిన ఆహారం పోషించే కీలక పాత్రను హైలైట్ చేయడానికి మేము ప్రయత్నించాము.." అని అన్నారు. ఈ ప్రచారం గురించి జెమిని ఎడిబుల్స్ డ ఫ్యాట్స్ ఇండియా లిమిటెడ్ మార్కెటింగ్ జనరల్ మేనేజర్ చేతన్ పింపాలుటే మాట్లాడుతూ,"ఈ మూడు వీడియోలు విభిన్న సంబంధాలను చిత్రీకరిస్తాయి ఒకదానిలో అత్తగారు, కోడలు, మరొకదానిలో




అమ్మమ్మ,మనవడు, మరియు చివరిగా, ఇద్దరు సహొద్యోగుల మధ్య పని ప్రదేశంలో బంధం వీటి ద్వారా చూపుతున్నాము. విభిన్న సందర్భాలు ఉన్నప్పటికీ, అవన్నీ ఒకే అంతర్లీన భావోద్వేగాన్ని కలిగి ఉంటాయి. తరాలు సంస్కృతుల మధ్య వారధిగా ఆహారం ఎలా మారుతుంది అనేది తెలుపుతాయి. ఈ కథనాలలో, సాంప్రదాయకమైన ప్పటికీ, కాలాతీతమైన వంటకాల ద్వారా ప్రజలను ఏకం చేయడంలో ఫ్రీడమ్ గ్రౌండ్ నట్ ఆయిల్ కీలక పాత్ర పోషిస్తుంది. అభివృద్ధి చెందుతున్న అభిరుచులను స్వీకరిస్తుంది, ఆహారం ద్వారా భిన్నత్వంలో ఏకత్వాన్నివేడుక చేసుకుంటుంది. ఈ ప్రచారం ప్రేక్షకులను, ముఖ్యంగా ఆధునిక భావాలు కలిగినప్పటికీ కుటుంబ విలువల గొప్పతనాన్ని గౌరవించే వారిని ఆకట్టుకుంది" అని అన్నారు.

# అధికారులలో లోపించిన చె(చి)త్త శుద్ధి

## పారిశుద్ధ్యంలో కమలా పూర్ - నినాదానికే పరిమితమైన స్వచ్ఛభారత్

**మంగపేట, జూన్ 10 (నినాదం న్యూస్):** స్వచ్ఛభారత్ అంటూ శుభ్రతను పాటించాలంటూ ఓ పక్క కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పలు ప్రచార కార్యక్రమాలను ఊదరకొడుతుంటే, స్వచ్ఛత నినాదాన్ని మండలంలోని కమలాపురం గ్రామ పంచాయతీ అధికారులు మాటలకే పరిమితం చేస్తున్నారు. పంచాయతీ అధికారులు స్వచ్ఛత పాటించకపోడంతో కమలాపురంలో గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో, గ్రామ పంచాయతీ ప్రహరీ గోడను అనుకుని ఉన్న సాయి బాబా గుడి రోడ్డుతో పాటు గ్రామంలోని పలు చోట్ల పారిశుద్యం అస్తవ్యస్తంగా ఉంది. గ్రామంలో మెయిన్ రోడ్డు ప్రాంతం మాత్రమే పారిశుద్యం పనులు చేపట్టి మిగతా ప్రాంతాలలో మొక్కుబడిగా పారిశుధ్య పనులు చేసి చేతులు దులుపుకుంటున్నారని విమర్శలు వినవస్తున్నాయి. గ్రామంలో పారిశుధ్యం పడకేయడంతో ప్రజారోగ్యం ప్రశ్నార్థకంగా మారింది. దోమలు, ఈగలతో సీజనల్ వ్యాధులు విజృంభించే అవకాశాలు ఉన్నా అధికారుల వైఖరి నిమ్మకు నీరెత్తనట్లు ఉందని ప్రజలు ఆరోపిస్తున్నారు . పారిశుద్ధ్యంపై దృష్టిసారించాల్సిన అధికారులు ఆ దిశగా చర్యలు చేపట్టడం లేదని ఆరోపణలు వినవస్తున్నాయి. ఫలితంగా ఆ ప్రభావం ప్రజల ఆరోగ్యాలపై పడుతోంది. పారిశుధ్య నిర్వహణ అస్తవ్యస్తంగా తయారవడంతో మలేరియా, టై ఫాయిడ్, డెంగ్యూ వంటి విషజ్వరాలు ప్రభలే అవకాశాలు మెండుగా ఉన్నాయని, ప్రజా రోగ్యం గాలిలో దీపం చందమవుతోందని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. కమలాపురంలో పలు చోట్ల డ్రైనేజీలు నిర్మించినా పూడిక తీయ కపో వడంతో సమస్య ఏర్పడుతున్నది. ఇప్పటికైనా అధికారులు గ్రామంలో పారిశుధ్య నిర్మూలన చర్యలు ముమ్మరంగా చేపట్టి రోగాల బారిన పడకుండా ప్రజారోగ్యాన్ని పరిరక్షించాలని ప్రజలు కోరుతున్నారు.



# విలేజ్ హెల్త్ శానిటేషన్ న్యూట్రిషన్ కమిటీ సమావేశం

**హుజూర్ నగర్,గరిడేపల్లి జూన్ 10 ( నినాదం న్యూస్):** గరిడేపల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో గారకుంట తండా గ్రామంలో విలేజ్ హెల్త్ శానిటేషన్ న్యూట్రిషన్ కమిటీ మీటింగ్ నిర్వహించడం జరిగింది. ఈ కార్య క్రమాన్ని ఉద్దేశించి డాక్టర్ వి నరేష్ మాట్లాడుతూ గ్రామంలోని గర్భిణీ స్త్రీలు సరైన పోషకాహారం తీసుకుంటూ మందులు వాడాలన్నారు మరియు కాన్పులు గవర్నమెంట్ హాస్పిటల్ లో చేయించుకోవాలన్నారు. పిల్లలకు సక్రమంగా వ్యాధి నిరోధక టీకాలు వేయించాలన్నారు. గ్రామంలో ప్రతి ఒక్కరూ పరిసరాల పరిశుభ్రత పాటించాలన్నారు. ఇంటి పరిసరాల్లో చెత్తాచెదారం లేకుండా మరియు ప్లాస్టిక్ వ్యర్థాలు ,కొబ్బరి బోండాలు, పాత సీసాలు ,పాత గాబులు లేకుండా చూసుకోవాలన్నారు మురికినీటి నిల్వలు లేకుండా చూడాలన్నారు డెంగ్యూ మరియు సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలనీ సూచించారు.దోమలు కుట్టకుండా పుట్టకుండా చూసుకోవాలన్నారు. పోషకాహారం విషయంలో ప్రతి ఒక్కరూ శ్రద్ధ పెట్టాలన్నారు. సమతుల ఆహారం తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ట్రైనీ డాక్టర్ అక్షయ హెల్త్ అసిస్టెంట్ శ్రీనివాస్, సెక్రెటరీ రమ్య ఏఎన్ఎం విజయ, ఫీల్డ్ అసిస్టెంట్ ఆశ కార్యకర్తలు భవాని గర్భిణీ స్త్రీలు ,పిల్ల తల్లులు ,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# అక్షర సంకల్పానికి తూట్లు !



సంపాదకీయం

ప్రతి ఆవాసంలోనూ స్కూలు పెట్టి పిల్లలకు విద్యను చేరువ చేయాలన్న సంకల్పంతో ఏర్పాటు చేసిన ఏకోపాధ్యా పాఠశాలలు కనుమరుగు అయ్యాయి. ప్రభుత్వ పాఠశాలలను ఓ క్రమపద్ధతిలో ప్రైవేట్ పాఠశాలలు మింగేశాయి. దీంతో మారుమూల గ్రామాల ప్రజలకు ప్రైవేట్ స్కూళ్లు దిక్కయ్యాయి. వారు మెల్లగా గ్రామాలకు బస్సులను పెట్టి, మండల కేంద్రాల్లో స్కూళ్లు పెట్టి, అందమైన బొమ్మలు చూపి ముగ్గులోకి దించుతూ వచ్చారు. ఇలాగత దశాబ్దకాలంగా ప్రైవేట్ స్కూళ్ల విజృంభణతో ప్రభుత్వ పాఠశాలలు కనుమరుగు అయ్యాయి. ఉమ్మడి ఎపిలో ఇలా అనేక స్కూళ్లు మూతపడ్డాయి. రాష్ట్ర విభజన తరవాత కూడా పాలకులు ఇదే ధోరణి అవలంబించడంతో అనేక పాఠశాలలు మూతపడ్డాయి. డిఎస్సీల గొడవ, జీతాల గొడవ లాంటివి లేకుండా చేసే కుట్రలో భాగంగా అనేక స్కూళ్లను మూసేశారు. ఘనత వహించిన తెలంగాణలో కెసిఆర్ సర్కార్ ఈ విషయంలో వడివడిగా అడుగులు వేసింది. అందుకే విద్యారంగంలో తీసుకున్న చర్యలు క్షేత్రస్థాయిలో ఎలాంటి ప్రభావం చూపలేదు. పేదలకు విద్య అందించాలన్న ఆలోచన లేకుండా ప్రభుత్వాలు నిర్ణయాలు తీసుకున్నాయి. ఇంగ్లీష్ మీడియం ఆశ చూపి స్కూళ్ల విలీనంతో చిన్నపిల్లలు తమ సమీప స్కూళ్లకు వెళ్లే అవకాశం కోల్పోయేలా చేసిన ఘనతను నాటి సిఎం జగన్ సాధించారు. ఒకప్పుడు విద్యను గ్రామస్థాయికి తీసుకుని వెళ్లాలన్న సంకల్పంతో ఏకోపాధ్యాయ పాఠశాలలను ప్రారంభించారు. చిన్న గ్రామానికి కూడా స్కూలు ఉండాలన్న సంకల్పం వచ్చింది. అక్కడ ఒక్కరే టీచర్‌ను నియమించి నడిపించారు. దీంతో అనేక గ్రామాల్లో ఏకోపాధ్యాయ స్కూళ్లు ఏర్పడ్డాయి. తల్లిదండ్రులు తమపిల్లలను ఉన్న ఊర్లోని స్కూలుకు పంపడం వల్ల అక్షరజ్ఞానం వచ్చింది. ఇది అక్షరాస్యతకు తోడ్పడింది. అక్షరాస్యతను పెంచే క్రమంలో ఇదో విప్లవాత్మక చర్యగా చూడాలి. ఈ లక్ష్యం దెబ్బతినకుండా ప్రభుత్వాలు మరింత పకడ్బందీగా విద్యావ్యవస్థను అమలు చేయాల్సింది పోయి వాటిని మూతేశారు. ప్రభుత్వాలు జీతాల భారం తగ్గించుకునే క్రమంలో స్కూళ్ల విలీనం చర్యలకు పూనుకున్నాయి. దీనివల్ల సామాన్యులకు ప్రభుత్వ విద్య దూరం అయ్యింది. ఇది కూడా కార్పోరేట్ కుట్రలో భాగమే అని చెప్పాలి. వారు వెనకవుండి ఆడించిన కారణంగానే ప్రభుత్వాలు ఈ చర్యలకు దిగాయి. ఈ సమస్యను అర్థం చేసుకోకుండా ప్రాథమిక పాఠశాలలను.. ప్రాథమి కోన్నత, ఉన్నత విద్యాపాఠశాలల్లో విలీనం చేసారు. గతంలో పాలించిన జగన్ నాయకత్వంలోని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం పై విద్యార్థులు, తల్లిదండ్రులు తీవ్ర నిరసన వ్యక్తం అయ్యింది. మా పాఠశాలను వేరే పాఠశాలలో విలీనం చేయవద్దంటూ విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఆందోళన చేశారు. నిజానికి ప్రతి గ్రామానికి పాఠశాల ఉండాలన్న సంకల్పం దెబ్బతనికుండా చూడాల్సిన ప్రభుత్వం విలీనం పేరుతో ఇలా చేయడంతో సామాన్యులకు విద్యను దూరం చేశారు. అలాగే ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ఇదే తంతు కొనసాగింది. ఇలా వందలాది పాఠశాలలను మూసివేశారు. ఇదంతా కుట్రపూరితంగా జరిగిన కార్యక్రమంగా గుర్తించాలి. దీంతో ప్రైవేట్ విద్యా సంస్థలు తమ విస్తరణకు అవకాశంగా తీసుకున్నాయి. గ్రామాలకు బస్సులను నడుపుతూ, మండల కేంద్రాల్లో స్కూళ్లను పెడుతూ, వాటిని పెంచుకుంటూ వచ్చారు. దీంతో విధిలేక తల్లిదండ్రులు ఇంటిముందుకు వచ్చే బస్సులో తమ పిల్లలను ప్రైవేట్ స్కూళ్లకు పంపుతున్నారు. దీంతో వారిపై ఆర్థికభారం పడుతోంది. అనివార్యంగా ఇప్పుడు గ్రామాల్లో ప్రజలు తమ పిల్లను ప్రైవేట్ స్కూల్లకు బలిచేస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లీష్ మీడియం పెట్టాలన్న సంకల్పం మంచిదే అయినా గ్రామాలకు పాఠశాలలను దూరం చేయడం మాత్రం సరికాదు. ప్రాథమిక పాఠశాలలను విలీనం చేయడం ద్వారా తమ పిల్లలు బడులకు దూరమవుతారంటూ తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్న తీరు ప్రభుత్వం వెంటనే గుర్తించి దిద్దుబాటు చర్యలు తీసుకోవాలి. సంస్కరణల పేరుతో పాఠశాలలను మూసివేస్తామంటే ఎలాగని గతంలోనే ఎపి హైకోర్టు నిలదీసింది. జాతీయ విద్యావిధానమంటూ విద్యాహక్కు చట్టానికి విరుద్ధంగా పాఠశాలల విలీనం, ఉపాధ్యాయుల హేతుబద్ధీకరణ ఎలా చేపడతారని రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించింది. విద్యాహక్కు చట్టం మేరకు విద్యార్థులు, ఉపాధ్యాయుల నిష్పత్తిని పాటిస్తున్నట్లు కనిపించడం లేదని కూడా హైకోర్టు అభిప్రాయ పడింది. ప్రాథమిక విద్య మాతృభాషలోనే ఉండాలని విద్యా హక్కు చట్టం చెబుతోంది. సర్కారు చర్యలు విద్యా వ్యవస్థను బలపరిచేలా ఉండాలే కానీ నిర్వీర్యం చేసేలా ఉండకూడదని పాలకులుగుర్తించడం లేదు. నూతన విద్యా విధానం అమలు పేరుతో పాఠశాల విద్య దెబ్బతినకుండా, పిల్లలకు పాఠశాలలు దూరం కాకుండా చూసుకోవాలి. పాఠశాలల విలీనం, ఉపాధ్యాయుల హేతుబద్ధీకరణ ద్వారా స్కూళ్ల సంఖ్యను తగ్గించే ప్రయత్నం చేయరాదు. స్కూళ్లను పెంచి, సౌకర్యాలు కల్పించి, టీచర్లను పెంచడం ద్వారా మరింత పటిష్టంగా ప్రభుత్వ విద్య అమలయ్యేలా చూడాలి. ప్రభుత్వ అనాలోచిత చర్య కారణంగా చిన్నారులు, బాలికలు చదువుకు దూరమయ్యే ప్రమాదం ఉంది. విద్యారంగం అన్నది ఏ రాష్ట్రానికైనా ప్రాధాన్యరంగం కావాలి. ఏకోపాధ్యా స్కూళ్లను మరింతగా మెరుగు పరచి ఇద్దరు ఉపాధ్యాయులను నియమించాలి. దీంతో నిరుద్యోగ సమస్యా తీరవచ్చు. ఆర్థికంగా భారమైనా విద్యాయరంగానికి కేటాయింపులు పెంచి అనుత్పాదక రంగాలకు, ఉచితపథకాలకు కోతలు పెట్టాలి. అప్పుడే విద్యారంగం పటిష్టం కావడంతో పాటు.. అక్షరాస్యతా ఉద్యమం ముందు సాగగలదు.

# వ్యవసాయ విధానంలో లోపం

**సమగ్ర సాంకేతికతకు దూరం**

**అనుబంధరంగాలకు దక్కని ప్రోత్సాహం**



కేంద్రం మద్దతు ధరలు ప్రకటించి..రైతుకు అండగా ఉన్నామని చెప్పడం...అయినా రైతుల పరిస్థితి మారడం లేదు. ఇటీవలే మద్దతు ధరలను కేంద్రం సవరించింది. వరి మొదలుకుని పలు పంటలకు మద్దతు ధరలను పెంచింది. అయితే వ్యవసాయ ముఖచిత్రం మారినా...ఆర్థికంగా రైతులు, దానిని నమ్ముకున్న ఇతర పనివాళ్లు బాగు పడడం లేదు. ఇకపోతే విదేశాల నుంచి నూనెల దిగుమతి వేరుశనగ రైతులకు శరాఘాతంగా మారింది. నూనెల ధరలు మండుతున్నా నూనెగింజల ఉత్పత్తిని ప్రోత్సహించడం లేదు. పంటల విధానంలో శాస్త్రీయ దృక్పథం లోపించడం, సేంద్రియ ఎరువుల బదులు రసాయన ఎరువులు వాడడం వల్ల భూసారం తగ్గుతోంది. ఆధునిక ఆర్థిక వ్యవస్థలో రైతుల సమస్యలు మరింత జటిలం అవుతున్నాయే తప్ప పరిష్కారం కావడం లేదు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలకు స్పష్టమైన వ్యవసాయిక విధానం లేకపోవడం రైతుల పాలిట శాపంగా మారిపోయింది. వ్యవసాయ ఉత్పత్తులు పెరుగుతన్నా రైతుల ఆర్థిక వ్యవస్థ మాత్రం బాగుపడడం లేదు. అవసరం ఉన్నా..లేకున్నా ఇబ్బడి ముబ్బడిగా ఆహారధాన్యాలను దిగుమతి చేసుకోవడం కూడా రైతులకు శాపంగా మారింది. కల్తీలు కూడా రైతును కాటేస్తున్నాయి. మన అసవరాలకు సరిపడా కందులు, మిరప, ఇతర పంటలను రైతులు చెమటోడ్చి పండించినా వాటిని కొనుగోలు చేయడం లేదు. అలాగే మన అసవరాలకు అనగుణంగా పంటల విధానం తీసుకుని రావాలి. పంటల విధానంలో మార్పులు రావాలని రైతులతో పాటు, శాస్త్రవేత్తలు, నిపుణులు కూడా కోరుకుంటున్నారు. నిజానికి కార్పోరేట్ లేదా ఇతర కంపెనీలకు మించిన ఆదాయాన్ని, ఉద్యోగ కల్పనను వ్యవసాయ రంగమే కల్పిస్తోంది. వ్యవసాయానికి పెద్దపీట వేసి వుంటే ఈ రంగం దేశ ఆర్థిక పురోగతిలో కీలకం కానుంది. అయినా ఈ విషయంలో ప్రభుత్వాలది నిర్లక్ష్య ధోరణి తప్ప మరోటి కాదు. నేటికీ పంటల విధానం, కొనుగోళ్ల విధానం సక్రమంగా అమలు కావడం లేదు. ధాన్యాగారాల్లో మగ్గుతున్న ధాన్యం దేశం దాటి పోవడం లేదు. వాటిని ఇతర దేశాలకు అమ్ముకునేలా విధానాలు అమలు కావడం లేదు. బహుళజాతి కంపెనీలకూ ఎర్ర తివాచీలు పరుస్తున్న ప్రభుత్వాలు రైతులను అనుత్పాదక రంగాలుగా చూస్తున్న తీరు దారుణం కాక మరొటి కాదు. అనేక కంపెనీలకు ఇస్తున్న రాయితీల మాదిరి వ్యవసాయానికి కూడా రాయితీలు ఇచ్చి పంటల ఉత్పత్తిని సవాల్‌గా తీసుకుంటే దేశంలోని సగం దరిద్రం పోతుంది. ఈ క్రమంలో సేంద్రియ వ్యవసాయానికి చేయూతను ఇస్తే అంతర్జాతీయంగా మన పంటలకు డిమాండ్ కూడా పెరుగుతుంది. అలాగే దేశంలో ఉన్న వ్యవసాయ భూముల్లో ఎక్కడెక్కడ ఏ పంట పండుతుందో తెలుసుకుని.. అందుకు అనుగుణంగా పంటల విధానం తీసుకుని రావాలి. ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు పెట్టి యువతను ప్రోత్సహించడం ద్వారా నిరుద్యోగ సమస్యకు చెక్ పెట్టవచ్చు. కానీ అలా జరగడం లేదు. సస్యవిప్లవానికి నాంది పలికేలా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలకు పూనుకోవాల్సిన తరుణంలో వారి జీవితాలతో చెలగాటమాడుతున్నారు. దేశీయంగా వ్యవసాయ పురోభివృద్ధికి పాటుపడడం లేదని వ్యవసాయరంగ నిపుణులు అభిప్రాయ పడుతున్నారు. అలా చేయడం వల్ల వ్యవసాయ రంగం అభివృద్ధి ఉత్పాదక రంగంగా మారగలదని అన్నారు. ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు పెంచితే మంచిది. తెలంగాణలో పండే జొన్న, మక్కజొన్న,సజ్జ పంటలకు సరైన ధరలు రావడం లేదు. రైతులను ఆదుకున్నామని చెబుతున్న ప్రభుత్వాలు..క్షేత్రస్థాయిలో రైతులు ధాన్యం కొనాటంలూ ఆందోళన చేస్తున్నా పట్టించుకోని దౌర్భాగ్యం నేటికీ కనిపిస్తోంది. రైతుల గురించి మాట్లాడుతున్న పాలకులు ధాన్యం కొనుగోళ్లలో వస్తున్న ఆందోళనలను పట్టించుకోవడం లేదు. ముందుగా వానాకాలం ... తరవాత యాసంగిలో ఏ ధాన్యం వేయాలో మండలాల వారీగా నిర్ణయించి.. రైతులకు సూచనలు చేయాలి. అవసరమైతే వారినిచైతన్యం చేయాలి.కానీ అందుకు భిన్నంగా ప్రభుత్వాలు వ్యవసాయ విధానాలను కొనసాగిస్తున్నారు. నిజానికి ధాన్యం కొనుగోలు అన్నది ఒక పంటకు ముందే నిర్ణయించాలి. ఏ పంట వేయాలో ముందే చెప్పాలి. కానీ అదేమీ చేయకుండా రాష్ట్ర ప్రభుత్వం మీద కేంద్రం...కేంద్రంపై రాష్ట్ర ప్రభుత్వాలు దుమ్మెత్తి పోసుకోవడం సరికాదు. ధాన్యం కొనుగోళ్ల విషయంలో ఒకరి మీద ఒకరు నెపం నెట్టేసుకోవడం తప్ప ధాన్యం నిల్వలను కొనేందుకు నిర్దుష్ట ప్రణాళికతో ముందుకు రావడం లేదు.

# ఆటలతో పిల్లల పరిపూర్ణ వ్యక్తిత్వ వికాసం!

**(11 జూన్ "అంతర్జాతీయ ఆటల దినోత్సవం" సందర్భంగా..)**



ఆటలు పిల్లల జన్మ హక్కు. బాల్యం ఆటలకు నెలవు. ఆటల్లో ఆనందాన్ని పొందడం చిన్నారులకు ఇష్టమైన ఏకైక దినచర్య. పిల్లలు, పాఠశాల విద్యార్థినీవిద్యార్థులు, యువత తప్పక ఆటలకు కొంత సమయాన్ని కేటాయించాలి. ఆటలతో అనేక ప్రత్యక్ష ప్రయోజనాలు ఉన్నాయి. పిల్లల సర్వతోముఖాభివృద్ధికి, వ్యక్తిత్వ వికాసానికి ఆటలు దోహదపడతాయి. చిన్నారుల్లో సృజనశీలత పెంచడం, సామాజిక నైపుణ్యాలను వృద్ధి చేయడం, ప్రపంచ పోకడల గూర్చి అవగాహన పరుచుకోవడం ఆటలతో సుసాధ్యం అవుతుంది. ఆటల ద్వారా పిల్లలు తమ బావోద్వేగాలను వ్యక్తం చేయడం, నిలకడను అలవర్చుకోవడం, కొత్త విషయాలను నేర్చుకోవడం, అమిత సంతోషాలను పొందడం జరుగుతుంది. ఆటలకు ప్రాధాన్యం ఇవ్వడం ద్వారా పిల్లల్ని ఆల్‌రౌండర్లుగా తీర్చిదిద్దడంతో పాటు వారి ఉజ్వల భవితకు గట్టి పునాదులు వేయడం, ఆత్మవిశ్వాసంతో కూడిన బాధ్యతగల పౌరులుగా తయారు చేయడానికి తల్లిదండ్రులు, సంరక్షకులు, ఉపాధ్యాయులు, విద్యాలయ యాజమాన్యాలు తొలి ప్రాధాన్యం ఇవ్వాలి.

**అంతర్జాతీయ ఆటల దినోత్సవం:**

ఆటలు ఒక వినోదాన్ని అందించే వేదికలు మాత్రమే కాదని, అన్ని వర్గాల, వయస్సుల వారికి ఆటలు ఒక సార్వత్రిక భాషగా జాతీయతాభావం, సాంస్కృతిక వికాసం, సామాజిక-ఆర్థిక ప్రగతి ముడిపడి ఉంటాయి. పిల్లలకు ఆటల ప్రాధాన్యాన్ని గుర్తించిన ఐరాస చొరవతో ఆటల ప్రయోజనాలను తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు, సంరక్షకులు, విద్యాలయ యాజమాన్యాలు, ఉపాధ్యాయులు, పౌర సమాజానికి వివరించడానికి ప్రతి ఏట 11 జూన్ రోజున "అంతర్జాతీయ ఆటల దినోత్సవం (ఇంటర్నేషనల్ డే ఆఫ్ ప్లే)" పాటించడం ఆనవాయితీగా మారింది. 2025 అంతర్జాతీయ ఆటల దినం ఇతివృత్తంగా "ఆటలను ఎంచుకొండి – ప్రతి రోజు (చూజ్ టు ప్లే – ఎవ్రీడే)" అనబడే అంశాన్ని తీసుకొని ప్రచారం నిర్వహిస్తున్నారు. పిల్లలకు చేరువగా ఆటలు తీసుకురావడానికి ప్రభుత్వాలు, వ్యాపార సంస్థలు, పౌర సమాజం కూడా ప్రాధాన్యతాక్రమంలో చొరవ చూపాలి. ఆటల సంస్కృతిని కాపాడడం, ప్రోత్సహించడం, అధిక ప్రాధాన్యం ఇవ్వడం ద్వారా పిల్లల సర్వతోముఖాభివృద్ధి జరుగుతుందని తెలుసుకోవాలి.

**ఆటలతో బహుళ ప్రయోజనాలు:**

నేర్చుకోవడానికి ఓ శక్తివంతమైన వేదిక ఆటస్థలం మాత్రమే. ఆటలతో పిల్లల్లో మేధో, సామాజిక, భావోద్వేగ, ఆధ్యాత్మిక, మానసిక, శారీరక అభివృద్ధి జరుగుతుంది. ఆటల ద్వారా జట్టుతో కలిసి పని చేయడం (టీమ్ స్పిరిట్), క్రీడా స్ఫూర్తి పెంపొందించబడడం, నాయకత్వ లక్షణాలు పెరగడం, నిలకడను నేర్చుకోవడం, సామాజిక సవాళ్లను ఎదుర్కోవడం, ఓటమిని ఆకళింపు చేసుకోవడం, భయాన్ని జయించడం లాంటి ప్రయోజనాలు కలుగుతాయి. ఊహాశక్తి, సృజనశీలత, ఆవిష్కరణ ద్వారాలు తెరుచుకుంటాయి. ఆటల ద్వారా పాఠాలు సులభంగా అర్థం కావడం, సమగ్ర శ్రేయస్సు ఒనగూడడం, ఆశావహ దృక్పథం పెరగడం జరుగుతుంది. ఆటలు పిల్లల్లో మానసిక ఉత్సాహాన్ని, శారీరక దృఢత్వాన్ని కలిగిస్తాయి. ప్రపంచవ్యాప్తంగా కొనసాగుతున్న యుద్ధాలు, సంక్షోభాలు, విపత్తుల సమయంలో పిల్లల పరిస్థితులు దుర్భరంగా ఉంటాయి. ఇలాంటి సమయాల్లో పిల్లల్ని సంతోష పెట్టడానికి ఆటలు మాత్రమే సరైన సాధనాలుగా పని చేస్తాయి.

**ఆటల ప్రాధాన్యం తెలియని పెద్దలు :**

నేటి విద్యావిధానంలో ర్యాంకులు, మార్కులు, గ్రేడ్ల వరదల్లో తల్లిదండ్రులు కూడా కొట్టుకుపోతున్నారు. పిల్లలు ఆడు కావడానికి తల్లిదండ్రులు సరైన సమయం కూడా ఇవ్వడం లేదు. ప్రపంచ వ్యాప్తంగా 78 శాతం మంది పేరెంట్స్ ఆటలు అవసరమని భావించడంతో లేదని, 73 శాతం మంది పిల్లలు తమ తల్లితండ్రులు అనుమతించడం లేదని తెలపడం విచారకరం. పేదరికం, అవిద్య, సంక్షోభాలు, విపత్తులు, వివక్ష లాంటి అంశాలు పిల్లలను ఆటలకు దూరం చేస్తున్నాయి. ఆటల రూపంలో పాఠాలు నేర్పడం ఓ మహోన్నత బోధన పద్ధతి అని నేడు ప్లే స్కూల్స్ పేరుతో పాఠశాలలు వెలుస్తున్నాయి. ఆటల ఆధార బోధనలు పిల్లలకు సంతోషాలతో కూడిన చక్కటి, సులభమైన అవగాహనను కల్పిస్తున్నాయి. ఆటల ద్వారా పిల్లలకు ఓపిక, సహనం, సామాజిక సమ్మిళిత భావనలు, సంక్షోభాల నివారణ, శాంతి స్థాపన లాంటివి ఒనగూడుతాయి. పిల్లలు ఆడుకోకవం వారి కనీస మానవ హక్కు. అలాంటి ఆడుకునే హక్కును హననం చేస్తే పిల్లల ఉజ్వల భవితకు తీవ్ర విఘాతం కలుగుతుంది. పిల్లల జీవితంలో ఆటలు ఓ చక్కటి ప్రవర్తనకు మార్గం చూపుతాయి. ప్రపంచ పోకడలను ఆకళింపు చేసుకోవడం, విశ్వ రహస్యాలను ఆవిష్కరించుకోవడం, తమ లక్ష్యాలు ధైర్యంగా చేరుకోవడం, చక్కటి సంభాషణాచాతుర్యాన్ని అలవర్చుకోవడం, భావోద్వేగాలను నియంత్రించుకోవడం, పరిపూర్ణ వ్యక్తులుగా ఎదగడం లాంటి ప్రయోజనాలు కలిగిన ఆటలను ఆడడానికి పిల్లలను ప్రోత్సహిద్దాం, వయస్సును మరిచి పిల్లలుగా మారుతూ వారితో కలిసి ఆటలు ఆడదాం. ఆటలు ఆనందాన్ని పంచే దివ్య సాధనాలని, అమూల్యమైన సంతోషాలను బహుకరించే వేదికలు ఆటలు మాత్రమే అని తెలుసుకుందాం, పిల్లల ఉజ్వల భవిష్యత్తుకు ఆటలతో పునాదులు వేద్దాం.

– డా : బుర్ర మధుసూదన్‌రెడ్డి,
9949700037

# నిస్వార్ధ త్యాగజీవి రాంప్రసాద్ బిస్మిల్..

**నేడు రాంప్రసాద్ బిస్మిల్ జయంతి సందర్బంగా...**

రాంప్రసాద్ బిస్మిల్ గొప్ప స్వాతంత్ర్య సమరయోధుడు, ప్రతిభావంతులైన రచయిత. బిస్మిల్ భారతదేశాన్ని బ్రిటిష్ పాలన నుండి విముక్తి చేయడానికి తన జీవితాంతం త్యాగం చేశాడు. 1920 సంవత్సరంలో, అతను సచింద్ర నాథ్ సన్యాల్ మరియు జాదుగోపాల్ ముఖర్జీలతో కలిసి హిందుస్తాన్ రిపబ్లికన్ అసోసియేషన్‌ను స్థాపించాడు. 'చంద్రశేఖర్ ఆజాద్', 'భగత్ సింగ్', 'సచింద్ర నాథ్ బక్షి', 'అష్ఫాకుల్లా ఖాన్' మరియు 'జోగేష్చంద్ర ఛటర్జీ' వంటి గొప్ప విప్లవకారులు కూడా ఈ సంస్థలో పని చేసినవారే. రాంప్రసాద్ బిస్మిల్ జూన్ 11, 1897న ఉత్తరప్రదేశ్‌లోని షాజహాన్‌పూర్ జిల్లాలోని ఒక బ్రాహ్మణ కుటుంబంలో జన్మించాడు. బిస్మిల్ మొదట మోరెనాలోని రువార్-బార్బై గ్రామంలో నివసించేవాడు. అతని తండ్రి పేరు 'మురళిధర్', అతను షాజహాన్‌పూర్ మునిసిపాలిటీలో ఉద్యోగి. అతని తల్లి పేరు 'మూలమతి'. బిస్మిల్ అతని తల్లిదండ్రులకు రెండవ సంతానం. మొదట్లో అతనికి చదువుపై ఆసక్తి లేదు కానీ ఆటలపై ఎక్కువ ఆసక్తి ఉండేది.




భారతీయ జాతీయవాది, ఆర్య సమాజ ప్రచారకుడు భాయ్ పరమానంద్ మరణశిక్ష గురించి చదివిన తర్వాత అతనిలో మొదటిసారిగా దేశభక్తి భావన తలెత్తింది. బిస్మిల్ (హిందీలో రాంప్రసాద్ బిస్మిల్) పాఠశాల విద్య తర్వాత రాజకీయాల్లో చేరారు. కానీ కొంతకాలం తర్వాత ఆయన ఇతర సభ్యులు కాంగ్రెస్ పార్టీ యొక్క ఉదారవాద భావజాలంతో భ్రమపడ్డారు. దీని తరువాత, ఆయన పండిట్ జెందాలాల్ దీక్షిత్ మార్గదర్శకత్వంలో 'మాతృవేది' అనే విప్లవాత్మక సంస్థను స్థాపించారు. తన సంస్థకు నిధులు సేకరించే ఉద్దేశ్యంతో, ఆయన ఒక సంవత్సరంలో మూడు దోపిడిలు చేశారని, ఆయనకు పెద్దగా డబ్బు రాలేదని చెబుతారు. 1918లో ఆయన 'మైన్‌పురి కుట్ర' లో కూడా పాల్గొన్నారు, దీనిలో బిస్మిల్ మరియు పండిట్ జెందాలాల్ దీక్షిత్ ప్రభుత్వం నిషేధించిన పుస్తకాలను అమ్ముతూ దొరికి పోయారు. 1925లో జరిగిన కాకోరి రైలు కుట్ర, దాని కార్యకలాపాలు ప్రచారానికి నిధులు సేకరించడం లక్ష్యంగా హిందూస్తాన్ రిపబ్లికన్ అసోసియేషన్ స్థాపించబడింది. బ్రిటిష్ పాలన నుండి దేశాన్ని విముక్తి చేయడానికి ఆయుధాలు, డబ్బు చాలా అవసరమని హిందుస్తాన్ రిపబ్లిక్ అసోసియేషన్ సభ్యులు విశ్వసించారు. ఈ సమస్యను పరిష్కరించడానికి, వారు కాకోరి వద్ద ఒక రైలు నుండి ప్రభుత్వ ఖజానాను దోచుకోవాలని ప్లాన్ చేశారు. తరువాత ఆగస్టు 9, 1925న, షాజహాన్‌పూర్, లక్నో మధ్య ఉన్న డౌన్ రైలు దోపిడిలో బిస్మిల్, చంద్రశేఖర్ ఆజాద్ మరియు అష్ఫాకుల్లా ఖాన్‌లు పాల్గొన్నారు. కాకోరి రైలు కుట్ర గురించి బ్రిటిష్ ప్రభుత్వానికి తెలియగానే, బ్రిటిష్ ప్రభుత్వం రాంప్రసాద్ బిస్మిల్, అష్ఫాకుల్లా ఖాన్, రాజేంద్ర లాహిరి, ఠాకూర్ రోషన్ సింగ్‌తో పాటు అనేక మంది స్వాతంత్ర్య సమరయోధులను సభ్యులను అరెస్టు చేశారు. బ్రిటిష్ ప్రభుత్వం ప్రతి విప్లవకారుడిపై తీవ్రమైన ఆరోపణలు చేస్తూ కేసు నమోదు చేసి 18 నెలల పాటు విచారించి బిస్మిల్‌ను డిసెంబర్ 19, 1927న గోరఖ్‌పూర్ జైలులో ఉరితీశారు. బిస్మిల్ ఉరి తీయడానికి రెండు రోజుల ముందు జైలులోనే దాదాపు 200 పేజీల ఆత్మకథ రాశారు. డిసెంబర్ 19న, ఆయన ఉరి తీయడానికి ఒక రోజు ముందు, ఆయన తల్లి చివరిసారిగా కలిసింది. ఈ ఆత్మకథను 'బనారసి దాస్ చతుర్వేది' 1988 సంవత్సరంలో ప్రచురించారు.

– ఆళవందార్ వేణుమాధవ్, హైదరాబాద్,
8686051752

# విద్యారంగ సమస్యలపై నిర్లక్ష్యం..

## ఏటేటా పెరుగుతున్న సమస్యలు - కార్పొరేట్ స్కూళ్లకు మేలుచేసే చర్యలు



**హైదరాబాద్, జూన్ 10 :** పాఠశాల విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని, కార్పొరేట్ విద్యా సంస్థల్లో అధిక ఫీజులు వసూలు చేసే పాఠశాలలపై చర్యలు చేపట్టాలని విద్యార్థి సంఘాలు కోరుతున్నాయి. ఏటేటా బంద్‌లు, ఆందోళ నలు చేస్తూనే ఉన్నాయి. ప్రభుత్వం విద్యా సంస్థల్లో మౌలిక సదుపాయాలు కల్పించడంలో విఫలమైందని, ఎంఈవో పోస్టులను భర్తీ చేయడం విస్మరించిందని అంటున్నారు. పాఠ్య పుస్తకాలు, యూనిఫాంలు పంపిణీ చేయాలని, అభివృద్ధికి పాటుపడాలన్నారు. పాఠశాలల అధిక ఫీజుల దోపిడి అరికట్టాలన్నారు. విద్యార్థుల ఆరోగ్య పరిస్థితులు, ఉజ్వల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని పాఠశాల నిర్వాహణ వ్యవస్థను పూర్తి స్థాయిలో ప్రక్షాళన చేయాలని డిమాండ్ చేశారు. విద్యారంగాన్ని నిర్లక్ష్యం చేస్తున్న ప్రభుత్వం కార్పొరేట్, ప్రైవేటు విద్యాసంస్థలకు కొమ్ముకాసే రీతిలో వ్యవహరిస్తున్నదని మండిపడుతున్నాయి. ప్రభుత్వమే విద్యాసంస్థలను నిర్లక్ష్యం చేస్తున్నదని ఏబీవీపీ నేతలు ఆరోపించారు. విద్యాసంవత్సరం ప్రారంభమయ్యే నాటికి ప్రభుత్వ పాఠశాలల్లో పాఠ్యపుస్తకాల పంపిణీ జరగడం లేదన్నారు. విద్యార్థులకు యూనిఫాంల పంపిణీ జరగలేదన్నారు. ప్రభుత్వ పాఠశాలలోని సమస్యలు పరిష్కారానికి నోచుకోవడం లేదన్నారు. వసతుల లేమి సౌకర్యాల కరువుతో విద్యార్థులు సతమతమవుతున్న పట్టించుకునే వారే కరువయ్యారన్నారు. ఉపాధ్యాయుల కొరత నేటికి తీరలేదన్నారు. ప్రభుత్వం ఇకనైనా నిర్లక్ష్యపు ధోరణి విడనాడి ప్రభుత్వ పాఠశాలల్లో విద్యావ్యవస్థ మెరుగుదలకు తక్షణమే చర్యలు చేపట్టనున్నారు. లేని పక్షంలో తమ ఆందోళన తీవ్రతరం చేస్తామన్నారు. మరోవైపు పాఠశాలలు పునఃప్రారంభం కాబోతున్నాయి. 12న పాఠశాలలు తెరచుకోనున్నాయి. ఇప్పటికే ప్రైవేట్ పాఠశాలల తెరుచుకున్నాయి. ప్రైవేట్ విద్యా సంస్థలకు దీటుగా సర్కారు బడుల్లో మెరుగైన విద్యను అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని ఓ వైపు ప్రభుత్వం చెబుతోంది. మరో వైపు సర్కారు బడుల్లో సమస్యల పరిష్కారానికి పకడ్బందీ చర్యలు తీసుకోవడం లేదు. పాఠశాలలు తెరిచి మూడు వారాలు దాటినా పాఠ్య పుస్తకాలు, యూనిఫామ్‌లు పూర్తిస్థాయిలో విద్యార్థులకు అందడంలేదు. ఏటా ఇదే తంతు కొనసాగుతోంది. దీంతో బోధనకు ఆటంకం కలుగుతోంది. దీంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. గతంలో విద్యా సంవత్సరం ప్రారంభానికి ముందే పాఠ్య పుస్త కాలను సమకూర్చేవారు. పాఠశాలలు ప్రారంభం అయ్యాక హెచ్‌ఎంలు వాటిని తీసుకువెళ్లి విద్యార్థులకు అందించేవారు. కాగా ప్రస్తుతం పుస్తకాలు సగం వరకే రావడంతో వచ్చిన వాటిని అయా పాఠశాలలకు పంపిణీ చేస్తున్నారు. ఇవి కాక టాయ్‌లెట్‌లు మంచినీరు, కాంపౌండ్ వాల్ నిర్మాణాల వంటి సమస్యలు ఉండనే ఉన్నాయి. వీటిని గ్రామాల వారీగా గుర్తించ పరిష్కరించాల్సి ఉంది. అప్పుడే పాఠశాలలు బలోపేతం అవుతాయ.

# ఉత్తర తెలంగాణ "భీష్మ పితామహుడు"

(91ఏండ్ల డాక్టర్ వి.భూంరెడ్డి 9 జూన్ 2025 సాయంత్రం కరీంనగర్‌లో తుది శ్వాస విడిచిన సందర్భంగా అక్షర నివాళి)

ఉత్తర తెలంగాణలో తొలితరం వైద్య నిపుణులు అయిన డా:భూంరెడ్డి అంటే తెలియని వారుండరు అంటే అతిశయోక్తి కాదు. కరీంనగర్ కేంద్రంగా చేసుకొని తొలితరం సివిల్ సర్జన్‌గా ఆయన చేసిన అపారమైన వైద్య సేవలు అనన్యసా మాన్యం, అభినందనీయం. వైద్యరంగంలో ఉత్తర తెలంగాణ "భీష్మ పితామహుడి"గా పేరొందిన "డా: భూంరెడ్డి దవాఖానా" అంటేనే రోగులకు ఒక నమ్మకం, ప్రాణం మీద ఓ భరోసా. గ్రామీణ మధ్య తరగతి వ్యవసాయ కుటుంబం నుంచి ఎదిగిన డా: భూంరెడ్డి జీవన ప్రస్థానం మనందరికీ, ముఖ్యంగా నేటి వైద్యులకు దారి దీపంగా నిలుస్తుంది.

**జంగంపల్లి నుంచి ఢిల్లీ వరకు విద్యా ప్రస్థానం:**

వి.లక్ష్మి దేవి- కిష్టారెడ్డి దంపతులకు 9 జూలై 1936న నిజామాబాదు జిల్లా, కామారెడ్డి సమీప జంగంపల్లి గ్రామంలో జన్మించిన భూంరెడ్డి పాఠశాల విద్యను జంగంపల్లి, దోమకొండ, కామారెడ్డిల్లో పూర్తిచేసి, 1953-55లో హైదరాబాదు నిజాం కళాశాలలో పియూసి (ఇంటర్) పూర్తి చేశారు. తర్వాత ఉస్మానియా మెడికల్ కళాశాలలో 1955-60 మధ్య ఎంబిబిఎస్ పూర్తి చేశారు. అనంతరం ప్రతిష్టాత్మక "ఆల్‌ఇండియా ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజికల్ సైన్సెస్ లేదా ఏయిమ్స్", ఢిల్లీలో ఎంఎస్ జనరల్ సర్జరీని 1963లో ప్రథమ స్థానంలో పూర్తి చేసి, నాటి "దేశ ప్రథమ ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ" చేతుల మీదుగా "గోల్డ్ మెడల్" సగర్వంగా అందుకున్న అత్యున్నత వైద్య నిపుణులు మన ప్రియతమ తెలంగాణ ముద్దు బిడ్డ డా: భూంరెడ్డి. అంతే కాకుండా నెహ్రూకు అనారోగ్యం కలిగినపుడు వైద్యం కూడా చేసిన ఘనుడు మన డా: భూంరెడ్డి. ఏయిమ్స్‌లో జనరల్ సర్జరీ పూర్తిచేసిన తర్వాత అమెరికన్లు తమ దేశం రావాలని వేడుకున్నప్పటికీ తన ప్రాంత ప్రజలకు వైద్య సేవలు అందించాలనే ఏకైక లక్ష్యంతో తెలంగాణలో స్థిరపడిన దేశ భక్తుడు మన డా: భూంరెడ్డి.

**ఉద్యోగ, వైద్య వృత్తి పర్వం:**

1963-64లో ఢిల్లీ ఏయిమ్స్‌లో రిజిస్ట్రార్‌గా విధులు నిర్వహించిన డా: భూంరెడ్డి అనంతరం ఉస్మానియా మెడికల్ కాలేజీ, హైదరాబాదులో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పని చేసారు. అక్టోబర్ 1964 నుంచి 1969 వరకు వరంగల్ కాకతీయ మెడికల్ కళాశాలలో రిజిస్ట్రార్‌గా, వరంగల్ ఎంజీఎం ఆసుపత్రిలో అసిస్టెంట్ ప్రొఫెసర్ ఆఫ్ సర్జరీగా అటు బోధనలో, ఇటు వైద్య చికిత్సల్లో విస్తృత అసమాన్య సేవలు అందించారు. 1969 నుంచి 1976వరకు కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రిలో వివిధ స్థాయిల్లో విశేష వైద్య సేవలను అందించారు. తర్వాత కరీంనగర్ పట్టణంలో "డా: భూంరెడ్డి దవాఖానా" ప్రారంభించి ఐదు దశాబ్దాలుగా శస్త్ర చికిత్స నిపుణుడిగా అవిశ్రాంత సేవలు అందించారు. పేదల పక్షపాతిగా, నమ్మకమైన ప్రజా వైద్యులుగా ఉత్తర తెలంగాణ ప్రజలకు ఎనలేని సేవలను అందించిన డా: భూంరెడ్డి నిరాడంబరత మనందరికీ ఆదర్శం.

**బహుముఖ ప్రజ్ఞాశాలి ప్రియతమ డా: భూంరెడ్డి**

నాటి తొలి తరం జనరల్ సర్జన్‌గా వైద్యరంగంలో అపారమైన సేవలను అందించిన డా: భూం రెడ్డి ఉత్తర తెలంగాణ పౌర సమాజానికి ఎనలేని సేవలను అందించారు. ఐఎంఏ రాష్ట్ర అధ్యక్షుడిగా, జాతీయ కార్యవర్గ సభ్యుడిగా, ఐఎంఏ కరీంనగర్ శాఖకు జీవితకాల గౌరవ సలహాదారుగా నేటి వైద్యులకు, ఆసుపత్రులకు చక్కటి మార్గనిర్దేశనం చేస్తూ వచ్చిన డా: భూంరెడ్డి వ్యక్తిత్వం మహోన్నతం, ప్రవర్తన ప్రశంసనీయం. ఆయన సరళ జీవన విధానం, రోగుల పట్ల చూపే ప్రేమ, సమాజంతో ఎనలేని పౌర సంబంధాలు ఆయన వ్యక్తిత్వాన్ని మరింత ఇనుమడింపజేశాయి. కరీంనగర్‌లో చలిమెడ ఆనందరావు మెడికల్ కళాశాల, రేకుర్తి లయన్స్ కంటి ఆసుపత్రి, కరీంనగర్ ఐఎంఏ భవన నిర్మాణం, శుశ్రూత క్యాన్సర్ ఆసుపత్రి లాంటి ముఖ్య ఆసుపత్రుల స్థాపనలో ప్రధాన భూమికను నిర్వహించారు. ముఖ్యంగా ఆర్‌బివిఆర్‌ఆర్ రెడ్డి సంక్షేమ సంఘం కరీంనగర్ వ్యవస్థాపక అధ్యక్షుడిగా ఆయన చూపిన చొరవ, చేసిన కృషి హర్షదాయకం.

**వైద్యోనారాయనోహరి..**

డా: భూంరెడ్డి అతి సాధారణంగా కనిపించే అపర మేధావి. ఎన్నడూ నేలవిడిచి సాగు చేయని మహా మనిషి. మానవీయతకు చిరునామా, మనుషుల్లో దేవుడు, వైద్యోనారాయనోహరి. సరోజినీ దేవిని వివాహమాడిన డా:వి.భూంరెడ్డి పుత్రుడు ప్రముఖ వైద్యులు డా: వి.సూర్యనారాయణ రెడ్డి, ముగ్గురు యోగ్యులైన కుమార్తెలు ఉన్నారు. డా: వి.భూంరెడ్డి కుటుంబంలో పలువురు వైద్య నిపుణులు ఉండడం, వారు ప్రజా సేవలో పునీతులు కావడం ఉత్తర తెలంగాణ ప్రజలు చేసుకున్న పుణ్యంగా భావిస్తారు. డా:భూంరెడ్డి విస్తృత పౌర సం బంధాలను కలిగి ఉండడం, ఆయన వైద్య చికిత్సలతో బయటపడిన రోగులు/కుటుంబాలు బోరున విలపించడం, అందరినీ ఆత్మీయంగా పలకరించడం అనుభవించిన వారందరూ నేడు అశ్రునయనాలతో ఆయనకు తుది వీడ్కోలు పలకడం జరుగుతోంది. "డా: భూం రెడ్డి అమర్ రహే" అంటూ కన్నీటి నివాళులు అర్పిద్దాం.

# 11 ఏళ్లలో అవినీతి రహిత సమర్ధ పాలన

- అనేక సంక్షేమ కార్యక్రమాలకు శ్రీకారం
- ప్రపంచ దేశాలు భారత్‌వైపు చూసేలా చేసిన మోడీ
- 11 ఏళ్ల అభివృద్ధి కార్యక్రమాలపై పుస్తకం విడుదల
- కార్యక్రమంలో మాట్లాడిన కేంద్రమంత్రి కిషన్ రెడ్డి






**విజయవాడ, జూన్10(నినాదం న్యూస్):** మోదీ నాయకత్వంలో.. ఈ 11సంవత్సరాలలో దేశంలోని అన్ని రంగాలు అభివృద్ధి పథంలో ముందుకి దూసుకెళుతున్నాయని భారత ప్రధాని నరేంద్ర మోదీపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ప్రశంసల జల్లులు కురిపించారు. దేశ ప్రజల కోసం ఆయన అనేక సంక్షేమ కార్యక్రమాలు అందించారని అన్నారు. విజయవాడ పర్యటనకు వచ్చిన కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి దేశంలో బీజేపీ ప్రభుత్వం సాధించిన విజయాలను మాట్లాడుతూ.. గత 11 సంవత్సరాల్లో భారతదేశం అనేక రంగాల్లో అసాధారణ పురోగతి సాధించిందని స్పష్టం చేశారు.' ఒక్క రూపాయి అవినీతి జరిగిందని ఏ రాజకీయ పార్టీ కూడా ఆరోపణలు చేయలేదని, నీతి నిజాయితీతో ఒక సమర్థవంతమైన నాయకత్వంతో మోదీ పాలన కొనసాగుతోందన్నారు.. ప్రపంచ దేశాలు సైతం భారత దేశం వైపు చూసేలా మోదీ పాలన సాగుతోంది. అన్ని సామాజిక వర్గాల వారికి పెద్దపీట వేసి పాలన చేస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపట్టిన అనేక పథకాలు క్షేత్ర స్థాయిలో అమలు జరిగేలా ప్రణాళికలు ఉంటున్నాయి. కరోనా సమయంలో పేద ప్రజలు ఎవరు ఆకలితో ఉండకూడదనే ఉద్దేశంతో రేషన్ అందించారు. 4 కోట్ల ప్రజలకి ఇళ్లు కట్టించారు. మౌలికంగా అనేక మార్పులు తీసుకొచ్చారని అన్నారు. అలాగే మోడీ ప్రభుత్వం 11 ఏళ్ల అభివృద్ధి కార్యక్రమాలపై పుస్తకాన్ని విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయనతో పాటు ఆంధ్రప్రదేశ్ బీజేపీ అధ్యక్షురాలు పురంధేశ్వరి ఇంకా బీజేపీ నేతలు దేశ అభివృద్ధికి మోడీ పాలన ఎంత కీలకమైందో వివరించారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. గత 11 ఏళ్లలో మోడీ ప్రభుత్వం మీద ఒక్క అవినీతి ఆరోపణ కూడా రాలేదని, ఇది దేశ ప్రజల నమ్మకానికి నిదర్శనమన్నారు. పేద, అణగారిన వర్గాలకు పెద్దపీట వేసేలా మోడీ పాలన ఉందని అన్నారు. రైతులు, యువత, మహిళలు ఈ నాలుగు ప్రధాన విభాగాల అభివృద్ధి కోసమే ప్రతి కార్యక్రమం రూపకల్పన చేశారని అన్నారు. భారతదేశం నాల్గవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదిగిందని, ఇటీవలే 4 ట్రిలియన్ డాలర్స్ ఎకానమీగా మారిందని కిషన్ రెడ్డి తెలిపారు. పన్నుల వ్యవస్థలో సమగ్ర మార్పులు చేసి, జీఎస్టీ ద్వారా 'వన్ నేషన్ వన్ ట్యాక్స్' లక్ష్యాన్ని సాధించామని తెలిపారు. 2014లో 6.91 కోట్ల పన్నులు కట్టే వారు ఉండగా, ఇప్పుడు 15.66 కోట్లకు పెరిగిందని వివరించారు. అలాగే మోడీ ప్రభుత్వం రైతుల కోసం పలు కీలక నిర్ణయాలు తీసుకుందని తెలుపుతూ.. వ్యవసాయ బడ్జెట్ 25,633 కోట్ల నుంచి 1.33 లక్షల కోట్లకు పెరిగిందని, 82 శాతం వరకు గిట్టుబాటు ధరలు పెరిగినట్లు వెల్లడించారు. 11 కోట్ల మంది రైతులకు కిసాన్ సమ్మాన్ నిధి ద్వారా ఏటా నేరుగా రైతు అకౌంట్ లోకి నగదు అందిస్తామని అన్నారు. అలాగే ఉగ్రవాదం విషయంలో జీరో టాలరెన్స్ పాలసీ అనుసరిస్తున్నామని చెప్పారు. పఠాన్ కోట్ సర్జికల్ స్ట్రయిక్ పహల్గావ్ దాడి, ఆపరేషన్ సింధూర్ వంటి చర్యలు భారత్ శక్తిని చాటిచెప్పినట్టు- పేర్కొన్నారు. బ్రహ్మోస్, బ్రహ్మాస్త్రం వంటి సామర్థ్యాలు దేశ రక్షణను మరింత బలంగా తీర్చిదిద్దాయని అన్నారు. మరోవైపు దేశంలో అమృత్ భారత్ పథకం కింద 1300 రైల్వే స్టేషన్లను అభివృద్ధి చేస్తుండగా.. 1.46 లక్షల కి.మీ. జాతీయ రహదారులు, 7.7 లక్షల కిమీ గ్రామీణ రహదారులు నిర్మించామని చెప్పారు. రైల్వే బడ్జెట్ 29,056 కోట్ల నుంచి 2.42 లక్షల కోట్లకు పెరిగిందని, 136 వందే భారత్ రైళ్లు ప్రారంభించామని వివరించారు. ఇక ఉడాన్ స్కీం ద్వారా సామాన్యులకూ విమానయానాన్ని అందుబాటులోకి తెచ్చామని, 2014లో 71 విమానాశ్రయాలు ఉండగా.. ఇప్పుడు 159కి పెరిగినట్లు తెలిపారు. దేశవ్యాప్తంగా 26 ఆఒఒఃఈూ ఆసుపత్రులు ఇప్పటికే పనిచేస్తుండగా, మరో 15 నిర్మాణంలో ఉన్నాయని వివరించారు. బేటీ- బచావో - బేటీ- పఢావో, దీన్ దయాళ్ ఉపాధ్యాయ విద్యుత్ యోజన, ఆర్టికల్ 370 రద్దు, 140 శాటిలైట్‌ల ప్రయోగం, చంద్రుడి దక్షిణ ధృవాన్ని చేరటం వంటి చర్యలు మోడీ ప్రభుత్వం సామాజికంగా, శాస్త్రీయంగా దేశాన్ని ముందుకు నడిపించిందని అన్నారు. ఇక తెలంగాణ రాష్ట్రం గురించి మాట్లాడుతూ.. 2014లో లాభాల్లో ఉన్న రాష్ట్రం, మోడీ విధానాలను పాటించకపోవడంతో ఇప్పటికి 10 లక్షల కోట్ల అప్పుల్లో కూరుకుపోయిందని కిషన్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్డీఏ కూటమికి ప్రజలు మంచి విజయాన్ని అందించారని బీజేపీ ఆంధ్రప్రదేశ్ అధ్యక్షురాలు, రాజమండ్రి ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి వ్యాఖ్యానించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ భారతదేశానికి సుపరిపాలన, ధృడమైన నాయకత్వంతో మంచి పాలన అందిస్తున్నారని ఉద్ఘాటించారు. వికసిత్ భారత్ కేవలం అభివృద్ధి చెందిన భారత దేశమే కాదు ప్రతి సామాజికవర్గం ఎదుగుదల సాధించాలని ప్రధానమంత్రి నరేంద్రమోదీ కోరుకుంటున్నారని వ్యాఖ్యానించారు.

మోదీ నాయకత్వంలో దేశాన్ని పాలించగల సత్తా ఉందని ప్రజలు భావించి బీజేపీకి భారీ విజయాన్ని అందించారని చెప్పారు. సబ్ కా వికాస్, సబ్ కా ప్రయాస్, సబ్ కా విశ్వాస్‌తో అన్ని లక్ష్యాలని ఛేదించాలనే ఉద్దేశంతో మోదీ పాలన కొనసాగిస్తున్నారని వివరించారు. దేశంలో అవినీతి రహిత పాలన ఉండాలని ప్రజలు భావించి బీజేపీని గెలిపిస్తున్నారని చెప్పుకొచ్చారు పురందేశ్వరి. ఆంధ్రరాష్ట్రంలో గత జగన్ ప్రభుత్వం రాక్షస పాలనతో ప్రజలని ఇబ్బందులకి గురి చేశారని పురందేశ్వరి మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం ఏపీలో అధికారంలోకి వచ్చాక అభివృద్ధి దిశలో పాలన కొనసాగుతోందని అన్నారు. పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణంలో కేంద్ర ప్రభుత్వ సహాయ సహకారాలు అందించటం అలాగే రాజధాని నిర్మాణం కోసం నిధులు కేటాయించారని పురందేశ్వరి పేర్కొన్నారు.

## కొమ్మినేనికి బిగ్ షాక్

- 14 రోజుల రిమాండ్ విధించిన కోర్టు



**గుంటూరు, జూన్10(నినాదం న్యూస్):** అమరావతి మహిళలపై అసభ్యకర వ్యాఖ్యలు చేసిన కేసులో సాక్షి ఛానల్ యాంకర్ కొమ్మినేని శ్రీనివాస్‌కు బిగ్ షాక్ తగిలింది. కొమ్మినేనికి రిమాండ్ విధిస్తూ మంగళగిరి కోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. మంగళవారం ఉదయం కొమ్మినేనిని పోలీసులు మంగళగిరి కోర్టులో హాజరుపర్చగా.. వాదనలు జరిగాయి. అనంతరం ఆయనకు కోర్టు 14 రోజుల పాటు రిమాండ్ విధించింది. దీంతో కొమ్మినేని శ్రీనివాస్‌ను గుంటూరు జిల్లా జైలుకు పోలీసులు తరలించారు.అసభ్యకర వ్యాఖ్యలు చేసిన కేసులో కొమ్మినేని శ్రీనివాస్ రావును ఉదయం గుంటూరు జీజీహెచ్‌లో శ్రీనివాస్‌కు వైద్య పరీక్షలు నిర్వహించారు. వైద్య పరీక్షలు ముగిసిన తరువాత భారీ బందోబస్తు నడుమ కొమ్మినేని మంగళగిరి కోర్టుకు తరలించారు. ఏపీ రాజధానిపై, రాజధాని మహిళలపై అసభ్యకర వ్యాఖ్యలు చేస్తూ సాక్షి ఛానల్‌లో జరిగిన డిబేట్‌పై రాష్ట్ర వ్యాప్తంగా మహిళలు నిరసనలు, ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే రాష్ట్రంలోని పలు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదులు నమోదు అయ్యాయి. ఈ క్రమంలో తుళ్లూరు పోలీస్‌స్టేషన్‌లో రాజధాని ప్రాంతం మహిళగా ఉన్న తెలుగుదేశం పార్టీ దళిత నాయకురాలు కొమ్మంపాటి శిరీష ఇచ్చిన ఫిర్యాదు మేరకు తుళ్లూరు పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ కేసులో ఏ1గా కృష్ణం రాజు, ఏ2గా కొమ్మినేని శ్రీనివాస్ రావు, ఏ3గా సాక్షా యాజమాన్యాన్ని చేర్చారు. కేసు నమోదు చేసిన తుళ్లూరు పోలీసులు సోమవారం హైదరాబాద్‌లో ఏ2 కొమ్మినేని శ్రీనివాస్‌ను అదుపులోకి తీసుకుని సాయంత్రానికి గుంటూరుకు తీసుకొచ్చారు. గత రాత్రి మొత్తం నల్లపాడు పోలీస్‌స్టేషన్‌లో విచారణ జరిపిన పోలీసులు మంగళవారం ఉదయం గుంటూరు జీజీహెచ్‌లో వైద్య పరీక్షల అనంతరం మంగళగిరి కోర్టులో కొమ్మినేనిని హాజరుపర్చారు. ఫిర్యాదుదారు శిరీష కూడా తన న్యాయవాదులతో వచ్చి జడ్జి ఎదుట స్టేట్‌మెంట్ ఇచ్చినట్లు తెలుస్తోంది. ప్రాంతాల మధ్య, వర్గాల మధ్య ఘర్షణలు సృష్టించే విధంగా వ్యాఖ్యలు చేశారనే అంశంతో పాటు- ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేశారు. అయితే కులపరంగా ఎలాంటి వ్యాఖ్యలు చేయలేదు కాబట్టి ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు వర్తించదని వైసీపీ తరపు న్యాయవాదులు వాదించినట్లు తెలుస్తోంది. అనంతరం జడ్జి 14 రోజుల రిమాండ్ విధించారు. మరోవైపు జర్నలిస్టు కృష్ణంరాజు కోసం కూడా పోలీసులు గాలిస్తున్నారు.

## తిరుమలలో కొనసాగుతున్న రద్దీ



**తిరుమల, జూన్10(నినాదం న్యూస్):** తిరుమలలో భక్తుల రద్దీ కొనసాగుతోంది. మంగళవారం శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయానికి అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. ఈ క్రమంలో స్వామివారి ఉచిత దర్శనం కోసం వచ్చిన భక్తులతో వైకుంఠ కాంప్లెక్స్ లోని అన్ని కంపార్ట్ మెంట్లు నిండిపోయాయి. దీంతో వెంకన్న సర్వ దర్శనానికి టోకెన్ పొందిన భక్తులకు 18 గంటల సమయం పడుతుంది. సోమవారం 84,258 మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. వీరిలో 35,776 మంది భక్తులు స్వామివారికి తలనీలాలు సమర్పించారు. స్వామి వారి హుండీ ఆదాయం రూ. 3.90 కోట్లుగా ఉందని టిటిడి అధికారులు వెల్లడించారు.

## అమరావతి మహిళలపై వ్యాఖ్యలు

- సుమోటగా తీసుకున్న జాతీయ మహిళా కమిషన్
- మూడ్రోజుల్లోగా నివేదిక ఇవ్వాలని డిజిపికి ఆదేశం

**న్యూఢిల్లీ, జూన్10(నినాదం న్యూస్):** అమరావతి మహిళలను ఉద్దేశించి సాక్షి ఛానెల్‌లో జర్నలిస్టు కృష్ణంరాజు చేసిన అసభ్యకర వ్యాఖ్యలను జాతీయ మహిళా కమిషన్ సుమోటోగా తీసుకుంది. ఈ మేరకు రాష్ట్ర డీజీపీకి కమిషన్ ఛైర్‌పర్సన్ విజయ రహత్కర్ లేఖ రాశారు. కృష్ణంరాజు చేసిన అసభ్యకర వ్యాఖ్యలను ఎన్‌సీడబ్ల్యూ తీవ్రంగా ఖండించింది. ఈ వ్యవహారంలో ఎలాంటి చర్యలు తీసుకున్నారో మూడు రోజుల్లో నివేదిక ఇవ్వాలని డీజీపీని ఆదేశించింది. అమరావతి ఉద్యమంలో మహిళా రైతులు కీలకపాత్ర పోషించారని మహిళా కమిషన్ పేర్కొంది. కృష్ణంరాజు వ్యాఖ్యలపై మీడియాలో వచ్చిన కథనాల ఆధారంగా సుమోటోగా తీసుకుని మహిళా కమిషన్ విచారణకు ఆదేశించింది. అలాగే అసభ్య వ్యాఖ్యలపై జాతీయ మహిళా కమిషన్ ఆగ్రహం వ్యక్తం చేసింది. అమరావతిని 'వేశ్యల రాజధాని'గా సంబోధించడం అనేది రాజధాని ఉద్యమంలో ముఖ్యపాత్ర పోషించిన మహిళా రైతులను తీవ్రంగా అవమానించడమేనని జాతీయ మహిళా కమిషన్ పేర్కొంది. ఈ అసహ్యకరమైన, రెచ్చగొట్టే వ్యాఖ్యలను తీవ్రంగా జాతీయ మహిళా కమిషన్ ఖండిస్తోందని ఛైర్‌పర్సన్ విజయా రహట్కర్ అన్నారు. కాగా మహిళలపై అసభ్యకర వ్యాఖ్యలు చేసిన ప్రధాన నిందితుడైన కృష్ణంరాజు మూడు రోజుల కిందటే విజయవాడలోని తన ఇంటికి తాళం వేసి కుటుంబంతోపాటు అజ్ఞాతంలోకి వెళ్లిపోయాడు. అతని కోసం మూడు ప్రత్యేక పోలీస్ బృందాలు వివిధ ప్రాంతాల్లో గాలిస్తున్నాయి. వేరే రాష్ట్రానికి వెళ్లి ఉంటాడని పోలీసులు అనుమానిస్తున్నారు. సాధ్యమైనంత త్వరలోనే కృష్ణంరాజును అరెస్టు చేసి కోర్టులో హాజరుపరుస్తామని పోలీసులు చెబుతున్నారు. మరోవైపు జగన్ మీడియా తీరుపై ఏపీ వ్యాప్తంగా మహిళల నిరసనలు రోజురోజుకూ తీవ్రమవుతున్నాయి.

## మహిళలపై సజ్జల అనుచిత వ్యాఖ్యలు

- చర్య తీసుకోవాలంటూ డిజిపికి రఘురామ లేఖ

**అమరావతి, జూన్10(నినాదం న్యూస్):** రాజధాని ప్రాంత మహిళలపై అనుచిత వ్యాఖ్యలు చేసిన వైకాపా నేత సజ్జల రామకృష్ణారెడ్డిపై చర్యలు తీసుకోవాలని డీజీపీకి ఏపీ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు ఆయన లేఖ రాశారు. కుల వివక్షకు సంబంధించిన పదం వాడిన సజ్జలపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఆయన దూషణలు అమరావతిలోని వేలాది మంది మనోభావాలను దెబ్బతీశాయని.. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ సెక్షన్ల కింద కేసు నమోదు చేయాలని పేర్కొన్నారు. భవిష్యత్తులో ఇలాంటి అవమానకర భాషను ఎవరూ వాడకుండా చర్యలు తీసుకోవాలని రఘురామ కోరారు. అమరావతి మహిళలపై సాక్షి ఛానెల్‌లో జర్నలిస్టు కృష్ణంరాజు చేసిన అసభ్యకర వ్యాఖ్యలపై నిరసన తెలుపుతున్న మహిళలను ఉద్దేశించి సజ్జల నోరు పారేసుకున్నారు. వైకాపా కార్యాలయంలో సోమవారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. పిశాచాలు కూడా ఇలా చేయరేమో? వారిని రాక్షసులు అని కూడా అనలేం. అందరూ కలిసి సంకరం అయినట్టుంది. ఇవన్నీ కలిసి తయారైన తెగ ఏదో ఒకటున్నట్టుంది. ఆ తెగ పూనుకుంటే మాత్రమే ఇలా చేయగలదు. పూర్తిగా సమన్వయంతో కమ్ముకుని కొట్టాలని ప్రయత్నిస్తోంది. ఇవేవీ సహజమైనవి కావు, వ్యవస్థీకృతంగా చేస్తున్న నిరసన ప్రదర్శనలే అని సజ్జల వ్యాఖ్యానించారు.

## శ్రీకాకుళంలో ఘోర రోడ్డు ప్రమాదం

**శ్రీకాకుళం, జూన్10(నినాదం న్యూస్):** జాతీయరహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఎత్తురాళ్లపాడు వద్ద కోటబొమ్మాళి-శ్రీకాకుళం మార్గంలో జాతీయరహదారిపై దూసుకొచ్చిన ఓ గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో ముగ్గురు ప్రాణాలు కోల్పోయారు. ఒడిశాకు చెందిన కొందరు సింహాచలం వెళ్తుండగా.. కాలకృత్యాల కోసం ఎత్తురాళ్లపాడు వద్ద హైవేపై కారు నుంచి దిగిన ముగ్గురిని వాహనం ఢీకొట్టింది. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనాస్థలానికి చేరుకుని.. ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన ముగ్గురిని వెంటనే చికిత్స కోసం శ్రీకాకుళం రిమ్స్‌కు తరలించారు. అప్పటికే పరిస్థితి విషమించడంతో చికిత్స పొందుతూ ముగ్గురు మరణించారు. ఈఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు.

## అధికారిక కార్యక్రమంగా కూటమి ఏడాది పాలన

- 12న వేడుకలకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ

**అమరావతి, జూన్10(నినాదం న్యూస్):** కూటమి ప్రభుత్వం ఏడాది పాలన సందర్భంగా సుపరిపాలన- స్వర్ణాంధ్రప్రదేశ్ పేరుతో రాష్ట్ర స్థాయి వేడుకలు నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. 12న గురువారం సాయంత్రం ఈ వేడుకలు జరపాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు సీఎస్ ఉత్తర్వులు జారీ చేశారు. ఎంపీలు, ఎమ్మెల్యేలు, అఖిలభారత సర్వీసు అధికారులతో కార్యక్రమం నిర్వహించనున్నారు. కార్యక్రమానికి తగిన ఏర్పాట్లు- చేయాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.ఆంధ్రప్రదేశ్‌లో వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారం కోల్పోయి.. కూటమి సర్కార్ అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తయిన సందర్భంగా కూటమి ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది.. దీనిపై కీలక ఉత్తర్వులు జారీ చేసింది ఏపీ సర్కార్.. రాష్ట్ర స్థాయి వేడుకగా కూటమి ఏడాది పాలన నిర్వహించాలని నిర్ణయించారు.. జూన్ 12వ తేదీన సాయంత్రం ఈ వేడుకలు నిర్వహించనున్నారు.. ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఆల్ ఇండియా ఆఫీసర్లు ఈ కార్యక్రమంలో పాల్గొని నిర్వహించాలని స్పష్టం చేసింది.. దీనికి సంబంధించిన తగిన ఏర్పాట్లు- చేయాలని ఉత్తర్వుల్లో పేర్కొంది కూటమి సర్కార్.. 'సుపరిపాలన.. స్వర్ణాంధ్రప్రదేశ్' పేరుతో రాష్ట్ర స్థాయి కార్యక్రమం నిర్వహించనున్నారు.. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ- సీఎం పవన్ కల్యాణ్, మంత్రులు.. ఐఏఎస్ అధికారులు, ఐపీఎస్ అధికారులు పాల్గొంటారని ఉత్తర్వుల్లో పేర్కొంది. ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకారం చేసి జూన్ 12 నాటికి ఏడాది పూర్తి కానుంది. దీనిని ప్రభుత్వం ఒక వేడుకలా ఈ కార్యక్రమం నిర్వహించనుంది.. ఈ కార్యక్రమంలో సీఎం, డిప్యూటీ- సీఎం, మంత్రులు, ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు పాల్గొంటారు.. ఎంపీలు.. కేంద్ర మంత్రులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొంటారు.. ఏడాది కాలంలో ప్రభుత్వం చేసిన అభివృద్ధి.. సంక్షేమ కార్యక్రమాలకు సంబంధించి ప్రత్యేకంగా ఈ సమావేశంలో వివరించనున్నారు.

## ఆడబిడ్డలపై చేయి వేయాలంటేనే భయపడాలి

- అనంత జిల్లాలో ఘటనలపై సీఎం చంద్రబాబు సీరియస్
- పోలీస్ అధికారులతో సమీక్ష.. కఠిన చర్యలకు ఆదేశం



**అమరావతి, జూన్10(నినాదం న్యూస్):** ఆడబిడ్డలపై చేయి వేయాలంటే భయపడే పరిస్థితిని రాష్ట్రంలో తీసుకురావాలని పోలీస్ ఉన్నతాధికారులను సీఎం చంద్రబాబు ఆదేశించారు. ఉమ్మడి అనంతపురం జిల్లా రాప్తాడు నియోజకవర్గ పరిధిలోని రామగిరి మండలంలో ఎనిమిదో తరగతి బాలికపై సామూహిక లైంగిక దాడి ఘటనపై సీఎం చంద్రబాబు సీరియస్ అయ్యారు. ఈ ఘటనలో నిందితులను వెంటనే అరెస్ట్ చేసి.. వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మంగళవారం అమరావతిలో ఉమ్మడి అనంతపురం జిల్లాలో చోటు- చేసుకున్న ఘటనలపై ఉన్నతాధికారులతో సీఎం చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఒక యువతి హత్య, మరో బాలికపై సామూహిక అత్యాచారం కేసును వేగంగా విచారణ పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. పక్కా ఆధారాల సేకరణతో నిర్దిష్ట సమయంలో నిందితులకు శిక్ష పడేలా చూడాలని అధికారులకు ఆయన సూచించారు. పోలీసులకు పూర్తి స్వేచ్ఛను ఇస్తున్నానన్నారు. గంజాయి బ్యాచ్ ఆట కట్టించాలని స్పష్టం చేశారు. ఇక ఈ రెండు ఘటనల్లో దర్యాప్తు, చర్యల వివరాలను సీఎం చంద్రబాబుకు ఈ సందర్భంగా డీజీపీ, ఉన్నతాధికారులు వివరించారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలోని రామగిరి మండలంలో ఎనిమిదో తరగతి చదువుతోన్న దళిత బాలికపై గత రెండేళ్లుగా అత్యాచారం జరుగుతోంది. ఈ ఘటనలో యువకుల నుంచి 60 ఏళ్ల వృద్ధుల వరకు ప్రమేయం ఉన్నట్లు తెలుస్తోంది. ఈ ఘటన చాలా ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. దీంతో ఆరుగురు నిందితులను మంగళవారం అచ్చంపల్లి వద్ద పోలీసులు అరెస్ట్ చేశారు. మరో ఏడుగురు నిందితులు పరారీలో ఉన్నారు. వారిని సైతం అరెస్ట్ చేస్తామని శ్రీసత్యసాయి జిల్లా ఎస్పీ రత్న వెల్లడించారు. బాధితురాలని వైద్య పరీక్షల కోసం ఆసుపత్రికి తరలించామన్నారు. అలాగే బాధితురాలికి పూర్తి భద్రత కల్పించామని స్పష్టం చేశారు.

## మహిళలపై సజ్జల వ్యాఖ్యలు దారుణం

- మూర్ఖుడిలా ప్రవర్తిస్తున్న సజ్జల తదితరులు
- ఏపీ పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల



**అన్నమయ్య, జూన్10(నినాదం న్యూస్):** అమరావతి మహిళలపై వైకాపా నేత సజ్జల రామకృష్ణారెడ్డి చేసిన వ్యాఖ్యలను ఖండిస్తున్నట్లు ఏపీ పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తెలిపారు. అన్నమయ్య జిల్లా రాయచోటిలో ఆమె మీడియాతో మాట్లాడారు. మహిళలను కించపరుస్తూ సజ్జల ఒక మూర్ఖుడిలా మాట్లాడారని మండిపడ్డారు. వైకాపా చేసిన తప్పునే మళ్లీ మళ్లీ చేస్తోందన్నారు. సజ్జల కుమారుడు భార్గవ్‌రెడ్డి సోషల్‌మీడియాను అడ్డుపెట్టుకొని నాపై కూడా దుష్ప్రచారం చేశారు. వైఎస్ కుమార్తె, ఒక మహిళ అని కూడా చూడకుండా కించపరిచారు. జగన్ అందరినీ నా అక్కాచెల్లెళ్లు అంటారు.. కానీ, ఆయన సొంత చెల్లికే మర్యాద లేదు. ఇక రాష్ట్రంలోని మహిళలను ఏం గౌరవిస్తారని విమర్శించారు. ఏపీ మహిళలను ఉద్దేశించి వైసీపీ నేత సజ్జల రామకృష్ణా రెడ్డి చేసిన వ్యాఖ్యలు పెను దుమారాన్ని రేపుతున్నాయి. సజ్జల వ్యాఖ్యలను ప్రతీ ఒక్కరూ ఖండిస్తున్నారు. తాజాగా వైసీపీ నేత చేసిన కామెంట్స్‌పై వైఎస్ షర్మిలా రెడ్డి స్పందిస్తూ.. మహిళల మీద సజ్జల రామకృష్ణా రెడ్డి చేసిన వ్యాఖ్యలను ఖండిస్తున్నా మన్నారు. మూర్ఖుడిలా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. మహిళలను పిశాచులతో పోల్చుతారా.. మహిళలను రాక్షసులు అంటారా అంటూ ఫైర్ అయ్యారు. సంకర జాతి అని మహిళలను అవమానిస్తారా అని అన్నారు. చేసిన తప్పుకి క్షమాపణ చెప్పడానికి ఎందుకు నామోషీ అని ప్రశ్నించారు. వైసీపీ చేసిన తప్పును మళ్ళీ మళ్ళీ చేస్తోందన్నారు. ఇదే సజ్జల కొడుకు సోషల్ మీడియాను అడ్డుపెట్టుకొని తనను కూడా వదిలి పెట్టలేదన్నారు. సైతాన్ సైన్యంతో తన మీద తప్పుడు ప్రచారం చేయించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వైఎస్ బిడ్డ అని, ఒక మహిళా అని చూడకుండా కించపరిచారని అన్నారు. జగన్ నా అక్క చెల్లెళ్ళు అంటారని.. కానీ జగన్ సొంత చెల్లికే మర్యాద లేదని.. ఇక రాష్ట్రంలో వీళ్ళు మహిళలకు ఏం గౌరవం ఇస్తారు అంటూ ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీ మహాసముద్రమన్నారు. సముద్రంలో మంచితో పాటు చెత్త కూడా ఉంటుందని తెలిపారు. అప్పుడప్పుడు చెత్త పైకి వస్తుందన్నారు. పార్టీ అభివృద్ధి చెందుతుంటే లాగే వాళ్ళు కూడా ఉన్నారన్నారు. పార్టీ వ్యతిరేక కార్యక్రమాలు చేస్తున్నారన్నారు. పార్టీకి క్రమశిక్షణ కమిటీ ఉందని.. అటు-వంటి వారిపై క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని తెలిపారు. పార్టీపై దుష్ప్రచారం చేస్తే ఊరుకునేది లేదని వైఎస్ షర్మిలా రెడ్డి హెచ్చరించారు.

## వైసీపీ చేసేదంతా విష ప్రచారమే..

- తేల్చిచెప్పిన మంత్రి నిమ్మల



**అమరావతి, జూన్10(నినాదం న్యూస్):** ఏపీలో గత వైసీపీ ప్రభుత్వం పై రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామనాయుడు విమర్శలు గుప్పించారు. పోలవరం ప్రాజెక్టు పూర్తి కావడం వైసీపీకి ఇష్టం లేదన్నారు. అందుకే.. పోలవరం ప్రాజెక్టుకు సంబంధించిన దయా ఫ్రమ్ వాల్ మందం 1.5 మీటర్ల నుంచి 0.9 మీటర్లకు తగ్గించేస్తున్నారని అబద్ధాలు ప్రచారం చేస్తున్నారని మంత్రి నిమ్మల ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసీపీ చేస్తున్న విష ప్రచారాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. కనీస అవగాహన లేకుండా, ప్రాథమిక సాంకేతిక పరిజ్ఞానం తెలియకుండా నోటికొచ్చిన అబద్ధాలు చెబుతున్నారని, పోలవరం ప్రాజెక్టు ప్రగతి పనుల వేగం పై నీళ్లు చల్లాలి అనుకోవడం వైసీపీ అవివేకం, అజ్ఞానం అని మంత్రి దుయ్యబట్టారు. ఈ మేరకు ఇవాళ(మంగళవారం) మంత్రి నిమ్మల రామానాయుడు పోలవరం ప్రాజెక్టు పనులను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. అనంతరం, పోలవరం పనుల పై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. పాత్రికేయుల సమక్షంలో దయా ఫ్రమ్ వాల్ ప్యానల్ మందం బావర్ కంపెనీ ప్రతినిధులతో కొలిపించామని తెలిపారు. ఈ క్రమంలో 1.5 మీటర్లు ఉండడాన్ని చూపించారు. 0.9 మీటర్లకు కుదించారు అన్న విష ప్రచారం తప్పని మంత్రి నిమ్మల నిరూపించారు. గతంలో కూడా పోలవరం డ్యాం ఎత్తు తగ్గించేస్తున్నారు అంటూ విష ప్రచారం చేసి వాస్తవాలు తెలుసుకున్న తర్వాత ముఖం చాటేశారని గుర్తు చేశారు. పోలవరం ప్రాజెక్టు పూర్తి కావడం వైసీపీకి ఇష్టం లేదన్నారు. కూటమి ప్రభుత్వం చేస్తున్న చారిత్రాత్మక అభివృద్ధి పనులపై వైసీపీ అనుక్షణం అడ్డు తగలడానికి ప్రయత్నిస్తోందన్నారు. అనంతరం.. అధికారులతో కలిసి పోలవరం ప్రాజెక్టు పనులను పరిశీలించిన మంత్రి నిమ్మల సంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ క్రమంలో 2027 చివరి నాటికి పోలవరం ప్రాజెక్టు పనులు పూర్తి చేసేలా ప్రణాళికాబద్ధంగా పనులు చేస్తున్నాం అన్నారు. ఈ తరుణంలో పూర్తి అయి తీరుతుందని నిమ్మల ధీమా వ్యక్తం చేశారు. ఇందులో భాగంగా ఇప్పటికే పోలవరం హెడ్ వర్క్స్ 80 శాతం పైగా పూర్తయ్యాయని ఆయన వివరించారు. ప్రాజెక్టు పనులలో ప్రపంచంలోనే పేరెన్నిక గన్న జర్మనీకి చెందిన బావర్ కంపెనీ తో "మేఘా" పనులు చేయిస్తుంటే దుష్ప్రచారం చేయడం దుర్మార్గం అని మంత్రి నిమ్మల మండిపడ్డారు.

## విశాఖలో యోగాంధ్ర కార్యక్రమం..

- అధికారులకు మంత్రి లోకేష్ కీలక ఆదేశాలు



**విశాఖపట్నం, జూన్10(నినాదం న్యూస్):** విశాఖపట్నంలో అంతర్జాతీయ యోగా డే సందర్భంగా నిర్వహించే "యోగాంధ్ర కార్యక్రమం" అత్యంత కీలకమైంది. ఆ రోజున సాధించబోయే రికార్డు కోసం ప్రపంచమంతా విశాఖ మహానగరం వైపు చూస్తోంది. ప్రధాని మోడీజీ ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలని మంత్రి నారా లోకేష్ అధికారులకు విజ్ఞప్తి చేశారు. ఆంధ్రా యూనివర్సిటీలోని సాగరిక కన్వెన్షన్ హాల్‌లో ఈనెల(జూన్) 21న యోగా డే నిర్వహణ ఏర్పాట్లపై అధికారులతో మంత్రి లోకేష్ ఉన్నతస్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ.. ఒకే ప్రాంతంలో 5 లక్షల మందితో నిర్వహించే ఈ ఈవెంట్ ప్రపంచంలోనే అతి పెద్దదిగా చరిత్ర సృష్టిస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమానికి ప్రధాని నరేంద్ర మోడీ హాజరు కాబోతున్నారని మంత్రి లోకేష్ గుర్తు చేశారు. ఈ క్రమంలో అధికారులకు కీలక సూచనలు చేశారు. అధికారులంతా పట్టుదల, క్రమశిక్షణ, కమిట్మెంట్‌తో పకడ్బందీగా కార్యక్రమాన్ని నిర్వహించాలి. యోగా వల్ల ప్రజల మానసిక, శారీరక ఆరోగ్యం బాగుంటుందని ప్రధాని మోడీ చెబుతున్నారు. దీనిపై ప్రసార మాధ్యమాల్లో విస్తృత ప్రచారం కల్పించాలి. ఈనెల 21న ఆర్ కె బీచ్ నుంచి భీమిలి వరకు 26 కి.మీ.ల పొడవున 247 కంపార్ట్మెంట్లలో నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి వచ్చే ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూడాలి. ఆరోజు ఉదయం 6.30గంటలకు ప్రధాని ఆర్ కె బీచ్ కాళీమాత ఆలయం వద్ద ప్రధాన ప్రాంగణానికి చేరుకుంటారు. అంతకు గంటముందే ప్రజలంతా ఆయా కంపార్ట్మెంట్లకు చేరేలా రవాణా సౌకర్యం కల్పించండి. సుదూర ప్రాంతాల్లో నిలిపివేసి ఇబ్బందులకు గురి చేయవద్దు. 600 మీటర్లకు మించి ప్రజలను నడిపించకుండా వాహనాలు ఏర్పాటు చేయాలన్నారు. ప్రజలు ఇళ్ల వద్ద నుంచి ప్రాంగణానికి చేరి.. మళ్లీ తిరిగి వారు ఇంటికి చేరే వరకు బాధ్యత తీసుకోవాలి. 19, 20, 21 తేదీలు కీలకం, అధికారులంతా ప్రణాళికాబద్ధంగా, కలసికట్టుగా కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని మంత్రి నారా లోకేష్ అధికార యంత్రాంగాన్ని కోరారు.

## దొంగతనం కేసులో నిందితుడు అరెస్ట్..



**ఏలూరు, జూన్10(నినాదం న్యూస్):** జిల్లాలోని గణపవరం లో ఇటీవల జరిగిన ఇంటి దొంగతనం కేసుకు సంబంధించి నిందితుడిని పోలీసులు అరెస్ట్ చేశారు. అతని నుంచి సుమారు 23.76లక్షల విలువైన 33 కాసుల బంగారు ఆభరణాలు స్వాధీనం చేసుకున్నారు. ఏలూరు జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్పీ కొమ్మి ప్రతాప శివ కిశోర్ మీడియా సమావేశంలో ఈ వివరాలు వెల్లడించారు. గణపవరం గ్రామానికి చెందిన సరిపల్లి రాజు అలియాస్ వెంకటరాజు (32) గ్రామంలోని చిలువూరి వెంకట రామరాజు రొయ్యల చెరువులో పనిచేసేవాడు. చెడు వ్యసనాలకు జీతం చాలకపోవడంతో యజమాని ఇంట్లో దొంగతనం చేయాలని పథకం వేశాడు. మే నెలలో యజమాని హైదరాబాద్ వెళ్లినప్పుడు, జూన్ మొదటి వారంలో రాత్రిపూట ఇంటి వెనక తలుపు పగలగొట్టి లోపలికి ప్రవేశించి బెడ్‌రూమ్‌లోని చెక్క బీరువాలో ఉన్న బంగారు వస్తువులను దొంగిలించాడు. ఈ మేరకు బాధితుడు రామరాజు ఇచ్చిన ఫిర్యాదుపై గణపవరం పోలీసులు కేసు దర్యాప్తు చేపట్టారు. ఏలూరు డీఎస్పీ డి.శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో నిడమర్రు సీఐ ఎంవి సుభాష్, గణపవరం ఎస్ఐ ఎ.మణికుమార్ సిబ్బందితో నిందితుడి కోసం గాలింపు చేపట్టారు. నిందితుడు సరిపల్లి రాజు దొంగిలించిన బంగారాన్ని భీమవరంలో అమ్మడానికి వెళ్తుండగా.. మంగళవారం సరిపల్లి సీపీఎఫ్ ఫ్యాక్టరీ వద్ద అరెస్టు చేశారు. అతని వద్ద నుంచి దొంగిలించిన మొత్తం 262.780 గ్రాముల బంగారు ఆభరణాలు స్వాధీనం చేసుకున్నారు. వీటిలో నెక్లెస్, చైన్, గాజులు, ఉంగరం, చంద్ర హారం, నల్లపూసల తాడు, హారం వంటివి ఉన్నాయి. నిందితుడిని పట్టుకుని, చోరీ సొత్తును రికవరీ చేయడంలో ప్రతిభ చూపినందుకు జిల్లా ఎస్పీ శివ కిశోర్ పోలీసు బృందాన్ని అభినందించారు.

# ఇసుక లారీలతో ట్రాఫిక్ జామ్

**మణుగూరు నుండి వరంగల్ వెళ్లే వాహనాలు**

**తీవ్ర ఇబ్బందుల్లో ప్రయాణికులు**



**మణుగూరు జూన్ 10 (నినాదం న్యూస్):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం విజయనగరం గ్రామ వద్ద ఇసుక లారీలు నిలిచిపోవడంతో ట్రాఫిక్ పూర్తిగా నిలిచిపోయింది. మంగళవారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు లారీలు రోడ్డుపై నిలిపివేయడంతో రెండు వైపుల నుంచి వచ్చే వాహనాలతో ట్రాఫిక్ పూర్తిగా నిలిచిపోయింది. దీంతో మణుగూరు నుండి ఏటునాగారం వరంగల్ వైపు వెళ్లే వాహనాలు పూర్తిగా నిలిచిపోయాయి. అత్యవసర పనుల మీద వెళ్లే ప్రయాణికులు సాధారణ వాహనాలు బస్సులు పూర్తిగా నిలిచిపోయాయి. అడ్డు అదుపు లేకుండా పినపాక నియోజకవర్గం లో ఇసుక కోరీలకు పర్మిషన్ ఇవ్వడం ఇక్కడ స్థానికులకు ప్రాణగండం గా మారిపోతుంది. నిత్యం వందలాది లారీలతో మణుగూరు మండలం పినపాక తదితర ప్రాంతాల్లో ప్రజలు కాలు తీసి రోడ్డు మీదకు పెట్టే పరిస్థితి లేకుండా భయానికి వాతావరణం నెలకొంటుందని ప్రజల ఆరోపిస్తున్నారు. ఇసుక లారీల వాహనదారులు డ్రైవర్లు ప్రధాన రహదారిపై ఎక్కడబడితే అక్కడే నిలుపుదల చేయడంతో మణుగూరు నుంచి ఏడూల బయ్యారం వరకు ఎక్కడ వాహనాలు అక్కడే నిలిచిపోయాయి. పాదచారులు ద్విచక్ర వాహనాలు భారీ వాహనాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దీంతో మణుగూరు డిఎస్పి రవీంద్ర రెడ్డి ఆదేశాల మేరకు స్థానిక సీఐ రవిబాబు హుటాహుటిన సంఘటన ప్రదేశానికి తరలిపోయి ట్రాఫిక్ ను క్లియర్ చేయడం జరిగింది. ప్రజలకు ప్రాణ సంకటంగా మారిన ఇసుక లారీల నిర్వహణాన్ని పూర్తిగా నిలుపుదల చేయాలని స్థానిక ప్రజలు ముక్తకంఠంతో డిమాండ్ చేస్తున్నారు. ఇసుక లారీలతో ప్రధాన రహదారులన్నీ గుంతల మయంగా మారిపోయి ఇటు ప్రజలకు ఇబ్బంది పడుతూ ప్రభుత్వానికి కోట్ల రూపాయల విలువైన రోడ్లు కూడా ధ్వంసం అయి పోతున్నాయని ప్రజల ఆరోపిస్తున్నారు. ఇసుక లారీల ట్రాఫిక్ వల్ల అతివేగం వల్ల రోజు ఒక ప్రమాదం జరిగి ఎక్కడో ఒక దగ్గర పాదచారులు ద్విచక్ర వాహనదారులు ప్రాణాలు పోగొట్టుకుంటున్నారు. అయినా ప్రభుత్వ అధికారులకు గాని ట్రాన్స్పోర్ట్ అధికారులు కానీ చలనం కలగడం లేదు. ప్రజల ప్రాణాలతో ఆడుకునే ఇసుక కోరి కాంట్రాక్టర్లను వెంటనే నిలుపుదల చేయాలని ప్రజలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు.

# చట్టం ప్రకారం భూ సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో కృషి

**లైసెన్స్ సర్వేయర్ ద్వారా సమస్యల పరిష్కారం వేగవంతం**

**రెవెన్యూ సదస్సును పరిశీలించిన కలెక్టర్**



**ఖమ్మం, జూన్10(నినాదం న్యూస్):** నూతన చట్టం భూ భారతి ద్వారా భూ సమస్యల పరిష్కారానికి అధికారులు చిత్తశుద్ధితో కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. మంగళవారం చింతకాని మండలం వందనం గ్రామ, గ్రామ పంచాయతీభవనం ఆవరణలో నిర్వహిస్తున్న భూభారతి రెవెన్యూ సదస్సు కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ రెవెన్యూ సదస్సులో నిర్వహిస్తున్న రిజిస్టర్ల ను పరిశీలించి ఎటువంటి భూ సమస్యలు అధికంగా వస్తున్నాయి వంటి వివరాలను అడిగి తెలుసుకున్నారు. సాదా బైనామా కేసులను హైకోర్టు నుంచి అనుమతి రాగానే నిబంధనల ప్రకారం కబ్జాలో ఎవరు ఉన్నారో విచారించి, అర్హుల పేరిట పట్టాలు అందిస్తామని తెలియ జేయాలని జిల్లా కలెక్టర్ అధికారులకు సూచించారు. ఆర్.ఎస్.ఆర్. సమస్యలను విస్తీర్ణం ఉంటే సర్వే చేసి పరిష్కరించాల్సి ఉంటుందని, భూ భారతి చట్టం ప్రకారం రెవెన్యూ సదస్సుల్లో అందించే భూ హక్కుల పట్ల ఏదైనా అభ్యంతరాలు ఉంటే రెవెన్యూ కోర్టుల్లో ఉచితంగా అప్పీల్ చేసుకునే అవకాశం కూడా ఉందని కలెక్టర్ దరఖాస్తుదారులకు తెలిపారు. ప్రతి భూ సమస్యకు భూ భారతి చట్టం ద్వారా పరిష్కారం లభిస్తుందని దరఖాస్తుదారులకు భరోసా కల్పించాలని అన్నారు. అసైన్మెంట్ భూముల కొనుగోలు చేసిండి పేదలు ఉంటే పట్టాలు జారీ చేస్తామని, లేని పక్షంలో ప్రభుత్వం స్వాధీనం చేసుకుంటుందని అన్నారు. ప్రభుత్వం త్వరలో అసైన్మెంట్ కమిటీలు ఏర్పాటు చేసి పేదలకు భూముల పంపిణీకి సిద్దపడుతోందని అన్నారు. భూములకు దారి సమస్య ఉందని ఒక దరఖాస్తుదా రుడు కలెక్టర్ దృష్టికి తీసుకుని రాగా, రెవెన్యూ కోర్టులో ఆర్డర్ పాస్ చేసి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. భూ సమస్యల పరిష్కారానికి అవసరమైన సర్వే వేగవంతంగా చేసేందుకు ప్రైవేటు సర్వేయర్లకు శిక్షణ అందించి లైసెన్స్ జారీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించి నట్లు, ప్రస్తుతం సర్వేయర్లకు శిక్షణ అందిస్తున్నామని, త్వరలోనే వీరికి లైసె న్సులు అందించి సర్వే చేస్తామని అన్నారు. ప్రతి మండల కేంద్రంలో ఒక గ్రంథాలయం ఏర్పాటు చేసి అవసరమైన పుస్తకాలు అందుబాటులో ఉంచుతున్నా మని, మండలాల్లో ఏర్పాటు చేసిన తర్వా త పెద్ద గ్రామాల్లో కూడా గ్రంథాల యాలు ఏర్పాటుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. వ్యవసాయ విస్తరణ అధికారులు రెగ్యులర్ గా వచ్చి సలహాలు సూచనలు ఇస్తున్నారా, ఏం పంటలు సాగు చేస్తున్నారు వంటి వివరాలు రైతుల దగ్గర నుంచి కలెక్టర్ ఆరా తీశారు. ప్రభుత్వ పాఠశాలల్లో మంచి వసతులు, నాణ్యమైన ఉపాధ్యా యులు అందుబాటులో ఉన్నారని, ఒక సంవత్సరం పిల్లలను ప్రభుత్వ బడులకు పంపి, పిల్లలలో వచ్చే మంచి మార్పు లను గమనించాలని అన్నారు. పర్యట నలో జిల్లా కలెక్టర్ వెంట చింతకాని మండల తహసీల్దార్ కే. అనంత రాజు, పంచాయతీ కార్యదర్శి కే. శ్రీనివాస్, రైతులు, గ్రామస్థులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యా సంవత్సరానికి సర్వం సిద్ధం

**విద్యాశాఖలో ప్రతి ఒక్కరికి శిక్షణ పూర్తి**



**మల్లాపూర్, జూన్ 10 (నినాదం న్యూస్) :** విద్యా సంవత్సరానికి సర్వం సిద్ధం చేసినట్టు మండల విద్యాధికారి దామోదర్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి దామోదర్ రెడ్డి మాట్లాడుతూ విద్యాశాఖలో అధికారులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులతో పాటు మధ్యాహ్న భోజన కార్మికులకు, పారిశుధ్య కార్మికులకు కూడా శిక్షణ పూర్తి చేసినట్లు తెలిపారు. ఈ రోజు మండల కేంద్రంలో ప్రధానోపాధ్యాయులకు, మధ్యాహ్న భోజన కార్మికులకు, పారిశుధ్య కార్మికులకు శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు. విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలు , యూనిఫామ్ లు పాఠశాలకు చేరాయని,12వ తేదీన పంపిణి చేసి విద్యాసంవత్సరాన్ని పండుగ వాతావరణం లో ప్రారంభించనున్నట్లు తెలిపారు.

# వైరా కాంగ్రెస్ పార్టీలో అంబరాన్నంటిన సంబరాలు

**టీపీసీసీ ప్రధాన కార్యదర్శిగా కట్ల రంగారావు నియామకం**

**బాణసంచా కాల్చి మిఠాయిలు పంచి పెట్టిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు**



**వైరా, జూన్ 10 (నినాదం న్యూస్)** వైరా అఖిల భారత కాంగ్రెస్ కమిటీ సోమవారం ప్రకటించిన తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ కార్యవర్గంలో వైరాకు చెందిన సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కట్ల రంగారావు ను అధిష్టానం నియమించడం పట్ల వైరాలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఘనంగా సంబరాలు నిర్వహించారు. వైరాలోని స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాల యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యక ర్తలు, పలు కుల సంఘాలు ఘనంగా సన్మానించి కేక్ కట్ చేసి మిఠాయిలు పంచి పెట్టారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు వైరా లోనికాంగ్రెస్ పార్టీ కార్యాలయం ముందు మరియు స్థానిక క్రాస్ రోడ్ నందు బాంబులు పేల్చారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ. కాంగ్రెస్ పార్టీలో కట్ల రంగారావు విద్యార్థినాయకుడి నుండి ప్రస్తుత పీసీసీ ప్రధాన కార్యదర్శి వరకు 35 సంవత్సరాల పాటు ఎన్నో పదవులు నిర్వహించి. కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి కృషి చేశారని గత బిఆర్ఎస్ పార్టీ పది సంవత్సరాలు అధికారంలో ఉన్నప్పుడు ఎన్నో ఉద్యమాలు నిర్వహించి. వైరా నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు అందుబా టులో ఉండి పార్టీ అభ్యున్నతి కోసం కృషిచేసి కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావడంలో ఎంతో కృషి చేశారని పేర్కొన్నారు.కార్యక్రమంలో వైరా మున్సి పల్ మాజీ చైర్మన్ సూతకాని జైపాల్, కాంగ్రెస్ పార్టీ నాయకులు రేచర్లనాగేశ్వ రావు, సయ్యద్ అన్వర్, రేచర్ల పుల్లయ్య, ధర్నా రాజశేఖర్, పనితీ సైదులు,పనితి శీను, గుత్తికొండ వీరబాబు, వీరాంశెట్టి సీతారాములు,రేచర్ల సత్యం,జాలాది రామకృష్ణ,తేజావత్ రామకృష్ణ, ముదిగొండ్ల మహేష్, మోల దుర్గాప్రసాద్, గుడిమళ్ల రత్తయ్య, ఐలూరి మోహన్ రెడ్డి, యామాల భాస్కర్, రేచర్ల విశ్వనాథం, కంభంపాటి సత్యనారాయణ, షేక్ రహీం, కట్ల నాగరాజు, కట్ల సంతోష్, షేక్ మోసిన్, శీలం ప్రభాకర్, రావు నరసింహారావు, కురిసేటి వెంకటేశ్వర్లు తాండ్ర సైదులు, గుత్తా నాగరాజు, అబ్బూరికాంతయ్య, అమర్లపుడి నవీన్, దగ్గుపాటి రవి, నాగరాజు, షేక్ అఫ్జల్ షేక్,అంజద్ పాషా, రేచర్ల రామారావు, రేచర్ల శీను, కట్ల సాయి, ఓర్సు ఎల్లయ్య, బొల్లం రామయ్య,గద్దల నరసింహారావు, మంద జీవన్,నారాయణ బండ్ల కృష్ణ,నబి అహ్మద్, తమ్మారపు శ్రీకాంత్, అడ్డు చింటూ కృష్ణ శీను తదితరులు పాల్గొన్నారు.

# వంగర పోలీసుల సైకిల్ పెట్రోలింగ్

**ప్రజలతో మమేకం కావడమే లక్ష్యం : వంగర ఎస్సై దివ్య**



**భీమదేవరపల్లి జూన్ 10 (నినాదం న్యూస్):** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం లోని వంగర పోలీసులు సైకిల్ పెట్రోలింగ్ అనే నూతన కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. వంగర ఎస్సై జి దివ్య ఆధ్వర్యంలో మంగళవారం జరిగిన ఈ సైకిల్ పెట్రోలింగ్లో పోలీస్ స్టేషన్ నుండి ఎస్సై, పోలీస్ సిబ్బంది అందరూ సైకిల్ పై వంగర గ్రామం లో సైకిల్ పెట్రోలింగ్ చేస్తూ ప్రజలతో మాట్లాడారు. ప్రజలు ఎటువంటి సమస్య ఉన్న నేరుగా పోలీస్ స్టేషన్కు వచ్చి తెలుపాలని అన్నారు. ఈ సైకిల్ పెట్రోలింగ్ వల్ల ప్రజలతో మమేకమై వారి సమస్యలను తెలుసుకోవడానికి అవకాశం ఉంటుందని అన్నారు. గ్రామాలలో ముఖ్యంగా మహిళలు యువత వృద్ధులు ఇటువంటి సమస్యలు ఉన్న నేరుగా తమను సంప్రదించవచ్చని అన్నారు. ఈ కార్యక్రమం ఆరోగ్యకరమైన సమాజానికి పోలీసులకు ప్రజలకు మధ్య మంచి వాతావరణాన్ని ఏర్పాటు చేసేందుకు తోడ్పడుతుందని ఆమె అన్నారు.

# ఫీజు నియంత్రణ చట్టాన్ని అమలు చేయాలి


**ఏఐఎస్ఎఫ్ తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శి రఘురాం నాయక్**



**నిజామాబాద్ ప్రతినిధి, జూన్ 10 (నినాదం న్యూస్) :** అఖిల భారత విద్యార్థి సమైక్య నిజామాబాద్ జిల్లా సమితి ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షురాలు అంజలి అధ్యక్షతన ప్రైవేట్, కార్పొరేట్ విద్యా సంస్థల్లో ఫిజు నియంత్రణ చట్టాన్ని అమలు చేయాలని మంగళవారం నగరంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎస్ఎఫ్ఐ, ఎఐపీఎస్ యు, పీడీఎస్ యు, పీడీఎస్ యు విద్యార్థి సంఘాల జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శి రఘురాం నాయక్ మాట్లాడుతూ ఈనెల 12వ తేదీ నుండి రాష్ట్రవ్యాప్తంగా విద్యాసంస్థలు ప్రారంభం అవుతున్న సందర్భంగా ప్రైవేటు కార్పొరేట్ విద్యాసంస్థల్లో ప్రతి సంవత్సరం 20% నుంచి 30% వరకు ఫీజులు పెంచుతూ విద్యార్థుల తల్లిదండ్రులను ఫీజుల పేరుట జలగల్లాక పీడిస్తున్నారని అదేవిధంగా ప్రైవేటు కార్పొరేట్ విద్యాసంస్థల్లోనే బుక్స్, స్కూల్ డ్రెస్సు, పేరు తోటి అనేక డబ్బులు దండుకుంటూ విద్యాశాఖ అధికారులు కనీసం చర్యలు తీసుకోకుండా ఉండటం అనేది సిగ్గుచేటని ఆయన అన్నారు. దాంతోపాటు జీవో నెంబర్ 42, 91 ప్రకారం ఫీజులు పెంచాలంటే జిల్లా కలెక్టర్ ,జిల్లా విద్యాశాఖ అధికారులతో పాటు పేరెంట్స్ అభిప్రాయాలు తీసుకొని కమిటీ ద్వారా నిర్ణయించి ఫీజులు పెంచాలి కానీ ఎప్పుడు కూడా కమిటీ ద్వారా ఫీజులు నిర్ణయించి పెంచినట్టు ఎప్పుడు దాఖలు లేవన్నారు. వెంటనే విద్యాశాఖ అధికారులు ఫీజు నియంత్రణ చట్టాన్ని అమలుచేసి ఫీజులు దోపిడీని అరికట్టాలని దాంతోపాటు ప్రైవేటు కార్పొరేట్ విద్యాసంస్థల్లో జీవో నెంబర్ ఒకటి ప్రకారం అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘాల నాయకులు మాట్లాడుతూ ఫీజులు పెంచడం చట్టాన్ని అమలు చేయకపోతే మాత్రం రాబోయే కాలంలో రాష్ట్ర, జిల్లా వ్యాప్తంగా కూడా ఆందోళన నిర్వహిస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు అనిల్ ,ఎస్ఎఫ్ఐ నిజాంబాద్ జిల్లా కార్యదర్శి విగ్నేష్, పిడిఎస్యు నిజామాబాద్ జిల్లా కార్యదర్శి రాజేశ్వర్, పిడిఎస్యు నిజాంబాద్ జిల్లా కార్యదర్శి గణేష్, ఏఐఎస్ఎఫ్ నిజాంబాద్ జిల్లా సహాయ కార్యదర్శి కుషాల్,నాయకులు టోకు, సంతోష్, రమేష్, మోతి, దినేష్ ,చరణ్ మరియు ఇతర విద్యార్థి సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# గోదావరిలో పడి పాస్టర్ మృతి

**అనుమానాస్పద మృతిగా పోలీసులు దర్యాప్తు**



**మణుగూరు జూన్ 10 (నినాదం న్యూస్):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం మల్లేపల్లి గోదావరి నదిలో మునిగి చనిపోయిన ఒక పాస్టర్ సంఘటన మంగళ వారం మణుగూరు మండలంలోచోటుచేసు కుంది. ఈ సంఘటనపై మణుగూరు పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. డీఎస్పీ రవీంద్రారెడ్డి ఆధ్వర్యంలో సీఐ రవిబాబు మూడు బృందాలుగా ఏర్పడి దర్యాప్తును ప్రారంభించారు. పినపాక మండలం తోగూడెం గ్రామంలో గ్రేస్ మిషన్ క్రిస్టియన్ మిషనరీ సంస్థకు చెందిన పాస్టర్ మైబ ఏసేపు (45) తోగూడెం గ్రామం నుండి మణుగూరు మండలంలో మల్లెపల్లి గోదావరి నది తీర ప్రాంతానికి సోమవారం ఉదయమే చేరుకుని తను వేసుకొని వచ్చిన వాహనం స్కూటీ ని పార్క్ చేసి ఉంది. ఈ విషయాన్ని సోషల్ మీడియాలో సోమవారం రోజంతా వైరల్ అయింది. అప్పటి నుంచే పోలీసులు దర్యాప్తు ప్రారంభించి ఫాస్టరు ఆచూకీ లభించకపోవ డంతో. స్థానిక సీఐ రవిబాబు తన సిబ్బందితో గోదావరిలో తనిఖీలు నిర్వహించారు. గోదావరి ఒక మూల భాగంలో పాస్టర్ ఏసేపు శవం నీటిపై తేలి ఉండడాన్నికనుగొన్నారు. శవాన్ని స్వాధీనం చేసుకొని మణుగూరు ప్రభుత్వ వైద్య శాలకు తరలించారు. ఫాస్టర్ మృతి పై పలు అనుమానాలు రేకెత్తిస్తున్నాయి. తోగ్గూడెం గ్రామం నుండి ఫాస్టర్ ఏసేపు మణుగూరు మం డలం మల్లెపల్లి గోదావరి ప్రాంతానికి రావలసిన అవసరం ఏముందని ఈ కోణంలో పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. కుటుంబ కలహాల లేక మరేదైనా ఇతర విషయాలు ఉన్నాయా అనే కోణంలో పోలీసులు దర్యాప్తు ప్రారంభించినట్లు సీఐరవిబాబు తెలిపారు. ఫాస్టరు అనుమానాస్పద మృతి గోదావరిలో పడి మృతి చెందిన సంఘట నపై స్థానిక క్రిస్టియన్ సంస్థలకు చెందిన పాస్టర్లు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇది హత్యఆత్మహత్య అనే దానిపై పలు అనుమానా లకు తావిస్తోంది. దేవుడు సేవ చేసే పాస్టర్ ప్రతినిత్యం దేవుడు వాక్యాన్ని ప్రజలకు బోధిస్తూ ఉంటాడు. కానీ అంత పిరికి వాడిలాగా గోదా వరిలో దూకి మృతి చెందాల్సిన అవసరం లేదని పాస్టర్ల సంఘం ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పాస్టర్ ఏసేపు మృతిపై పూర్తి స్థాయిలో దర్యాప్తు జరిపి మృతికి గల కారుకులను కఠినంగా శిక్షించాలని పాస్టర్ల సంఘం డిమాండ్ చేస్తుంది.

# చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి

**గంజాయి డ్రగ్స్ బెట్టింగు వీటన్నింటిని ప్రభుత్వాలు అరికట్టాలని షేక్ బషీరుద్దీన్ డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి**



**ఖమ్మం,జూన్ 10(నినాదం న్యూస్):** చెడు అలవాట్లకు యువత దూరంగా ఉండాలని యువతీ యువకులను చైతన్యపరుస్తూ చైతన్య సైకిల్ బృందంతో డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి కోట రమేష్,యాత్ర మేనేజర్ సత్తెనపల్లి నరేష్ పర్యటించారు. మంగళవారం స్థానిక వన్ టౌన్ ప్రాంతం తుమ్మలగడ్డ ఏరియాలో గత 12 రోజులుగా ఆన్లైన్ బెట్టింగు మాదగ ద్రవ్యాలు చెడు వేసినాలు బారిన పడుతు నిర్వీ లకై యువజన చైతన్యపరిచే విధంగా సైకిల్ యాత్ర నడుస్తుంది అందులో భాగంగా మంగళవారం చివరి రోజున వన్టౌన్ ప్రాంతం తుమ్మలగడ్డ మసీదు ఏరియాకి రావడం జరిగింది.యాత్రకు సంబం ధించి భారీగా సంఘీభావం మద్దతుతో సిద్ధం పార్టీ వన్ టౌన్ కార్యదర్శి నాగలి మీరా వారి అనుచరులతో పూలు జల్లుతూ మద్దతు తెలిపారు సంఘీభావాన్ని ప్రకటించారు. కూరపాటి శ్రీనివాస్ అధ్యక్షతన సభ ఏర్పాటు చేయడం ఆ సభను ఉద్దేశించి యాత్ర రథసారథి షేక్ బషీరుద్దీన్ గారు యాత్ర సారాంశం చెడు మార్గాలు యువత ఎలా బలి అవుతున్నారో వివరించారు. డివైఎఫ్ఐ ఖమ్మం డివిజన్ ఇంచార్జి జబ్బార్ మాట్లాడుతూ యాత్ర బృందానికి అభినందనలు తెలిపారు అదే విధంగా రానున్న రోజుల్లో యువత చైతన్యం కావాలని చెప్పారు లేని యెడల యువత చేడుమర్గల్లో ఎలా తయారవుతారో కూడా వివరణ ఇచ్చారు.సిపిఎం వన్ టౌన్ కార్యదర్శి నాగులమీరా మాట్లాడుతూ ప్రస్తుత ప్రభుత్వం యువతీ యువకులపై నిర్లక్ష్యపు ధోరణి వీడనాడాలని వారికి సంక్షేమ పథకాలు అందించాలని కోరారు మహిళా సంఘం రాష్ట్ర నాయకులు sk బేగం,మహిళా సంఘం వన్ టౌన్ కార్యదర్శి భాగం అజిత, వారి ఇరువురు మాట్లాడుతూ రానున్న రోజుల్లో యువతీ యువకులను బలోపేతం చేయడం చెడు మార్గాల్లో వెళ్లకుండా వారిని చైతన్య పరుస్తూ కృషి చేస్తామని తెలియజేశారు. DYFI వన్ టౌన్ కార్యదర్శి నాగరాజు మాట్లాడుతూ భగత్సింగ్రాజ్ గురుసు గ్దేవ్లను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా అధ్య క్షుడు మద్దల ప్రభాకర్ డివైఎఫ్ఐ రాష్ట్ర నాయకులు చింతల్ రమేష్ డివైఎఫ్ఐ ఉపాధ్యక్షులు గుమ్మ ముత్తారావు డివైఎఫ్ఐ మరో ఉపాధ్యక్షుడు గద్దం విజయ్ డివైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి బొడ్డు మధు డివైఎఫ్ఐ జిల్లా నాయకులు గోపీ నాథ్ ధీరజ్ వినయ్ వేణు మిగతా యాత్ర బృందం. సంఘీభావం తెలిపిన వారిలో మున్వర్ పేట్ మజీద్ ప్రెసిడెంట్ అఫ్సర్,సెక్రటరీ షేక్. సోహిల్, వైస్ ప్రెసిడెంట్లు జాకిర్, సోనీ, సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు ఎస్.కె బేగం,భాగం అజిత, ఉష, దాసరి నాగేశ్వరరావు, డాక్టర్ సుబ్బా రావు, ఉమ్మినేని రాంబాబు, సత్తార్, శాఖ కార్యదర్శి షేక్ పాషా, కూరపాటి సతీష్, ఎస్.కె హుస్సేన్, మస్తాన్, మదర్, మరి కొంతమంది పార్టీ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు...

# మహిళా సమాఖ్యపై పెట్టిన నమ్మకం నిలబెట్టాలి

- జిల్లా వ్యాప్తంగా మహిళల ద్వారా ఇసుక పాయింట్ నిర్వహణకు ప్రణాళిక.
- చిన్న మండవ గ్రామంలో సింధు గ్రామ సమాఖ్య ద్వారా ఏర్పాటు చేసిన ఇసుక పాయింట్ను పరిశీలించిన కలెక్టర్





**ఖమ్మం, జూన్ 10(నినాదం న్యూస్):** మహి ళా సమాఖ్యపై పెట్టిన నమ్మకం నిలబెట్టాలని, పార దర్శకంగా ఇసుక రవాణా జరగాలని, ఎటువంటి అక్రమాలు జరగడానికి వీలు లేదని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ఖాన్ అన్నారు. మంగళవారం చింత కాని మండలం చిన్న మండవ గ్రామంలో సింధు గ్రామ సమాఖ్య ద్వారా ఏర్పా టు చేసిన ఇసుక పాయింట్ను కలెక్టర్ పరిశీలించారు. కలెక్టర్ ముజమ్మిల్ఖాన్ మాట్లాడుతూ మహిళా సంఘా లపై ఉన్న నమ్మకంతో సింధు గ్రామ సమాఖ్య ద్వారా ఇసుక పాయింట్ ఏర్పాటు చేసామని, ఇక్కడ ఎటువంటి అవకతవకలు అక్రమాలు జర గడానికి వీలు లేదన్నారు. కూపన్ ఆధారంగా మాత్రమే ఇసుక పాయింట్ నుంచి ఇసుక తరలిం పు జరగాలని అన్నారు. ప్రతి రోజు ఎన్ని ట్రిప్పులు ఇసుక పోతుంది, ఎవరైనా ఒత్తిడికి గురి చేస్తున్నా రా వంటి అంశాలను అడిగి తెలుసుకున్నారు. ఇసుక కూపన్ లను, చెరువు వద్ద లోడ్ అవుతున్న ట్రాక్టర్ వద్ద ఉన్న కూపన్ ను కలెక్టర్ పరిశీలిం చారు. లోడింగ్కు ఎంతడబ్బు ఖర్చు అవుతున్నది అడిగి తెలుసుకున్నారు. జేసిబిలను అనుమ తించ డానికి వీలు లేదనిఅన్నారు.

ఇసుక పాయింటు వద్ద 10 రోజుల్లో చెక్ పోస్ట్ వంటిది మహిళలు ఉండేవిధంగా ఏర్పాటు చేయాలని అన్నారు. ఇసుక పాయింట్ వద్ద తాగు బోతుల సమస్య ఎక్కడ వచ్చినా వెంటనే తహసి ల్దార్, పోలీసుల దృష్టికి తీసుకుని రావాలని కలెక్టర్ సూచించారు. ఖమ్మంజిల్లా వ్యాప్తంగా ఇసుక పాయింట్ నిర్వహణ బాధ్యతలను మహిళా సమాఖ్యలకు అప్పగించడం జరుగుతుందని అన్నారు.స్త్రీ టీ స్టాల్, షీ రాక్స్ సెంటర్ వంటి వినూత్న వ్యాపార యూనిట్లు మహిళా సంఘాల ద్వారా జిల్లాలో మరిన్ని ఏర్పాటు చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని అన్నారు.

చిన్న మండవ గ్రామంలో జరుగుతున్న ప్రయత్నం నివేదిక వివరాలను రాష్ట్ర ప్రభుత్వానికి సమర్పి స్తామని, రాష్ట్రవ్యాప్తంగా కూడా మహిళా సం ఘాల ద్వారా ఇసుకపాయింట్ నిర్వహణ అవకా శాలు పరిశీలించాలని కోరుతు న్నట్లు కలెక్టర్ తెలిపారు. పర్యటనలో కలెక్టర్ వెంట తహసీల్దారు కె.అనంతరాజు,ఎంపిడిఓ శ్రీనివాస్ రావు, ఏపిఎం శ్రీనివాస్ రావు, సింధు గ్రామ సమాఖ్య సభ్యులు బేబీ రాణి,లక్ష్మీ, ఇందిరా, భాగ్యలక్ష్మి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

**అభయ హస్తం కాలనీ ప్రజలకు ఇండ్లు**

# మంజూరు చేయాలి: మల్యాల గోవర్ధన్



**నిజామాబాద్ ప్రతినిధి, జూన్ 10 (నినాదం న్యూస్) :**నిజామాబాద్ నగరంలో సోమవారం రాత్రి గాలివానకు ప్రజలు అనేక అవస్థలు పడ్డారు. ఇందులో భాగంగా బాధిత కుటుంబాలను కాంగ్రెస్ నాయకులు మల్యాల గోవర్ధన్, అభయ హస్తం కాలనీ అధ్యక్షులు ద్యారం గుల కృష్ణల ఆధ్వర్యంలో పరామర్శించారు. అభయ కాలనీ లో గాలివానకు అనేక నిరుపేదల ఇండ్లు నేల మట్టం కావడంతో ప్రజలు నిరాశ్రాయులు అయ్యారు. వారిని పరామర్శించి మనోధైర్యం కల్పించారు. గతంలో అభయ హస్తం కాలనీ అభివృద్ధి కోసం మహ్మద్ షబ్బీర్ అలీ 10 లక్షల రూపాయలు నిధులు మంజూరు చేశారని, అదేవిధంగా ప్రజలందరికీ ఇందిరమ్మ ఇండ్లను నిర్మించి మోడల్ కాలనీగా మారుస్తామని హామీ ఇచ్చారు.అదేవిధంగా ఇంది రమ్మఇండ్లు మంజూరుచేయాలని టీపీసీసీఅధ్యక్షులు మహేష్కుమార్ గౌడ్కి, మాజీ మంత్రి సుదర్శన్రెడ్డికి, జిల్లా కలెక్టర్కి విన్నవించారు. గాలివానతో జరిగిన నష్టాన్ని నేతల దృష్టికి తీసుకువెళ్లి, త్వరలోనే ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అయ్యేలాగా కృషి చేస్తామని, కాంగ్రెస్పార్టీ,ప్రభుత్వం ఎల్లవేళలా మీకు అండగా ఉంటుందని,అధైర్య పడవద్దని ప్రజలకు భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో నాగిరెడ్డి, నర్సింగ్,ఆకాష్, షేరు,అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు మెటుపల్లిలో విద్యుత్ వినియోగదారుల పరిష్కార వేదిక

**మెట్పల్లి ఆపరేషన్ ఏడిఈ దురిశెట్టి మనోహర్**

**మెట్పల్లి, జూన్ 10 (నినాదం న్యూస్)** మెట్పల్లిలో విద్యుత్ వినియోగదారుల పరిష్కార వేదిక, రెండవ సిజిఆర్ఎఫ్ నిజామాబాద్ లోకల్ కోర్టును ఈ నెల 11న బుధవారం 33/11కేవీ ఉపకేంద్రం ఆవరణలో నిర్వహిస్తున్నట్టు మెట్ పల్లి ఆపరేషన్ ఏడిఈ దురిశెట్టి మనోహర్ తెలిపారు. ఈ మేరకు ఏడిఈ మనోహర్ మాట్లాడుతూ లోకల్ కోర్టులో మెట్ పల్లి ఆపరేషన్ సబ్ డివిజన్ పరిధి మెటుపల్లి రూరల్, మెటుపల్లి టౌన్ -1, మెటుపల్లి టౌన్ -2 సెక్షన్ల కు చెందిన వినియోగదారులు తమ విద్యుత్ సంబంధిత పిర్యాదులు, సమస్యలు దాఖలు చేసుకొనే వీలు ఉందన్నారు. ఈ వేదికలో సిజిఆర్ఎఫ్-లోకల్ కోర్టు ఛైర్ పర్సన్ ఎరుకల నారాయణ, మెంబర్ టెక్నికల్ రామకృష్ణ, మెంబర్ అకౌంట్స్ కిషన్, నాల్గవ సభ్యుడు మరిపల్లి రాజగౌడ్ పాల్గొంటారన్నారు. లోకల్ కోర్టు ఉదయం 10.30 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు వుంటుందని తెలిపారు. ఈ అవకాశాన్ని విద్యుత్ వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని ఆపరేషన్ మెట్ పల్లి ఏడిఈ దురిశెట్టి మనోహర్ సూచించారు.

# 11 నుండి 21 వరకు యోగాపై శిక్షణ



**ఖమ్మం,జూన్ 10(నినాదం):** అంతర్జాతీయ యోగా దినోత్సవం వేడుకలలో భాగంగా ఈరోజు సర్దార్ పటేల్ స్టేడియం ప్రాంగణంలో స్తంభాద్రి సమాజ యోగా సమైక్య ఆధ్వర్యంలో పిరమిడ్స్ స్కెచ్ సొసైటీ మూమెంట్ సహకారంతో ధ్యానన కార్యక్రమం ప్రారంభమైంది. ఈ కార్యక్రమం ఈరోజు నుంచి జూన్ 21 అంతర్జాతీయ యోగా దినోత్సవం వరకు శిక్షణా తరగతులు జరుగుతాయి. ఈ కార్యక్రమం సంబద్రి సమాజ యోగా సమాఖ్య కన్వీనర్ వంజాకు లక్ష్మీనారాయణ, నిర్వాహకులు కాసిన ఆనంద్ ప్రసాద్, నిర్వహణతో పిరమిడ్ సొసైటీ ఖమ్మం పిరమిడ్ మాస్టర్స్ అధిక సంఖ్యలో పాల్గొన్నారుకార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆయుష్ మెడికల్ సీనియర్ ఆఫీసర్ కాకుమాను పద్మావతి, కె సిహెచ్ నరసింహారావు, బాబు నాయక్ డి పి ఎం, జిల్లా స్పోర్ట్స్ అధికారి సునీల్ కుమార్ రెడ్డి, యోగ నేచురపతి డాక్టర్ కనకలక్ష్మి, విశిష్ట అతిథి రిటైర్డ్ హైకోర్టు జస్టిస్ బి చంద్రకుమార్ పాల్గొన్నారు.

# హెచ్ఐవి ఎయిడ్స్గా మారకుండా నిరోధించవచ్చు

- హెచ్ఐవి పాజిటివ్ ఐతే టిబి వచ్చే అవకాశం వుంది
- హెచ్ఐవి సోకిన గర్భిణి డాక్టర్ సలహాను పాటిస్తే బిడ్డకు హెచ్ఐవి రాకుండా నివారించవచ్చు
- జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. బి. కళావతి బాయి




**ఖమ్మం,జూన్ 10(నినాదం న్యూస్):** డాక్టర్ సలహా ద్వారా హెచ్ఐవి ని ఎయిడ్స్ గా మారకుండా నిరోధించవచ్చని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కళావతి భాయ్ అన్నారు.మంగళవారం ఉదయం ఐ.డి.వో.సి లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో జిల్లా ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆధ్వర్యంలో ' జిల్లాలోని ఎన్.జి.వోలకు ఏర్పాటుచేసిన సమీక్షా సమావేశం జిల్లా అదనపు డిఎంహెచ్ఓ ( ఎయిడ్స్ అండ్ లెప్రసీ) డా.వెంకటరమణ అధ్యక్షతన ఏర్పాటు చేయగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి దా. బి. కళావతి బాయి ముఖ్య అతిథిగా పాల్గొని హెచ్.ఐ.వి / ఎయిడ్స్ వ్యాధి గురించి, ప్రజల్లో కల్పించాల్సిన అవగాహన గురించి పునశ్చరణ చేశారు.

**హెచ్ఐవి మూడు దశలను కలిగి ఉంటుంది:**

**-మొదటి దశ 1 :** కొంతమందికి హెచ్ఐవి సోకిన ఒకటి లేదా రెండు నెలల తర్వాత ఫ్లూ లాంటి లక్షణాలు వస్తాయి. ఈ లక్షణాలు తరచుగా ఒక వారం నుండి ఒక నెలలోపు తగ్గిపోతాయి.

**రెండవదశ:** దీర్ఘకాలిక దశ. క్లినికల్ జాప్యం తీవ్రమైనదశ తర్వాత,అనారోగ్యం అనిపించకుండా చాలా సంవత్సరాలు హెచ్ఐవి ఉండవచ్చు.ఈదశలో ఇతరులకు హెచ్ఐవి వ్యాప్తి చేస్తరు. ఈ దశను విండో పీరియడ్ అని కూడా అంటారు.

**మూడవ దశ :** ఎయిడ్స్ అనేది హెచ్ఐవి సంక్రమణలో అత్యంత తీవ్రమైన దశ. ఈ దశలో, 0 హెచ్ఐవి రోగనిరోధక శక్తిని తీవ్రంగా బలహీనపరుస్తుంది మరియు అవకాశవాద ఇన్ఫెక్షన్ల వల్ల అనారోగ్యా నికి గురిచేసే అవకాశం చాలా ఎక్కువ. హెచ్.ఐ.వి / ఏయిడ్స్ ను ప్రజల్లో అవగాహనా కల్పించడం ద్వారా నివారించవచ్చు. అపరిచితు లతో లైంగిక సంబందాలకు దూరంగా వుండడం, తప్పనిసరిగా కండోమ్ ఉపయోగించడం, వ్యక్తిగత కారణాల వల్లనే సోకుతుంది కాబట్టి వ్యక్తులు సరైన అవగాహనా కలిగి వుండడం చాలా ముఖ్యం. మీరు ప్రేమించే వారి ఆరోగ్యం కొరకు, మీ కొరకు జాగ్రత్త వహించండి' అని ప్రజలకు స్పష్టంగా చెప్పాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి దా. బి.కళావతి బాయి తెలిపారు.

కార్యక్రమంలో డిప్యూటీ డి.ఎం.హెచ్.వో డా. సైదులు, ప్రోగ్రాం అధికారులు డా. చందు నాయక్, డా. సి. బిందుశ్రీ ,డా. పి. రామారావు,డెమో సుబ్రహ్మణ్యం, స్టేట్ ప్రోగ్రాం మేనేజర్ ( ప్రిసన్స్ అండ్ ఓ.సి.ఎస్. ఇంటర్వెన్షన్ )వినోద్ సంగం, డిప్యూటి డెమో సాంబశివరెడ్డి, డి.పి.వో (ఎన్.హెచ్.ఎం.) దుర్గ, స్వచ్ఛంద సేవా సంస్థల మేనేజర్లు హలీం,ఏ. శంకర్, వై.ఆర్.జి. కేర్ లింక్ వర్కర్స్ స్కీం డి.ఆర్.పి. శివయ్య, జిల్లా ఏయిడ్స్ నివారణ మరియు నియంత్రం సిబ్బంది సి. సత్యకుమార్,ఎం.నాగయ్య, మహమూద్ అలీ, వీరయ్య, రామకృష్ణ, ప్రిజన్స్ అండ్ ఓ.సి.ఎస్. జిల్లా ప్రాజెక్ట్ కో ఆర్డినేటర్ సాయి కుమార్, జాగృతి సంస్థ డైరెక్టర్ కుముదిని, లింక్ వర్కర్స్ స్కీం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అమ్మ మాట... అంగన్‌వాడీ బాట



**నూతనకల్ జూన్ 10నినాదం న్యూస్:** ప్రవేట్ ప్లే స్కూల్ దీటుగా అంగన్వాడీ కేంద్రాల్లో చిన్నారుల కోసం ప్రభుత్వం సకల సౌకర్యాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుపోతుందని మంగళవారం యడవెల్లిలో అంగన్వాడీ బాట కార్యక్రమంలో పంచాయతీ అధికారి శశికళ,ఐసిడిఎస్ సూపర్ వైజర్ పద్మ పాల్గొని మాట్లాడారు. మూడు నుండి ఆరు సంవత్సరాల పిల్లలను అంగన్వాడీలో చేర్పించడం వలన పిల్లల్లో మానసిక ఉల్లాసం మరింత పెరుగుతుందని వారు తెలియజేశారు. పిల్లల పెరుగుతున్న వయసును గుర్తుంచుకొని వారికి ప్రాథమిక పాఠశాల పై అవగాహన కలిగే విధంగా అంగన్వాడీ పాఠశాలలో మాత్రమే నేర్పడం జరుగుతుందని వారు తెలియజేశారు. ఈనాటి కార్యక్రమంలో కార్యదర్శి చలమయ్య, అంగన్వాడి టీచర్లు, ఆయా, పిల్లలు ,పేరెంట్స్ పాల్గొన్నారు.

## దుప్పట్లు పంపిణీ



**నూతనకల్, జూన్ 10 నినాదం న్యూస్:** సమాజసేవ కార్యక్రమంలో పాలుపంచుకోవడం ప్రతి ఒక్కరి నైతిక బాధ్యతని తుంగతుర్తి అసెంబ్లీ కన్వీనర్ కాపరవి అన్నారు. మాజీ ఎమ్మెల్యే సంకినేని వెంకటేశ్వరరావు పుట్టినరోజు సందర్భంగా మంగళవారం మండల కేంద్రంలోని నూతనకల్ గ్రామపంచాయతీ కార్మికులకు బిజెపి ఆధ్వర్యంలో దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు కోమరయ్య, సంజీవరెడ్డి,వీరస్వామి, హనుమంతు, ఉప్పలయ్య, వెంకన్న,వెంకటరెడ్డి,నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## వాచ్‌మెన్ కుటుంబానికి పిఎసిఎస్ చైర్మన్ చేయూత



**మహాదేవపూర్ జూన్ 10(నినాదం న్యూస్):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లో నైట్ వాచ్ మెన్ గా పనిచేస్తున్న తుంగల లస్మయ్య గత పది రోజుల క్రితం మృతి చెందగా ఆయన కుటుంబానికి పిఎసిఎస్ చైర్మన్ చల్లా తిరుపతిరెడ్డి మంగళవారం ఆర్థిక సహాయంతో పాటు బియ్యం బస్తాని అందజేశారు. చనిపోయిన రోజున అంత్యక్రియల కోసం బ్యాంకు ద్వారా 15 వేల రూపాయలు అందజేయగా, దశదినకర్మల కోసం తన సొంతగా సహాయాన్ని అందజేశారు. ఆయన కుటుంబానికి అన్ని విధాల అండగా ఉంటానని భరోసానిచ్చారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ డైరెక్టర్లు ఇబ్రహీం, సమ్మయ్య, తిరుపతి రెడ్డి, సవిత శ్రీనివాస్, తోపాటు నాగరాజు, కృష్ణ, మల్లయ్య తోపాటు పలువురు పాల్గొన్నారు.

# త్రికూట త్రిలింగేశ్వరస్వామి ఆలయ భూమి కబ్జా

- హద్దులు ఏర్పాటు చేసి భూమిని రక్షించాలి
- కలెక్టరేట్‌లో గ్రామస్తుల ఫిర్యాదు





**వరంగల్, జూన్ 10 (నినాదం న్యూస్):** వరంగల్ జిల్లా ఖానాపురం మండలం ధర్మరావుపేట శివారు బాలుతండ గ్రామంలో గల త్రికూట త్రిలింగేశ్వరస్వామి ఆలయ భూములు ఆక్రమణకు గురికాకుండా హద్దులు ఏర్పాటు చేయాలని గ్రామస్థులు జిల్లా ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు. వరంగల్ జిల్లా కలెక్టర్ , జెడ్పిసీఈఓ , డీపీఓ , పురవాస్తుశాఖ అధికారులకు బాలుతండా వాసులు త్రికూట త్రిలింగేశ్వరస్వామి ఆలయ భూములపై విచారణ జరిపి హద్దులు ఏర్పాటు చేయాలని వినతి పత్రంలో కోరారు. ఈసందర్భంగా గ్రామస్థులు బానోత్ బాలక్రిష్ణ ,గుగులోత్ శ్రీను ,బోడ వెంకన్న,ఈరు ,కిషన్ లు మాట్లాడుతూ పురాతమైన శ్రీకూట శ్రీలింగేశ్వరస్వామి ప్రధాన ఆలయం ,కొంత దూరంలో నలు వైపుల ఉప ఆలయాలు ఉన్నాయి. ప్రధాన ఆలయం వదిలి చుట్టుప్రక్కల స్థలం ,ఉప ఆలయాలను ఆక్రమించి అక్రమంగా కొంతమంది సాగుచేస్తున్నారన్నారు. ఆలయ భూములను పరిరక్షించాల్సిన అధికారులు చూసిచూడనట్లుగా వ్యవహరించడంతో సుమారు 89 ఏకరాల భూమి అక్రమణకు గురైందని విమర్శించారు. ఆలయ భూములలో మట్టి పేరుతో జెసీబీలతో మట్టి పేరుతో గుప్తనిధుల త్రవ్వకాలు చేపడుతున్నారని అధికారల దృష్టికి తీసుకెళ్ళిన పట్టించుకోవడం లేదని విమర్శించారు. సుమారు1245లో కాకతీయ రాజులు నిర్మించిన శ్రీ త్రీకూట త్రీలింగేశ్వరస్వామి ఆలయం ఒకే ఆలయం మూడుదిక్కుల మూడు శివలింగాలు కలిగి ఉండడం దేశంలోనే ప్రత్యేకత స్థానం కలిగి ఉంది. ఆలయం నలువైపుల నాలుగు శక్తి ఉప ఆలయాలు ఉన్నాయి. అక్రమణకు గురైన స్థలంలో ఇటివల నాగదేవత విగ్రహం బయట పడడం విశేషం . ఆలయ భూములను కబ్జా చేసి దర్జాగా సాగు చేస్తున్నారన్నారు. రాజకీయాలకతీతంగా అన్ని వర్గాల ప్రజలు ఆలయ అభివృద్ధికి ,ఆలయ భూముల పరిరక్షణకు సహకరించాలని స్థానికులు కోరారు. దేశంలోనే ప్రత్యేకత కలిగిన శ్రీ త్రీకూట త్రీలింగేశ్వరస్వామి ఆలయ అభివృద్ధి పురవాస్తు శాఖ ,ఎండోమెంట్ అధికారులు దృష్టి సారించాలని కోరుతున్నారు. ఈకార్యక్రమంలో బానోత్ బాలక్రిష్ణ , గుగులోత్ శ్రీను ,బోడ వెంకన్న ,తెజావత్ లాలు, తెజావత్ దామోదర్ , పిల్లలమర్రి ఈర్య ,భూక్యలాలు ,గుగులోత్ రమేష్ ,జి.కిషన్ ,జి.రెడ్యా , రామన్న ,టి. రాజెందర్, దెవులా ,టి.కాంతి ,మంగ్యా ,అలువాల కిరణ్ ,కదిరె ఎల్లగౌడ్ తదితరులు ఉన్నారు.

## పిల్లలను ఒత్తిడి లేని వాతావరణంలో చదువుకోనిద్దాం



**మల్హర్, జూన్ 10 (నినాదం న్యూస్):** మల్హర్ మండలం కేంద్ర తాడిచెర్ల పరిధిలోని ఎస్సీ కాలనీ పాఠశాల బడిబాట కార్యక్రమం ఎస్సీ కాలనీ మరియు కాపురం గ్రామాలలో ప్రధానోపాధ్యాయులు అరుణ్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికై తమ వంతు బాధ్యతగా తమ పిల్లలను పాఠశాలలో చేర్పించడానికి విద్యార్థుల తల్లిదండ్రులు అంగీకరించడం జరిగింది. ఇంగ్లీష్ మీడియం లో బోధన ఉచిత .పాఠ్యపుస్తకాలు,రెండు జతల యూనిఫామ్స్,రుచికరమైన మధ్యాహ్న భోజనం అలాగే పాఠశాలలో నిర్వహించబడుతున్న వివిధ కార్యక్రమాలను మరియు గురుకులంలో సీటు సంపాదించిన విద్యార్థులను అభినందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు సురేష్ ,తల్లిదండ్రులు,గ్రామ ప్రజలు,విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది.

## ఐదేళ్లలోపు పిల్లలను అంగన్వాడీల్లో చేర్పించండి

- కలెక్టర్ ఇలా త్రిపాఠి



**నల్లగొండ ప్రతినిధి జూన్ 10 ( నినాదం న్యూస్):** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న పౌష్టికాహార పంపిణీ, పాఠశాల పూర్వ విద్య కార్యక్రమాల ద్వారా లబ్ధి పొందేందుకు 5 సంవత్సరాలలోపు పిల్లలందరినీ దగ్గర్లోని అంగన్వాడి కేంద్రాలలో నమోదు చేయించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి కోరారు. ఈ నెల 10 నుండి 17 వరకు నిర్వహిస్తున్న "అమ్మ మాట అంగన్వాడి బాట" కార్యక్రమంలో భాగంగా మంగళవారం నల్గొండ జిల్లా కేంద్రంలోని గొల్లగూడ 3 వ అంగన్వాడి కేంద్రం పరిధిలో చిన్న పిల్లలతో నిర్వహించిన ర్యాలీని జిల్లా కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు. మాట్లాడుతూ గర్భిణీస్త్రీలు, బాలింతలు, 6 నెలల నుండి 5 సంవత్సరాల లోపు ఉన్న పిల్లలు దగ్గర్లో ఉన్న అంగన్వాడీ కేంద్రాల్లో నమోదు కావాలని, ప్రభుత్వం వీరికోసం ప్రతిష్టాత్మకమైన పథకాలను అమలు చేస్తున్నదని,ప్రత్యేకించి చిన్న పిల్లలు, బాలింతలకు పౌష్టికాహార పంపిణీ, చిన్నపిల్లలకు పాఠశాల పూర్వ విద్యలో భాగంగా నేర్చుకోవాల్సిన అంశాలు తరగతి గదిలో నేరుగా విద్యనందించే విధానం కాకుండా, తొలిమెట్టు ఎలా ఉండాలన్న దానిపై ఏం బోధించాలనే దానిపై అంగన్వాడీ కేంద్రాల ద్వారా నేర్పించడం జరుగుతుందన్నారు. ఇందుకుగాను రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖ, విద్యాశాఖ ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి కార్యక్రమాలను రూపొందిచాయని, వీటిని అంగన్వాడి స్థాయిలో అమలు చేయడం జరుగుతుందన్నారు .అందువల్ల తప్పనిసరిగా 5 సంవత్సరాలలోపు పిల్లలను స్థానికంగా ఉన్న అంగన్వాడీ కేంద్రాల్లో నమోదు చేయాలని ఆమె పునరుద్ఘాటించారు. జిల్లా సంక్షేమ అధికారి కృష్ణవేణి, సిడిపివో హరిత, స్థానిక ప్రజా ప్రతినిధులు సుభాష్, తదితరులు ఈ ర్యాలీలో పాల్గొన్నారు.

## ప్రభుత్వ సహాయం.. బ్యాంకర్ల నిర్లక్ష్యం

- యూనియన్ బ్యాంక్ తీరుపట్ల బాధితురాలి ఆవేదన



**మహాదేవపూర్ జూన్ 10(నినాదం న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వానికి రోగులు ఆసుపత్రి బిల్లులను అందజేసిన తర్వాత ఇచ్చే సీఎంఆర్ఎఫ్ చెక్కును మహాదేవపూర్ మండల కేంద్రంలోని యూనియన్ బ్యాంక్ సిబ్బంది నిర్లక్ష్యంతో గడువు తీరిన చెక్కుగా మిగిలిపోయింది. బాధితు రాలు మండల కేంద్రానికి చెందిన ఎరవెల్లి భాగ్యలక్ష్మి తెలిపిన వివరాల ప్రకారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రంలోని యూనియన్ బ్యాంకు లో గత రెండు నెలల క్రితం రాష్ట్ర ప్రభుత్వం అందించిన సీఎంఆర్ఎఫ్ 60 వేల రూపాయల చెక్కును బ్యాంకులో వేశానని, కాగా ప్రభుత్వం అందించిన చెక్కు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాది అది నా ఖాతాలో జమ చేయడానికి మహదేవపూర్ యూనియన్ బ్యాంకు లో వేయగా వారం లేదా పది రోజుల్లో నీ ఖాతాలో డబ్బులు జమవుతాయని బ్యాంక్ అధికారులు తెలిపినట్లు ఆమె అన్నారు. అయితే 15 రోజులకు ఒకసారి బ్యాంకుకు వెళ్లి నా ఖాతాలో డబ్బులు జమ అయ్యాయా అని అడుగుతున్నానని బ్యాంకు సిబ్బంది మాత్రం ఏలాంటి డబ్బులు జమ కాలేదని చెబుతున్నారని తెలిపారు. కాగా మం గళవారం రోజున బ్యాంకు వారిని నిల దీయగా ఆ చెక్కు బ్యాంకు లోనే ఉంచుకొని క్లియరెన్స్కు పంపకపో వడంతో రాష్ట్ర ప్రభుత్వం తమకు సహాయం చేసిన చెక్కు కాస్త గడువు తీరిపోయిందని ఇదేంటని బ్యాంక్ అధికారులను ప్రశ్నిస్తే పొంతన లేని సమాధానాలు చెబుతున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. అంతేకాకుండా ఈ చెక్కు మళ్లీ డేట్ మార్పించుకొని రండి అంటూ ఉచిత సలహాలు అందజేస్తున్నారే తప్ప వారి నిర్లక్ష్యాన్ని మాత్రం కప్పిపుచ్చుకునే ప్రయత్నం చేస్తున్నారని ఆమె ఆరోపించారు. యూనియన్ బ్యాంక్ సిబ్బంది తీరు పట్ల పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం అందించిన సహాయాన్ని బ్యాంక్ అధికారుల నిర్లక్ష్యానికి తాము బలైయ్యామని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు.




# బీఆర్ఎస్ పార్టీతోనే నర్సంపేట అభివృద్ధి



**నర్సంపేట, జూన్ 10(నినాదం):** బీఆర్ఎస్ పార్టీ తోనే నర్సంపేట మున్సిపాలిటీ అభివృద్ధి జరిగిందని రాష్ట్ర రైతు సమన్వయ సమితి మాజీ డైరెక్టర్ రాయిడి రవీందర్ రెడ్డి అన్నారు.బిఆర్ఎస్ పట్టణ పార్టీ అధ్యక్షుడు నాగల్లి వెంకట్ నారాయణ గౌడ్ అధ్యక్షతన సిటిజెన్ క్లబ్ లో నర్సంపేట పట్టణ వార్డు ముఖ్యులు, క్లస్టర్ బాధ్యులతో పార్టీ సమావేశం మంగళవారం నిర్వహించడం జరిగింది.ఈ సందర్బంగా రవీందర్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 6 గ్యారంటీలు 420 హామీలను నెరవేర్చలేదన్నారు.రేవంత్ రెడ్డి సర్కార్ పట్ల ప్రజలు తీవ్ర వ్యతిరేకతతో ఉన్నారన్నారు. స్థానిక కాంగ్రెస్ నాయకుల అరాచకాలను ప్రజలలోకి తీసుకెళ్లాలన్నారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 18 నెలలు గడిచిన మున్సిపాలిటీ అభివృద్ధికి ఒక రూపాయి నిధులు కూడా తీసుకురాలేదన్నారు. అశాస్త్రీయంగా గ్రామాలను మున్సిపాలిటీలో కలిపారు ప్రజలతో ఎలాంటి అభిప్రాయం తీసుకోలేదన్నారు. రాజకీయంగా ఎదుర్కోలేక కుట్ర పూరితంగా వార్డుల విభజన చేశారని ఆరోపించారు.ప్రజల అభిప్రాయాల కు భిన్నంగా వార్డుల విభజన జరిగిందన్నారు.వార్డుల వారీగా కేటాయించిన ఓటర్ల సంఖ్యలో తీవ్ర వ్యత్యాసం కనిపిస్తుందన్నారు.అధికారులు,అదికార పార్టీ నాయకుల ఒత్తిళ్లకు లోను కాకుండా విభజనను పునఃసమీక్షించి శాస్త్రీయ పద్ధతిలో వార్డుల విభజన జరగాలన్నారు.నిజమైన పేదలకు,అర్హులకు సంక్షేమ పథకాలు అందడం లేదన్నారు.పేదలను మభ్యపెట్టి లబ్ది పొందాలనుకుంటున్నారు. భవిష్యత్తులో పార్టీ కార్యకర్తలు, నాయకులు సమిష్టిగా కలిసికట్టుగా పనిచేసి పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని రవీందర్ రెడ్డి తెలిపారు.

ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు లెక్కల విద్యాసాగర్ రెడ్డి,మండల పార్టీ అధ్యక్షులు నామాల సత్యనారాయణ, క్లస్టర్ బాధ్యులు మోతే జయపాల్ రెడ్డి,మచ్చిక నరసయ్య,బండి రమేష్ ,రాంప్రసాద్,కడారి కుమారస్వామి,బండి ప్రవీణ్, పట్టణ ప్రధాన కార్యదర్శి వెన్నుముద్దల శ్రీధర్ రెడ్డి,మహిళా విభాగం అధ్యక్షురాలు వాసం కరుణ, మాజీ కౌన్సిలర్స్,పట్టణ కమిటీ బాధ్యులు,వార్డు అధ్యక్షులు,యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులలో నైపుణ్యం పెంపొందించేందుకు ఉపాధ్యాయులు కృషిచేయాలి



**నర్సంపేట,జూన్ 10(నినాదం):** విద్యార్థుల్లో నైపుణ్యం పెంపొందించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాదవరెడ్డిఅన్నారు. నర్సంపేట నియోజకవర్గం లోని చెన్నారావుపేట మండలం జల్లి గ్రామంలోని రైతువేదిక లొ గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ (డిఆర్డిఏ )వరంగల్ జిల్లా వారి ఆధ్వర్యంలో స్నేహ వేసవి సెలవుల ముగింపు కార్యక్రమం మంగళవారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదులుగా నర్సంపేట శాసన సభ్యులు దొంతి మాధవ రెడ్డి, వరంగల్ జిల్లా కలెక్టర్ డా.సత్య శారద దేవి, వరంగల్ జిల్లా అడిషనల్ కలెక్టర్ బీ.సంధ్య రాణి, డిఆర్డిఓ జిల్లా అధికారి కౌసల్య దేవిలు పాల్గొన్నారు.ఈ సందర్బంగా శాసనసభ్యులు దొంతి మాట్లాడుతూ విద్యా రంగానికి తెలంగాణా రాష్ట్ర ప్రజా ప్రభుత్వం ఎనలేని కృషి చేస్తున్నదన్నారు.ఈ కార్యక్రమం లో నర్సంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్,చెన్నారావుపేట మాజీ ఎంపీపీ అంద్రా వీరారెడ్డి,ఎంఈఓ, ఎంపీడిఓ,ప్రభుత్వ అధికారులు. విద్యార్థినిలు, వారి తల్లి తండ్రులు పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ వేడుకలకు ఏర్పాట్లు



**చింతపల్లి, జూన్ 10 (నినాదం న్యూస్):** ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించడం కోసం అన్ని గ్రామాల్లో ఏర్పాట్లు చేస్తున్నట్లు ఎమ్మార్పీఎస్ దేవరకొండ మండల ఇన్చార్జి బొజ్జ చిన్న మాదిగ తెలిపారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు జులై 7వ తేదీన ఆవిర్భావ దినోత్సవ వేడుకలను నిర్వహించడానికి ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ప్రతి గ్రామంలో ఎమ్మార్పీఎస్ నాయకులు దిమ్మెలు లేని చోట దిమ్మెలు నిర్మించాలని, వేడుకలను ఘనంగా నిర్వహించాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో ఎం ఎస్ పి.దేవరకొండ నియోజకవర్గం ఇన్చార్జ్ మారుపాక గోపాల్ మాదిగ, దేవరకొండ నియోజకవర్గ ఎంఎస్ఎఫ్ ఇన్చార్జ్ నల్ల శ్రీకాంత్ జాంభవ్, కొత్తమ్ శేఖర్ మాదిగ, ముదిగొండ సిద్దు మాదిగ, కొత్తం సాయి మాదిగ, కొత్తం వీరేశం మాదిగ, కొత్తం శ్రీకాంత్ మాదిగ, గుర్జిగాల రవి, బిక్షపతి బాలు, తదితరులు పాల్గొన్నారు.

## పంటలలో రసాయన ఎరువులు వాడకం తగ్గించాలి

- ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి



**నర్సంపేట, జూన్ (నినాదం):** పంటలలో రసాయన ఎరువుల వాడకం తగ్గించాలని నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాదవరెడ్డి అన్నారు.నర్సంపేట నియోజకవర్గం ఖానాపూర్ మండల కేంద్రంలో ప్రొ.జయశంకర్ వ్యవసాయ యూనివర్సిటీ, వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతులకు అవగాహన సదస్సు మంగళవారం నిర్వహించారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ,కలెక్టర్ సత్యశారద పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మాట్లాడుతూ రబీ సీజన్ లో నాట్లు బాగా ఆలస్యంగా వేయడంతో ఖానాపూర్ మండలంలో ధాన్యం కోతకు ఆలస్యంగా వస్తుందన్నారు.తద్వారా అకాల వర్షాలతో రైతులు నష్టపోతున్నారని, కొనుగోలు కేంద్రాలలో కూడా ఇబ్బందులు జరుగుతున్నాయన్నారు. వీటిని అధిగమించాలంటే ఖరీఫ్ సీజన్ లోనే నాట్లు ముందుగా వేసి పంటలను ముందుకు జరిపి వేయాలని రైతులను కోరారు.జూలై మొదటి వారంలో నాట్లు వేసేందుకు అనుగుణంగా సాగునీటిని విడుదల చేయాలని ఇరిగేషన్ అధికారులను ఎమ్మెల్యే దొంతి ఆదేశించారు. కార్యక్రమంలో యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ అల్దాస్ జనయ్య ,మార్కెట్ చైర్మన్ పాలాయి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.


## కూరగాయలు, చేపల మార్కెట్లకు తాళాలు

- ఇబ్బందులు పడుతున్న ప్రజలు
- పట్టించుకోని అధికారులు




**వనపర్తి ప్రతినిధి, జూన్ 9(నినాదం న్యూస్):** వనపర్తి జిల్లా కేంద్రంలోని కమాన్ చౌరస్తా సమీపంలో ఉన్న కూరగాయలు, చేపల మార్కెట్ వినియోగంలో లేకపోవడంతో పట్టణ ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. కూరగాయల మార్కెట్, చేపల మార్కెట్ ను మాజీ ఎంపీ రావుల చంద్రశేఖర్ రెడ్డి హాయాంలో బ్రిడ్జి పక్కన నిర్మాణాలు చేపట్టారు. పట్టణంలో అందరికీ అందుబాటులో కూరగాయలు, చేపల మార్కెట్ ఉంటుందనే ఉద్దేశంతో ఏర్పాటు చేసిన మార్కెట్ లను వినియోగంలోకి తీసుకురావడంలో మున్సిపల్ అధికారులు విఫలం చెందారనే ఆరోపణలు ఉన్నాయి. చేపల మార్కెట్ లో చేపలు విక్రయాలు జరపకుండా రోడ్లపైనే చేపలను అమ్మడంతో ప్రజలు, వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. దీంతోపాటు చేపలను అక్కడే కొట్టి ఇవ్వడంతో రోడ్లపై వెళ్లే వారికి చేపల వ్యర్థాలతో దుర్వాసన వస్తున్నది. కూరగాయలు రోడ్లపైనే విక్రయించడంతో రోడ్లపై ట్రాఫిక్ అంతరాయం ఏర్పడుతున్నదని పలువురు ఆరోపిస్తున్నారు. 'అన్నీ ఉన్న అల్లుడి నోట్లో శని అన్నట్లు' కూరగాయలు, చేపలు అమ్ముకునేందుకు అన్ని సౌకర్యాలుతో కూడిన మార్కెట్ లు ఉన్న వాటిని మున్సిపల్ అధికారులు వినియోగంలోకి తేకపోవడంతో పట్టణ ప్రజలకు ఇబ్బందులు తప్పడం లేదు. ట్రాఫిక్ కు అంతరాయం కలిగిస్తూ రోడ్లపై అమ్మకాలు కొనసాగించి వ్యర్థాలు అక్కడే వదిలివేయడంతో నిత్యం ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఇంత జరుగుతున్న మున్సిపల్ అధికారులు ఎందుకు పట్టించుకోవడం లేదనే అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు స్పందించి రోడ్లపై కూరగాయలు, చేపల విక్రయాలు జరపకుండా చూడాలని, నిరుపయోగంగా ఉన్న కూరగాయలు, చేపల మార్కెట్ లను వినియోగంలోకి తీసుకొచ్చి ప్రజల ఇబ్బందులు తొలగించాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

## పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించండి



**మహాముత్తారం జూన్ 10, (నినాదం న్యూస్):** బడీడు పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి నాణ్యమైన విద్యను అందుకోవాలని ఎంఈఓ మండల రవీందర్ రెడ్డి కోరారు. మంగళవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండలం నిమ్మగూడెం ప్రాథమికోన్నత పాఠశాలలో బడిబాట కరపత్రాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల పట్ల తల్లి దండ్రులకు నమ్మకం కలిగించాలని చెప్పారు. ప్రయివేట్ పాఠశాలకు వెళ్లే విద్యార్థులను గుర్తించి ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని అన్నారు. ప్రాథమికోన్నత స్థానిక పాఠశాలలో ఒకటో తరగతి నుండి ఏడో తరగతి వరకు ఇంగ్లీష్ మీడియంలో ఉచిత విద్య బోధన జరుగుతుందని, ప్రతిఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగ పరుచుకోవాలని అన్నారు. బడిబాట నమోదు రిజిస్టర్ పరిశీ లించారు. ఈ కార్యక్రమంలో ప్రధానో పాధ్యాయులు పాపయ్య, ఉపాధ్యాయులు, అంగన్వాడి టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కె.వి.రెడ్డి జన్మదిన వేడుకలు





**చింతపల్లి, జూన్ 10(నినాదం న్యూస్):** మండల కేంద్రంలో సిరి మహాలక్ష్మి ఇన్ఫ్రా డెవలపర్స్ మేనేజింగ్ డైరెక్టర్ కెవి రెడ్డి జన్మదిన వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన శ్రేయోభిలాషులు, మిత్రులు కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. అనంతరం స్థానిక ఆదర్శ వృద్ధాశ్రమంలో వృద్ధులకు పండ్లు, బ్రెడ్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వింజమూరు మాజీ సర్పంచ్ దండేట్ కార్ లలితా మోహన్, సంస్థలో పనిచేస్తున్న ఉద్యోగులు కంబాలపల్లి సైదులు, ఏర్పుల శ్రీనివాస్, ఆరెకంటి జగన్, ఏర్పుల జంగయ్య, తదితరులు పాల్గొన్నారు.

## యూత్ కాంగ్రెస్ సంబరాలు



**మల్హర్, జూన్ 10 (నినాదం న్యూస్):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మల్హార్ కొయ్యూరు మండల కేంద్రంలో జిల్లా ఎస్టి సెల్ ప్రధానకార్యదర్శి లాకావత్ సవేందర్ ఆధ్వర్యంలో దుద్దిల్ల శ్రీనుబాబు, తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీగా నియమితులైన సందర్భంగా బాణసంచా పేల్చి, స్వీట్లు పంపిణీ చేసి పెద్ద ఎత్తున సంబరాలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్టి సెల్ ప్రధానకార్యదర్శి లాకావత్ సవేందర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం లోకి రావడానికి కష్టపడ్డ ప్రతి ఒక్కరిని అధిష్టానం గుర్తిస్తుంది అనడానికి ఇదే నిదర్శనం అన్నారు. గత పదేళ్లుగా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి మా ప్రియతమ నేత, ప్రజా ఆపద్బాంధవుడు దుద్దిళ్ళ శ్రీను బాబు పార్టీ విజయం కొరకు ఎంతో కష్టపడి పని చేశారని వారి కష్టానికి తగ్గ ప్రతిఫలం అధిష్టానం గుర్తించిందని హర్షం వ్యక్తం చేసారు. శ్రీనుబాబు ఇలాగే క్రియాశీలకంగా కాంగ్రెస్ పార్టీలో పని చేస్తూ ఇంకనూ ఉన్నతమైన పదవులను అలంకరించాలని ఆ దేవుణ్ణి కోరుకుంటున్నామని అన్నారు. అలాగే ఎస్సీ ,ఎస్టీ ,బీసీ, వర్గాలకు, మంత్రి వర్గంలో చోటు కల్పించి నందుకు కాంగ్రెస్ పార్టీ పూర్తి అధిష్ఠానానికి హృదయ పూర్వక ధన్యవాదాలు తెలిపారు.. అలాగే నూతన మంత్రులకు గడ్డం వివేక్, వెంకటస్వామి, అడ్లూరి లక్ష్మణ్, వాకిటి శ్రీహరి, డిప్యూటీ స్పీకర్ రామ్ చంద్రు నాయక్, శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో మాజీ కో ఆప్షన్ కలిమోద్దీన్, వార్డుమెంబెర్ ఎడ్ల రామ్,సీనియర్ నాయకులు మల్లారెడ్డి, బాపురెడ్డి, ఇషక్,స్వామి,మహేందర్,రవి, యూత్ కాంగ్రెస్ నాయకులు దేవేందర్,ఉమేష్, సర్జన, శ్యామల్, కిక్, బబ్లు,లక్ష్మణ్ చిన్నబాస్, రాహుల్, తిరుమల్ తదితరులు పాల్గొన్నారు.

## బొంతు రామ్మోహన్‌కు శుభాకాంక్షలు తెలిపిన నాగిళ్ల బాల్ రెడ్డి



**నాచారం, జూన్ 10 ( నినాదం న్యూస్) :** తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన యువ నాయకుడు తెలంగాణ తొలి మేయర్ బొంతు రామ్మోహన్ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులుగా ఎన్నికైన సందర్భంగా కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ తో కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన ఏఎంసీ డైరెక్టర్ నాగిళ్ల బాల్ రెడ్డి. ఈ కార్యక్రమంలో బత్తుల శ్రీకాంత్ యాదవ్, గద్దల క్రాంతి కుమార్, భాను తదితరులు పాల్గొన్నారు.

## అన్ని మతాలకు సమాన ప్రాముఖ్యత

- కూన శ్రీశైలం గౌడ్



**కుత్బుల్లాపూర్, జూన్ 10 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం సూరారం డివిజన్ షాపూర్ నగర్ లో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ తన నివాసం వద్దకు వచ్చిన లెనిన్ నగర్, భూదేవిహిల్స్ ప్రజలతో కలిసి హిందూ, ముస్లిం మతాల మధ్య నెలకొన్న స్మశానవాటిక సమస్యను సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరించారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి అన్ని మతాలకు సమాన ప్రాముఖ్యత ఉంటుందని పేర్కొన్నారు. లెనిన్ నగర్,భూదేవిహిల్స్ ప్రజలు మతాల మధ్య విబేధాలు కలగకుండా ఐకమత్యంగా ఉండాలని సూచించారు. ఉన్నత అధికారులతో మాట్లాడి, అతి త్వరలో అందరి సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం ప్రజలు, సంక్షేమ సంఘాల నాయకులు,మహిళ సంఘాలు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ఇష్టపడి చదవండి లక్ష్యాన్ని సాధించండి

- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి సేవలు అభినందనీయం
- బంగారు భవిష్యత్తుకి ఇంటర్మీడియట్ అత్యంత కీలకకం
- సంగారెడ్డి కలెక్టర్ వల్లూరి క్రాంతి





**పటాన్‌చెరు, జూన్ 10 (నినాదం న్యూస్):** విద్యార్థి జీవితంలో లక్ష్యం అనేది అత్యంత కీలకమని ఇష్టపడి చదివితే సాధించలేనిది ఏదీ లేదని చదువు అనే ఆయుధం ద్వారా జీవితంలో ఉన్నత శిఖరాలు అధిరోహించవచ్చని సంగారెడ్డి జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి తెలిపారు. పటాన్ చెరు డివిజన్ పరిధిలోని జీఎంఆర్ ఫంక్షన్ హాలులో.. పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పదవ తరగతి వార్షిక ఫలితాల్లో అత్యుత్తమ ప్రతిభ ఘనపరిచిన విద్యార్థులకు నగదు పురస్కారాల పంపిణీ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి, జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ కుమార్, జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర్లు ముఖ్య అతిథులుగా హాజరై.. పురస్కారాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా కలెక్టర్ క్రాంతి మాట్లాడుతూ.. పదవ తరగతి ఫలితాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విద్యార్థులను ప్రోత్సహిస్తూ కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తున్నామని ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి తెలిపిన వెంటనే సంతోషం వ్యక్తం చేసి కార్యక్రమానికి హాజరు కావడం జరిగిందని తెలిపారు. తాను విద్యార్థి దశలోనే కలెక్టర్ కావాలన్న లక్ష్యం ఏర్పరచుకొని అందుకు అనుగుణంగా ప్రణాళిక సిద్ధం చేసుకుని లక్ష్యాన్ని సాధించానని విద్యార్థులకు వివరించారు. లక్ష్య సాధనలో ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కోవడంతోపాటు నిరాశ నిస్పృహలు సైతం ఎదురయ్యాయని తెలిపారు. ప్రతి విద్యార్థి జీవితంలో లక్ష్యాన్ని ఏర్పరుచుకోవాలని.. అప్పుడే ఉన్నత శిఖరాలు అధిరోహించడం సాధ్యమవుతుందని తెలిపారు. ప్రతి సబ్జెక్టును ఇష్టపడి చదువుతూ బలమైన పునాది ఏర్పరచుకోవాలని కోరారు. విద్యార్థి జీవితంలో ఇంటర్మీడియట్ అనేది అత్యంత కీలకమని దీని ఫలితాల ఆధారంగానే మనం ఏం సాధించాలనుకున్నామో స్పష్టత లభిస్తుందన్నారు. విద్యార్థి లక్ష్యసాధనలో ఉపాధ్యాయులు మెంటర్ పాత్ర పోషించాలని.. తల్లిదండ్రులు ప్రతి అడుగులో తోడుగా నిలవాలని కోరారు. పటాన్ చెరు నియోజకవర్గంలో ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి విద్యార్థుల సంక్షేమానికి స్థానిక ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి చేస్తున్న సేవలను ఆమె ప్రశంసించారు. ప్రధానంగా పదవ తరగతి పరీక్షల సమయంలో విద్యార్థులలో మానసిక ధైర్యం పెంపొందించేందుకు వ్యక్తిత్వ వికాస నిపుణులచే మోటివేషనల్ తరగతులతో పాటు, పరీక్ష సామాగ్రి అందించడంతోపాటు ఫలితాలు వెలువడిన అనంతరం నగదు పురస్కారాలు పంపిణీ చేయడం ప్రశంసనీయమన్నారు. ప్రభుత్వ పాఠశాల బలోపేతానికి ఇటీవల 30 కోట్ల రూపాయలతో వివిధ అభివృద్ధి పనులు చేపట్టామని తెలిపారు. సంగారెడ్డి జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ కుమార్ మాట్లాడుతూ.. విద్యార్థులు చదువుతోపాటు సమాజంలోని అన్ని అంశాలపై అవగాహన పెంపొందించుకోవాలని కోరారు. బీహార్ రాష్ట్రంలోని.నిరుపేద కుటుంబం నుండి వచ్చిన తాను ఐపీఎస్ సాధించాలన్న లక్ష్యంతో విద్యార్థి దశ నుండే ప్రణాళికాబద్ధంగా చదువుతూ లక్ష్యాన్ని సాధించానని తెలిపారు. కల కలగా మిగిలిపోకూడదని.. దాని సాధనకు నిరంతర కృషి అవసరమని తెలిపారు. పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ.. మినీ ఇండియా గా పేరుందిన పటాన్ చెరు నియోజకవర్గంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలో అత్యధిక శాతం నిరుపేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారని తెలిపారు. ప్రతి విద్యార్థి ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్న లక్ష్యంతో.. గత దశాబ్ద కాలంగా ప్రతి ఏటా పదవ తరగతి విద్యార్థులకు వ్యక్తిత్వ వికాస నిపుణులచే మోటివేషనల్ తరగతులు నిర్వహించడంతోపాటు పరీక్షల సమయంలో పరీక్ష సామాగ్రిని అందిస్తూ వారికి తోడుగా నిలుస్తున్నామని తెలిపారు. పదవ తరగతి ఫలితాల్లో అత్యుత్తమ ఫలితాలు సాధించిన. విద్యార్థినీ విద్యార్థులకు నగదు పురస్కారాలు అందజేస్తూ వారిని ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. నియోజకవర్గంలోని వివిధ పాఠశాలలకు చెందిన 450 మంది విద్యార్థులకు మొదటి బహుమతి 3 వేల రూపాయలు, ద్వితీయ బహుమతి రెండు వేల రూపాయలు, తృతీయ బహుమతి ఒక వెయ్యి రూపాయల చొప్పున తొమ్మిది లక్షల రూపాయల నగదు పురస్కారాలు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. భవిష్యత్తులోనూ. విద్యార్థులకు సంపూర్ణ సహకారం అందిస్తామని తెలిపారు. నిరుపేద కుటుంబాల నుండి వచ్చిన వ్యక్తులు ప్రభుత్వ పాఠశాలల్లో చదివి నేడు కలెక్టర్లుగా, ఐపీఎస్ అధికారులుగా ఉద్యోగాలు సంపాదించి ప్రతి ఒక్కరికి ఆదర్శప్రాయంగా నిలుస్తున్నారని తెలిపారు.

నేటి తరం యువత పెడదారి పట్టకుండా జీవితంలో ఉన్నత స్థానాలను చేరుకోవాలని అభిలాషించారు. అనంతరం విద్యార్థినీ విద్యార్థులకు నగదు పురస్కారాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణులు శ్రీనివాస్.. వివిధ అంశాలపై విద్యార్థులకు తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని మాజీ ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, తల్లిదండ్రులు, విద్యార్థినీ విద్యార్థులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి గారూ.. ఇకనైనా స్పందించండి

- ఈతను పాఠ్యాంశంలో చేర్పించండి
- గాంధీభవన్‌లో వినతిపత్రం అందజేసిన కోలా రవీందర్ ముదిరాజ్



**కుత్బుల్లాపూర్, జూన్ 10 (నినాదం న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందిస్తూ విద్యార్థులకు విద్యార్థి దశ నుండే ఈతను నేర్చుకునేలా ప్రోత్సహించుటకు ఈతను ఒక పాఠ్యాంశముగా చేర్చాలని పర్యావరణ ప్రేమికుడు సామాజిక సేవా కార్యకర్త కోలా రవీందర్ ముదిరాజ్ కోరార్. మంగళవారం గాంధీభవన్ లో ప్రజల సమస్యలపై వినతి పత్రాలు తీసుకుంటున్న సందర్భంగా ఆగ్రో ఇండస్ట్రియల్ చైర్మన్ కాసుల బాలరాజు, వక్స్ బోర్డ్ చైర్మన్ అజ్మతుల్లా కు కోల రవీందర్ ముదిరాజ్ వినతిపత్రం అందజేశారు. ఈతను పాఠ్యాంశంలో చేర్చే విధంగా ముఖ్యమంత్రిని ఒప్పించాలని విద్యాశాఖ ఉన్నతాధికారులు ప్రత్యేక చొరవ చూపాలని కోరారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరికలు..



**కుత్బుల్లాపూర్, జూన్ 10 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజుల రామారం 125 డివిజన్ తమిళ్ బస్తీ కు చెందిన పలువురు హుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలను హనుమంత రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. తమిళ బస్తీకి చెందిన కాశీ మని, రాజేందర్, కృష్ణ, శాంతి, సెల్వి, సుగుణ, నాగేంద్ర, రోజా, మేరీ, గోవిందస్వామి, రవి, నాగలక్ష్మి, నాగమణి, మూర్తి, మౌనిక, శ్రీను, మనీ, శాంతమ్మ, బాలు చారి, ఎమ్ శివ కుమార్, ఇంద్రమ్మ, సజ్జమ్మ, కాలప్ప , శివకుమార్, శ్రీను, సురేష్, విజయలతో పాటు 100 మంది వివిధ పార్టీల నాయకులు డి శ్యామ్ ఆధ్వర్యంలో కొలన్ హన్మంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరడంతో ఆయన చేరిన వారం దరికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు, సీనియర్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## పెంచిన బస్‌పాస్ చార్జీలు తగ్గించాలి

- పిడిఎస్ యూ చేవెళ్ల డివిజన్ కార్యదర్శి బొజ్జి శ్రీకాంత్



**చేవెళ్ల, జూన్ 10(నినాదం న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల బస్ పాస్ చార్జీలను పెంచడం విద్యార్థులను విద్య రంగానికి దూరం చేయడానికి కుట్రని పిడిఎస్యు చేవెళ్ల డివిజన్ కార్యదర్శి బుజ్జి శ్రీకాంత్ అన్నారు. ఈ నేపథ్యంలో వారు మాట్లాడుతూ ప్రభుత్వాలు విద్యార్థుల పట్ల ఇంత కర్కశంగా వ్యవహరించడం సరికాదని, రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పెంచిన విద్యార్థుల బస్ పాస్ చార్జీలను తగ్గించాలి. ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ, వివిధ వర్గాల పేద ప్రజల విద్యార్థులకు ఉచిత బస్ పాస్ సౌకర్యం కల్పించాలని. ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం గా ( పిడిఎస్ యు) డిమాండ్ చేస్తున్నాం. ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో విద్యార్థులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి. ప్రస్తుతం 1150 ఉన్న స్టూడెంట్స్ పాస్ ఆర్డినరీ బస్సు రేట్లు 1400కు పెంచడం.1300 ఉన్న మెట్రో ఎక్స్ప్రెస్ పాసులను 1600లకు పెంచడం. 1450 ఉన్న మెట్రో డీలక్స్ పాసు 1800 పెంచడం విద్యా సంవత్సరం ప్రారంభానికి ముందు పేద విద్యార్థుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం శాపంగా మారింది అన్నారు .విద్యా భరోసా కార్డు ఐదు లక్షలు, ప్రతి విద్యార్థిని విద్యార్థికి ఫ్రీ ఇంటర్నెట్ సౌకర్యం. ప్రతి మండలానికి అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో కూడిన పాఠశాల ఏర్పాటు చేస్తామని ఉచిత ట్రాన్స్పోర్ట్ సౌకర్యం కల్పిస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ హామీని నిలబెట్టుకోవాలి.అమ్మాయిలకు ఉచిత ఎలక్ట్రిక్ స్కూటీలు ఇంటర్ పాస్ అయిన వారికి 25000 డిగ్రీలు పాస్ 50000 పీజీ పాసైన వారికి 1,00,000 పోస్ట్ గ్రాడ్యుయేట్ పూర్తయిన వారికి?1,50,000 వంద రోజుల్లో అమలు చేస్తామని చెప్పి చెయ్యలేదు. ప్రభుత్వం ఇప్పటికైనా విద్యారంగానికి అధిక నిధులు కేటాయించి విద్యారంగాన్ని రక్షణ చేసి కనీస సౌకర్యాలు కల్పించాలి. లేకపోతే పిడిఎస్యు విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని అన్నారు.

## ఘనంగా విడగొట్టి ఎల్లయ్య వర్ధంతి

- ఎల్లయ్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన కార్పొరేటర్ శేషగిరి



**కుత్బుల్లాపూర్, జూన్ 10 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం డివిజన్ బాలయ్య నగర్ వ్యవస్థాపకులు ఇడగోటి ఎల్లయ్య ఏడవ వర్ధంతి వేడుకలు కుటుంబ సభ్యులు ఆత్మీయులు అభిమానుల మధ్య ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి నేత డివిజన్ కార్పొరేటర్ రావుల శేషగిరి ఇడిగోటి ఎల్లయ్య విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ బాలయ్య నగర్ ఏర్పాటు కోసం ఇడగోటి ఎల్లయ్య సేవలు మరువలేని అన్నారు. కాలనీ ఏర్పాటులో కలిగిన అనేక ఒడిదుడుకులను అధిగమించి ఎటువంటి రాజకీయ ఒత్తిళ్లకు తలుగకుండా ఎంతో దీక్షతో కాలనీనీ ఏర్పాటు చేసిన ఘనత ఎల్లయ్యకే దక్కిందన్నారు. ఎల్లయ్య కుమారుడు నగేష్, తిరుపతి కుటుంబ సభ్యులు, ఇతర సభ్యులందరూ సమన్వయంతో ఉండి బాలయ్య నగర్ లోని సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ కాలనీలో మౌలిక సదుపాయాలు కల్పించుటకు చేస్తున్న సేవ అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో నగేష్, పార్వతి, చిన్న, ఇతర సభ్యులు, స్థానికులు పాల్గొన్నారు.

## మేము సైతం నీలం కోసం

- ఆరు జిల్లాల నుంచి భారీగా తరలిన అభిమానులు
- నీలంతో తెలంగాణ ఎన్‌ఎంఆర్ యువసేన సోషల్ మీడియా ప్రతినిధుల ఆత్మీయ పరిచయ సమావేశం



**పటాన్‌చెరు, జూన్ 10 (నినాదం న్యూస్):** బహుజనుల కోసం మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ చేస్తున్న సేవలు వెలకట్టలేనివని అలాంటి నాయకుడి బాటలోనే మేము సైతం పయనిస్తు ఆయన చేస్తున్న సేవ కార్యక్రమాలను,కాంగ్రెస్ పార్టీ పథకాలను ప్రతి గ్రామానికి చేరవేస్తామని ఎన్.ఎం.ఆర్ యువసేన సోషల్ మీడియా ప్రతినిధులు స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్రంలోని ఆరు జిల్లాలు మహబూబ్ నగర్,కరీంనగర్,రాజన్న సిరిసిల్ల,రంగారెడ్డి,మెదక్,జయశంకర్ భూపాలపల్లి జిల్లాలకు చెందిన నీలం మధు సోషల్ మీడియా ప్రతినిధులు, అభిమానులు చిట్కుల్ లోని ఆయన క్యాంపు కార్యాలయానికి తరలివచ్చి నీలంతో ఆత్మీయంగా సమావేశం అయ్యారు. బడుగు బలహీన వర్గాలకు రాజకీయంగా న్యాయం చేయాలని గొంతెత్తి ముందు నిలిచిన నీలం మధు సేవలను విస్తృతంగా ప్రచారం చేస్తామన్నారు. నీలంకు, కాంగ్రెస్ పార్టీకి మద్దతుగా సోషల్ మీడియా లో ప్రచారం చేయడంతో పాటు ఆయన బహుజనుల అభ్యున్నతి కోసం చేస్తున్న సేవలను ప్రజా క్షేత్రంలో తీసుకుని వెళ్లేలా కృషి చేస్తామని తెలిపారు. అందుకోసం ప్రతి జిల్లా, నియోజకవర్గ, మండల, గ్రామ కమిటీలను వేస్తూ ఎన్ ఎం ఆర్ యువసేన ను బలోపేతం చేస్తామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా నీలం మాట్లాడుతూ... ఎన్ ఎం ఆర్ యువసేన తరపున ప్రజలకు సేవ కార్యక్రమాలు నిర్వహిస్తూనే బహుజనుల ఐక్యత కు కృషి చేయాలని పిలుపునిచ్చారు, ఆ తర్వాత ఆరు జిల్లాలకు సంబంధించిన సోషల్ మీడియా ప్రతినిధులను నీలం అభినందించి వారికి సంపూర్ణ సహకారం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజన్న సిరిసిల్ల - బోయిని దేవరాజ్, కరీంనగర్- మహేందర్, రంగారెడ్ డి-శ్రీధర్ వర్మ, భూపాలపల్లి- జోడు ప్రదీప్,మెదక్ - శేఖర్,మహబూబునగర్ - మేకల శివ,చోక్కల రాములు,గొడుగు శ్రీనివాస్, మహేష్, శేఖర్, రంజిత్, శివ,భిక్షపతి,ఆరు జిల్లాలకు చెందిన ఎన్ఎంఆర్ యువసేన సభ్యులు , సోషల్ మీడియా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ నిధులతో డ్రెయినేజీ సమస్య పరిష్కారం



**నాచారం, జూన్ 10 (నినాదం న్యూస్) :** రాఘవేంద్ర నగర్‌లోని శాంతి గార్డెన్ వద్ద గత కొన్ని సంవత్సరాలుగా స్థానికులు ఎదుర్కొంటున్న స్టార్మ్ వాటర్ డ్రెయినేజీ మరియు రోడ్ సమస్యలను పరిగణలోకి తీసుకున్న మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ స్థానిక ప్రజల వినతి మేరకు ఎంపీ నిధుల నుండి రూ. 20 లక్షలు మంజూరు చేసి నిర్మాణ పనులను ప్రారంభించారు. పనులు జరుగుతున్న ప్రాంతాన్ని నాచారం డివిజన్ బీజేపీ నాయకులు డివిజన్ అధ్యక్షులు నవీన్ కుమార్ ఆధ్వర్యంలో బీజేపీ సీనియర్ నాయకులు వై సత్యనారాయణ రావు, జిల్లా నాయకులు రాగిరి మోహన్ రెడ్డి, మల్కా ప్రకాష్, రాజి రెడ్డి, ఉదయ్ కిరణ్ రెడ్డి, సాయి గౌడ్, బాలకృష్ణ, వెంకట్ నాయక్, శ్రీనివాస్ యాదవ్, వెంకటేష్, తదితరులు పరిశీలించారు.

## సేవకురాలిగా పనిచేస్తున్నా.. అండగా ఉండండి

- లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముభారక్ చెక్కుల అందచేత
- 'పేట ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్ణిక రెడ్డి



**నారాయణపేట ప్రతినిధి, జూన్ 9(నినాదం న్యూస్):** నియోజకవర్గంలో ఎమ్మెల్యే అనే హోదాను పక్కనపెట్టి మీకోసం ఓ సేవకురాలిగా పనిచేస్తున్నానని,మీరందరు నన్ను ఆశీర్వదిస్తూ,నాకు అండగా నిలవాలని నారాయణపేట ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్ణిక రెడ్డి ప్రజలను కోరారు. మంగళవారం నారాయణపేట ఆర్డీవో కార్యాలయంలో నారాయణపేట పట్టణం, మండలానికి చెందిన సుమారు 200 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి మరియు షాదీ ముబారక్ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో, వార్డులో ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అందించే బాధ్యత నాది అన్నారు. పేద, ధనిక తేడా లేకుండా నిరుపేదలకు సైతం సన్న బియ్యం అందించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం రేషన్ దుకాణంలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం చేపట్టిందన్నారు. వీటితోపాటు కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాదిన్నర పాలనలో ప్రజలకు అనేక సంక్షేమ పథకాలను అందించడం జరుగుతుందన్నారు. గత 10 ఏళ్లలో గత ప్రభుత్వం ప్రజలను పట్టించుకోలేదన్నారు. ఒక్క డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను మంజూరు చేయలేదన్నారు. మన నియోజకవర్గంలో 200 కోట్ల రూ.లతో రైతులకు రుణమాఫీ చేయడం జరిగిందన్నారు. ఈ ప్రాంత విద్యార్థులకు మెరుగైన విద్యను అందించాలని ఉద్దేశంతో 200 కోట్ల రూపాయలతో ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణం ప్రారంభించడం జరిగిందన్నారు. అంతేకాకుండా నియోజకవర్గ వ్యాప్తంగా 3500 మందికి ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో పేట కొడంగల్ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రారంభం అయిందని ఈ ప్రాజెక్టు పూర్తయితే ఈ ప్రాంతం మరింత అభివృద్ధి జరుగుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు జరుగుతున్న అభివృద్ధిని అందరికీ తెలియజేయాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో రామచంద్రరావు, తహసిల్దార్ అమరేంద్ర కృష్ణ, మార్కెట్ కమిటీ చైర్మన్ సదా శివారెడ్డి, పట్టణ అధ్యక్షులు ఎండి సలీం, మాజీ మార్కెట్ చైర్మన్ బండి వేణుగోపాల్, పోషల్ రాజేష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మనోహర్ గౌడ్, మాజీ కౌన్సిలర్ మహేష్,సతీష్ గౌడ్, వెంకు తదితరులు పాల్గొన్నారు.

## నూతన జిల్లా ఆసుపత్రిని సందర్శించిన కలెక్టర్





**నారాయణపేట ప్రతినిధి, జూన్ 9 (నినాదం న్యూస్):** నారాయణపేట మండలం అప్పక్ పల్లి వద్ద గల మెడికల్ కాలేజీలో కి ఇటీవలే మార్చబడిన జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిని మంగళవారం కలెక్టర్ సిక్తా పట్నాయక్ సందర్శించారు. కళాశాల భవనంలో ఏర్పాటు చేసిన ఆస్పత్రికి చెందిన వివిధ విభాగాలను ఆమె పరిశీలించారు. ఆస్పత్రిలోని జనరల్ వార్డ్, ఇన్ పేషెంట్, ఔట్ పేషెంట్ వార్డులకు వెళ్ళి అక్కడ చికిత్స పొందుతున్న రోగులతో మాట్లాడి వైద్య సేవలు ఎలా అందుతున్నాయని అడిగి తెలుసుకున్నారు. ల్యాబ్, ఐసిటిసి, ఫార్మసీ, రిజిస్ట్రేషన్ విభాగాలను చూశారు. రిజిస్ట్రేషన్ వద్ద పేర్ల నమోదు రోగులు అధికంగా ఉండడం చూసి రోజుకు ఎంతమంది ఓపి, ఐపి పేషెంట్లు ఉంటున్నారని అక్కడి కంప్యూటర్ ఆపరేటర్ల ను అడిగి తెలుసుకున్నారు. ఈ నెల ఒకటి నుంచి జిల్లా ఆస్పత్రి కొత్త భవనంలోకి మార్చడం జరిగిందని ఆ రోజు నుంచి ఇప్పటి వరకు రెండు వేలకు పైగా వైద్య సేవలు పొందినట్లు ఆపరేటర్లు కంప్యూటర్ ద్వారా రోజుల సంఖ్య వివరాలను కలెక్టర్ కు చూపించారు. రోగులు, వారి బంధువులు కూర్చునేందుకు అవసరమైన కుర్చీలను ఏర్పాటు చేయించాలని అక్కడి సిబ్బందికి కలెక్టర్ సూచించారు. అనంతరం ఎక్స్ రే, కొత్తగా ప్రారంభించిన సిటీ స్కాన్ విభాగాన్ని ఆమె పరిశీలించారు. వాటితో పాటు ప్రసూతి విభాగం, చిన్న పిల్లల విభాగాన్ని చూశారు. ఇంకా ఏమైనా అవసరమైతే ఇండెంట్ ఇవ్వాలన్నారు. మూడో అంతస్తులో ఉన్న నాలుగు ఆపరేషన్ థియేటర్లను వినియోగంలోకి తీసుకురావాలని కలెక్టర్ వైద్యాధికారులను ఆదేశించారు. చివరగా ఆస్పత్రి వెనుక భాగంలో ఎంసిహెచ్ మదర్ అండ్ చైల్డ్ హెల్త్ సెంటర్ నిర్మాణం కోసం కొనసాగుతున్న భూమి చదును పనులను, అవతలి వైపు జరుగుతున్న నర్సింగ్ కళాశాల నిర్మాణ పనులను కలెక్టర్ పరిశీలించారు.

## త్వరలో కౌకూర్ భరత్‌నగర్‌లో బస్తీ దవాఖాన

- మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి సహకారంతో ఏర్పాటు
- హర్షం వ్యక్తం చేస్తున్న కాలనీవాసులు



**అల్వాల్, జూన్ 10 (నినాదం న్యూస్):** మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు నాయకత్వంలో కౌకూర్ భారత్ నగర్‌లో బస్తీ దావాఖానా ఏర్పాట్లు చురుకుగా జరుగుతున్నారు. ఇక్కడి ప్రజలకు వైద్యసేవలందించేందుకు బస్తీ దావాఖాన ఏర్పాటుతో పరిసర ప్రాంతాల్లో నివసిస్తున్న నిరుపేద కుటుంబాలకు ఎంతో దోహదపడనుంది. నిరుపేద, అణగారిన వర్గాల ప్రజల వైద్య అవసరాలను తీర్చడానికి, వారికి వైద్య సహాయం అందించడానికి సిద్ధమవుతుంది.ప్రజల ఆరోగ్య సంరక్షణకు ప్రాధాన్యతనిస్తూ, ఈ దావాఖానాను ఏర్పాటు చేయడానికి రూ. 26 వేల నిధులతో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు స్థానిక సామాజిక కార్యకర్త తుడిమెళ్ళ మల్లికార్జున్ స్వచ్ఛందంగా వెచ్చించారు. ఈ దావాఖానాకు సులువుగా చేరుకోవడానికి వీలుగాఎలాంటి అడ్డంకులు లేకుండా ప్రజలు సందర్శించేందుకు వీలుగా ఆ ప్రాంతాన్నిజేసీబీతో చదున వేశారు. బస్తీ దావాఖానా ఏర్పాటుతో, భారత్ నగర్, కౌకూర్ ప్రాంతంలోని నిరుపేద కుటుంబాలకు వైద్య సేవలు అందుబాటులోకి రానున్నాయి. మైనంపల్లి హనుమంతరావు సహకారంతో బస్తి దవాఖాన ఏర్పాటు కానుంది అందుకుగాను ప్రజలు ప్రాంతాల వారు మాజీ ఎమ్మెల్యే హనుమంతరావు కృతజ్ఞతలు తెలిపారు.

## డివిజన్‌ను అన్నివిధాల అభివృద్ధి చేస్తా..

- కార్పొరేటర్ ప్రేమ్ కుమార్



**అల్వాల్, జూన్ 10 (నినాదం న్యూస్):** ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ పరిధిలోని సత్తి రెడ్డి నగర్ లో 1 కోటి 25 లక్షల రూపాయల వ్యయంతో బాక్స్ డ్రైన్ నిర్మాణ పనులను కార్పొరేటర్ వై ప్రేమ్ కుమార్ ప్రారంభించడం జరిగింది ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ డివిజన్ పెండింగ్ లో ఉన్న పనులను మైనం పల్లి హనుమంతరావు గారి సహకారంతో పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు బల్వంత్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, అశోక్ కుమార్, తిరుపతి రెడ్డి, ప్రకాష్, లక్ష్మి,హేమా, కుమార్, రాములు గౌడ్, మహేష్,సంజీవ్ యాదవ్, విజయ్, జలంధర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు బాబు సత్యనారాయణ సంపత్ రావు కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్య మహిళ కార్యక్రమాన్ని మహిళలందరు సద్వినియోగం చేసుకోవాలి

- డిఎంహెచ్ఓ డాక్టర్ వెంకటరమణ
- ప్రభుత్వ ఆసుపత్రిలో ఆరోగ్య మహిళా కార్యక్రమం ప్రారంభం





.జమ్మికుంట, జూన్ 11 (నినాదం న్యూస్): జమ్మికుంట పట్టణంలోని సామాజిక ఆరోగ్య కేంద్రం లో మంగళవారం నుండి జరుగుతున్న ఆరోగ్య మహిళ కార్యక్రమాన్ని డి ఎం హెచ్ ఓ డాక్టర్ వెంకటరమణ డిప్యూటీ డి ఎం హెచ్ వో డాక్టర్ చందు పి ఓ ఎం సి హెచ్ డాక్టర్ సన జవేరియా తో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా డి ఎం హెచ్ ఓ డాక్టర్ వెంకట రమణ ఆరోగ్య మహిళ శిబిరానికి వచ్చిన మహిళలను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి మంగళవారం, శుక్ర వారం ఆరోగ్య మహిళా శిబిరం నిర్వహిస్తారని వైద్యురాలు సూచన మేరకు వైద్య పరీక్షలు చేసుకోవాలని సుమారు 56 రకాల వైద్య పరీక్షలు చేస్తారని ప్రతి మహిళ కనీసం మూడు నెలలకు ఒకసారి వైద్య పరీక్షలు చేసుకోవాలని కుటుంబం గురించి ఆలోచించే మహిళలు ముందుగా తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని ఒకవేళ అనారోగ్యం బారిన పడితే ప్రైవేట్ ఆస్పత్రులకు వెళ్లి నష్టపోకుండా సమీపంలోని ప్రభుత్వ ఆసుపత్రులకు వెళ్లాలని సూచించారు అలాగే వ్యక్తిగత పరిశుభ్రత,పరిసరాల పరిశుభ్రత, వర్షాకాలంలో తీసుకోవలసిన జాగ్రత్తలు ముఖ్యంగా డ్రై డే మీద అవగాహన కల్పించారు ప్రతి మహిళ ఆరోగ్య మహిళ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

**జమ్మికుంట ఆరోగ్య ఉపకేంద్రం1 ఆకస్మిక తనిఖీ....**

.డి ఎం హెచ్ ఓ డాక్టర్ వెంకటరమణ ఆరోగ్య ఉప కేంద్రం1 ను ఆకస్మిక తనిఖీ చేసి ఉపకేంద్రం కేంద్రం యొక్క హాజరు పట్టిక రికార్డులను తనిఖీ చేసి పేషెంట్లకు పంపిణీ చేస్తున్న మందులను పరిశీలించడం జరిగింది. ఎన్ సి డి క్లినిక్ లోని అధిక రక్తపోటు డయాబెటిస్ రోగుల వివరాలను వారికి అందుతున్న మందుల వివరాల నమోదును పరిశీలించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ చందు,సివిల్ హాస్పిటల్ సూపరిండెంట్ డాక్టర్ శ్రీకాంత్ రెడ్డి,పిఓఎంసిహెచ్ డాక్టర్ సనజవేరియా , జిమ్మికుంట ఆరోగ్య ఉప కేంద్రం వైద్యాధికారి డాక్టర్ చందన, మోహన్ రెడ్డి హెల్త్ ఎడ్యుకేటర్, సూపర్వైజర్స్ రత్నకుమారి, అరుణ వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యార్థులకు నాణ్యమైన భోజనం తయారు చేయాలి

- కలెక్టర్ పమేలా సత్పతి



.కరీంనగర్, జూన్ 10(నినాదం న్యూస్): ప్రభుత్వ వసతి గృహాల్లోని విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని తయారు చేయాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి వంట చేసే సిబ్బందికి సూచించారు. జిల్లాలోని అన్ని కేజీబీవీలు, బాలికల రెసిడెన్షియల్ హాస్టళ్లలో వంట చేసే 90 మంది సిబ్బందికి రామడుగు మండలం వెదిర గ్రామంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి హాజరై సిబ్బంది వంట చేస్తున్న విధానాన్ని పరిశీలించారు. శిక్షణలో భాగంగా వంట సిబ్బంది తయారుచేసిన భోజనాన్ని రుచి చూశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,వంట సిబ్బంది వ్యక్తిగతంగా పరిశుభ్రత పాటిస్తూ వంటగది పరిసరాలను కూడా శుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. వంట చేసేందుకు పరిశుభ్రమైన నీరు వాడాలని, నాణ్యతతో కూడిన భోజనం తయారు చేయాలని అన్నారు. డైట్ మెనూలో పేర్కొన్న విధంగా వివిధ రకాల పిండి వంటలు, పలహారం వంటివి రుచికరంగా చేయాలన్నారు. శిక్షణలో నేర్చుకున్న ప్రకారం వంట చేయాలని సూచించారు. కేజీబీవీలలో స్థలం ఉన్నందున వంటకు ఉపయోగకరమైన కరివేపా వంటి మొక్కలు నాటాలని, స్వీట్ పొటాటో వంటి పాదులు వేయాలని, కిచెన్ గార్డెన్ ఏర్పాటు చేయాలని సూచించారు. తహసిల్దార్ రాజేశ్వరి, జిల్లా బాలికల అభివృద్ధి అధికారి కృపారాణి, కేజీబీవీ ప్రిన్సిపాల్ కవిత పాల్గొన్నారు.

### రైతుల భూ సమస్యల పరిష్కారానికే

## భూభారతి రెవెన్యూ సదస్సులు

- తహసీల్దార్ నల్ల వెంకట్ రెడ్డి



.జమ్మికుంట, జూన్ 11 (నినాదం న్యూస్): రైతుల భూ సమస్యల పరిష్కారానికే అన్ని రెవెన్యూ గ్రామాల్లో భూభారతి రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నామని రైతులు భూభారతి రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకొని భూ సమస్యలను పరిష్కరించుకోవాలని జమ్మికుంట మండల తాహసిల్దార్ నల్ల వెంకటరెడ్డి అన్నారు. మంగళవారం జమ్మికుంట మండలంలోని వావిలాల గ్రామంలో భూభారతి రెవెన్యూ సదస్సు నిర్వహించారు. వావిలాల గ్రామంలో జరుగుతున్న రెవెన్యూ సదస్సును ఆర్డీవో రమేష్ బాబు సందర్శించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ నల్ల వెంకటరెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతు సమస్యల పరిష్కారం కోసం ఎంతో ప్రతిష్టాత్మకంగా భూభారతి చట్టం రూపొందించారని దీని ద్వారా ప్రతి రెవెన్యూ గ్రామంలో రైతు సదస్సులు నిర్వహించి రైతుల సమస్యలను పరిష్కరిస్తామని తహసీల్దార్ నల్ల వెంకట్ రెడ్డి తెలిపారు. వావిలాల గ్రామ%శీ%లో ఏర్పాటు చేసిన రెవెన్యూ సదస్సుకు గ్రామంలోని రైతులు 221 దరఖాస్తులను రెవెన్యూ అధికారులకు అందించారని తెలిపారు. రైతు సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వం భూ భారతి చట్టాన్ని తీసుకువచ్చిందని దీనిపై ప్రజలకు గతంలోనే అవగాహన కల్పించడం జరిగిందని ఇప్పుడు ప్రతి రెవెన్యూ గ్రామంలో జరగబోయే భూభారతి సదస్సుకు ముందు రోజే మా సిబ్బంది ఆ గ్రామంలో ఉన్న రైతులకు అవగాహన కల్పించి వారికి అప్లికేషన్లు అందించడం జరుగుతుందని రైతు సమస్యలను అప్లికేషన్ ద్వారా సదస్సులో అందిస్తే సరిపోతుందని తహసిల్దార్ తెలిపారు. ప్రశాంతమైన వాతావరణంలో సదస్సులు నిర్వహించడం రైతులు సహకరించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో రమేష్ బాబు తహసిల్దార్ వెంకట్ రెడ్డి డిప్యూటీ తహసిల్దార్ శ్రీనివాస్ రెవెన్యూ ఇన్స్పెక్టర్లు గడ్డం శంకర్, సత్యనారాయణ, ఎంపిఎస్ఓ రెవిన్యూ సిబ్బంది సర్వేయర్ పాల్గొన్నారు.

### కరీంనగర్ జమ్మికుంట

## రహదారిపై లారీ డ్రైవర్ల ధర్నా



.జమ్మికుంట, జూన్ 11 (నినాదం న్యూస్): ఇసుక రీచ్ యజమానుల నిర్లక్ష్యం వల్ల ఇసుక లారీల లో ఇసుక లోడ్ కావడం లేదంటూ లారీ డ్రైవర్లు కరీంనగర్ జమ్మికుంట రహదారిపై ధర్నాకు దిగారు. వీణవంక మండల పరిధిలోని కోర్కల్ గ్రామం వద్ద కరీంనగర్ జమ్మికుంట రహదారిపై కోర్కల్ ఇసుక రిచ్ యాజమాన్యం నిర్లక్ష్యం తో ఇసుక లారీలు లోడు కావడం లేదని జమ్మికుంట కరీంనగర్ రహదారిపై లారీ డ్రైవర్లు ధర్నాకు దిగారు. ఇసుక రీచ్ యాజమాన్యం నిర్లక్ష్యంతో రోజులు గడుస్తున్న లోడ్ కావడం లేదని వారికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు వారికి నచ్చ చెప్పడంతో ధర్నా ను విరమించారు.

### యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో

## కవ్వంపల్లి జన్మదిన వేడుకలు



.కరీంనగర్, జూన్ 10(నినాదం న్యూస్): కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు , మనకొండూరు ఎమ్మెల్యే డా. కవ్వంపల్లి సత్యనారాయణ జన్మదిన సందర్భంగా యువజన కాంగ్రెస్ కరీంనగర్ అసెంబ్లీ అధ్యక్షులు పంజాల కృపా సాగర్ ఆధ్వర్యంలో కరీంనగర్ పట్టణంలోని పద్మనగర్లో గల భవిత వృధాశ్రమంలో కేక్ కటింగ్ పండ్ల పంపిణీ చేసి యువజన కాంగ్రెస్ నాయకులు సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా కృపాసాగర్ మాట్లాడుతు, డాక్టర్ రాజకీయ నాయకులుగా కవ్వంపల్లి చేసిన పనులు ఆదర్శనీయం అని, వారి రాజకీయ అనుభవం మాలాంటి ఎందరో యువ నాయకులకు ఆదర్శనీయమని, ఇలాంటి మరెన్నో పుట్టిన రోజు వేడుకలు జరుపుకోవాలి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ కొత్తపల్లి మండల అధ్యక్షులు కొక్కు సందీప్, ముదిరాజ్ , యువజన కాంగ్రెస్ పట్టణ కార్యదర్శి జాప శ్రవణ్ రెడ్డి, సామ్రాట్,సుఫియాన్ , మొహద్ షాయద్ అఫ్రిది, వంశీ, భరత్, ఇతర యువజన కాంగ్రెస్ నాయకులు శ్రేణులు పాల్గొన్నారు.

### డా భూంరెడ్డి పార్థీవదేహానికి నివాళులర్పించిన మంత్రి శ్రీధర్ బాబు



.కరీంనగర్, జూన్ 10(నినాదం న్యూస్): డా.భూంరెడ్డి మరణం తీరని లోటని వైద్య వృత్తితో పాటు సామాజిక సేవకై వారి జీవితం మొత్తం అవిరళ కృషి చేశారని అన్నారు. వారు ఏంఎస్ చదువుతున్న రోజుల్లో ఢిల్లీలోని ఎయిమ్స్ లో గోల్డ్ మెడలిస్ట్ పట్టా అప్పటి ప్రధాన మంత్రి జవహర్ లాల్ నెహ్రూ గారి చేతుల మీదుగా అందుకొని ఆరోజుల్లో అనారోగ్య కారణాలతో జవహర్ లాల్ నెహ్రూ గారు ఆసుపత్రిలో చేరిన సమయంలో డా.భూంరెడ్డి ని స్వయంగా పిలిపించుకుని వైద్య సేవలు పొందడం గర్వించదగ్గ విషయం అని అన్నారు. మా తండ్రి శ్రీపాద రావు కి కూడా మంచి మిత్రులని అన్నారు. వారి మృతిపట్ల ప్రగాఢ సంతాపం తెలియ జేశారు. వారి కుమారుడు సూర్య నారాయణ రెడ్డి ని కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారితో పాటు సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి పాల్గొన్నారు.

# మొక్కలే జీవకోటికి ప్రాణాధారం

- ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి
- పర్యావరణ పరిరక్షణతో ఆరోగ్యకరమైన జీవితం
- హుజురాబాద్ మున్సిపల్ కమిషనర్ కే సమ్మయ్య



.జమ్మికుంట, జూన్ 11 (నినాదం న్యూస్):ప్రతి ఒక్కరు తమ పుట్టినరోజు వేడుకలకు మొక్కలు నాటాలనీ, దీంతో పర్యావరణ పరిరక్షణతో పాటు ఆరోగ్యకరమైన జీవితం ఏర్పడుతుందని హుజురాబాద్ మున్సిపల్ కమిషనర్ కే సమ్మయ్య పేర్కొన్నారు. మంగళవారం హుజురాబాద్ పట్టణంలోని బుడగ జంగాల కాలనీ అంగన్వాడీ టీచర్, సామాజిక కార్యకర్త కోటోజు జ్యోతిరాణి కుమారుడు సాయికిరిటి జన్మదినం సందర్భంగా హుజురాబాద్ మునిసిపల్ కమిషనర్ సమ్మయ్య ఆధ్వర్యంలో మేనేజర్ రావుల భూపాల్ రెడ్డి, వార్డ్ అధికారులు నూనే రమేష్, రొడ్డ సురేష్, అందే రవీందర్, వెంకటరమణ, రజిత, నాగమణి, అనుషలు పలు రకాల ఔషధ మొక్కలను మున్సిపల్ ఆవరణంలో నాటడం జరిగింది. ఎవరైనా జన్మదిన, వివాహ వేడుకలకు కేకులు కట్ చేసి డబ్బులు దుబారా చేస్తే బధలు ఆరోగ్యాన్ని ఇచ్చే ప్రజాసంక్షేమాన్ని ఆశించి విరివిగా మొక్కలు నాటి వాటిని పరిరక్షించాలి అన్నారు. జ్యోతి రాణి గత 20 ఏళ్లుగా తమ పిల్లల పుట్టినరోజుకు మొక్కలు నాటడం సమాజానికి ఉపయోగపడే కార్యక్రమాలు చేపట్టడం ఆనవాయితీగా రావడం అభినందనీయమన్నారు. మరియు విద్యార్థిని విద్యార్థులు చదువుకోవడానికి వీలుగా జ్యోతి రాణిసుమారు 10,000 రూపాయల విలువ గల పోటీ పరీక్షల పుస్తకాలను హుజురాబాద్ లైబ్రరీకి అందజేయడం జరిగిందనీ, ఇలాంటి సామాజిక కార్యక్రమాలు చేపట్టేందుకు ఆమెను ఆదర్శంగా తీసుకొని ప్రతి ఒక్కరు ముందుకు రావాలన్నారు. ఈ కార్యక్రమంలో వాకర్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు మండల యాదగిరి, సీనియర్ పాత్రికేయులు ఆనుమాస రాజేందర్, పరాంకుశం కిరణ్ కుమార్, గడ్డం హర్షవర్ధన్, చిలుకమారి సత్యరాజు, కె శ్రీధర్, సబ్బని వెంకటేష్, భాషబోయిన రాజు, ఆయుర్వేద వైద్యుడు సుధాకర్ పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ ఖాళీలకు దరఖాస్తుల ఆహ్వానం



కుమ్మరి పల్లి లోని ఆదర్శ పాఠశాల..

.వెల్గటూర్,జూన్10(నినాదం న్యూస్): కుమ్మరి పల్లి ఆదర్శ పాఠశాలలో ఖాళీగా ఉన్న అధ్యాపక పోస్టుకు అధ్యాపకుల నియామకానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపల్ కృష్ణ ప్రసాద్ ఒక ప్రకటనలో తెలియజేశారు. పిజిటి విభాగంలో తెలుగు,జువాలాజీ,కెమిస్ట్రీ సబ్జెక్ లలో ఒక్కో పోస్ట్,ఇంగ్లీష్,మ్యాథ్స్ సబ్జెక్టు లలో రెండు పోస్టులు.. అలాగే టీజిటి విభాగంలో హిందీ లో రెండు,తెలుగు ఇంగ్లీషు మ్యాథ్స్ సైన్స్ సబ్జెక్టు లలో ఒక్కో పోస్ట్ ఖాళీగా ఉన్నాయని తెలిపారు. పిజిటి విభాగానికి సంబంధిత సబ్జెక్టు లో పీజీ తో పాటు బిఈడీ అర్హత, టిజిటి విభాగం లో సంబంధిత సబ్జెక్టు లో టెట్ అర్హత ఉన్నవారు అర్హులన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు ఈ నెల 15 వ తేది లోపు కుమ్మరి పల్లి ఆదర్శ పాఠశాలలో తమ సర్టిఫికెట్లతో ప్రిన్సిపల్ కార్యాలయంలో సంప్రదించాలని తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు నిర్ణీత తేదీ లోపు దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు.

### ఒకరిని తొక్కేయాలనుకోవడం

# బలం కాదు బలహీనతే

- ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సతీమణి డాక్టర్ అనూరాధ



.కరీంనగర్, జూన్ 10(నినాదం న్యూస్): ఒకరిని తొక్కేయాలనుకోవడం వారి బలహీనతే తప్ప బలం ఎంతమాత్రం కాదని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సతీమణి డాక్టర్ అనూరాధ అన్నారు. మంగళవారం అల్గునూరులోని ఉన్నతి కన్వెన్షన్ లో ఎమ్మెల్యే డాక్టర్ సత్యనారాయణ జన్మదిన వేడుకల్లో కుటుంబ సభ్యులతో కలిసి ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ కవ్వంపల్లి అనురాధ మాట్లాడుతూ, కవ్వంపల్లి కుటుంబానికి బాధలు కొత్తేమీ కాదని, ఎన్నో ఆటుపోట్లు, అవరోధాలను అధిగమిస్తూ ఈ స్థితికి వచ్చామన్నారు. కాలం కలిసొస్తే కవ్వంపల్లి మంత్రి అయ్యే వారని, ఇదే జరిగి ఉంటే ఈ వేడుక మరింత వైభవోపేతంగా జరిగేదంటూ ఆమె భావోద్రేకానికి గురయ్యారు. ఒక వ్యక్తిని ఎదగకుండా తొక్కేయాలనుకోవడం బలం కాదని, అది వారి బలహీనతే అవుతుందనే విషయాన్ని గ్రహించుకోవాలని ఆమె కవ్వంపల్లికి మంత్రిపదవి రాకుండా అడ్డపడ్డ వ్యక్తులు,శక్తులపై పరోక్ష విమర్శ చేశారు. భూమిలో కమ్మేసిన పుడమికి విత్తు భయపడితే ఆ భూమినే చీల్చుకుంటూ మొక్కె మొలిచేది కాదని ఆమె సందర్భోచితంగా చెప్పారు. కారుమబ్బుల వల్ల సూర్యకాంతిని కొంత సేపు మాత్రమే ఆపవచ్చని, శాశ్వతంగా అడ్డుకోవడం కారుమబ్బులకు సాధ్యం కాదన్నారు. ప్రజాభిమానంతో ఎదిగే వారిని ఎవరూ అణచివేయలేరని ఆమె స్పష్టం చేశారు. ప్రజలు చూపుతున్న ప్రేమ, ఆదరాభిమానాలు,నమ్మకం,అండతోనే అవరోధాలను అధిగమిస్తూ కవ్వంపల్లి ఎమ్మెల్యే స్థాయికి ఎదిగారని డాక్టర్ అనూరాధ చెప్పారు. డాక్టర్ కవ్వంపల్లి రాజకీయాల్లోకి రావడం తనకు ఏమాత్రం ఇష్టం ఉండేది కాదన్నారు. రాజకీయ రంగప్రవేశం చేశాక అవకాశాలు రాలేక అనేక ఇబ్బందులు పడాల్సి వచ్చిందని, ప్రత్యర్థులు దుష్ప్రచారాలు చేసి ప్రజలను భయ భ్రాంతులకు గురిచేశారని, అయినా క్లిష్టపరిస్థితుల్లో మా వెన్నంటే ఉంటూ వచ్చారని ఆమె గుర్తు చేశారు. అలాంటి ప్రజల కోసం, కార్యకర్తల కోసం మరింత సేవ చేయాల్సిన అవసరం ఉందని డాక్టర్ అనూరాధ పేర్కొన్నారు.

## మీడియా కార్యాలయాలపై దాడి అప్రజాస్వామికం



.కరీంనగర్, జూన్ 10(నినాదం న్యూస్): ఏపీలోని ఓ దినపత్రిక, టీవీ చానల్ల కార్యాలయాలపై టీడీపీ ప్రభుత్వం కక్షపూరిత చర్యలు అప్రజాస్వామికమని, మీడియా స్వేచ్చను హరించడం రాజ్యాంగ విరుద్ధమని టీయుడబ్ల్యూజే ఐజేయూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు గాండ్ల శ్రీనివాస్,కొయ్యడ చంద్రశేఖర్, దినపత్రిక ఉమ్మడి జిల్లా బ్యూరో ఇన్చార్జ్ భాషబోయిన అనిల్కుమార్లు అన్నారు. మంగళవారం పట్టణంలోని తెలంగాణ చౌక్లో ఏపీలో కార్యాలయాలపై దాడులు, సీనియర్ జర్నలిస్టు కొమ్మినేని శ్రీనివాసరావు అరెస్టును నిరసిస్తూ.. కరీంనగర్ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా పలువురు సీనియర్ జర్నలిస్టులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏపీలో ప్రభుత్వం మీడియాపై కక్ష సాధింపులను తీవ్రంగా ఖండించారు. ఇటీవల ఎడిటర్ ధనుంజయ్ రెడ్డి మీద కేసులు బనాయించడం, తాజాగా కొమ్మినేని శ్రీనివాసరావును అరెస్టు చేయడం, కార్యాలయాలపై దాడులకు పాల్పడటం భావప్రకటన స్వేచ్ఛకు విఘాతం కలిగించే విధంగా ఉందని మండిపడ్డారు. ఏపీ పోలీసులు పరిధి దాటి వ్యవహరిస్తున్నారని, ప్రభుత్వాలు చెప్పిన విధంగా కాకుండా రాజ్యాంగ బద్ధంగా వ్యవహరించాల్సిన పోలీసులు అతిథిగా ప్రవర్తిస్తున్నారని ఆరోపించారు.

రాజ్యాంగ ప్రాథమిక సూత్రాలకు తిలోదకాలు ఇచ్చేలా ఉన్న ఏపీ ప్రభుత్వ చర్యలను దేశవ్యాప్తంగా మీడియా ప్రతినిధులు తీవ్రంగా ఖండిస్తున్నారన్నారు. ఏపీ సర్కారు పత్రికా కార్యాలయాలపై, మీడియా ప్రతినిధులపై దాడులు ఇలా కొనసాగిస్తే అదే స్థాయిలో నిరసనలు చేస్తామని హెచ్చరించారు. ఈ నిరసనలో టీయూడబ్లూజే రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎలగందుల రవీందర్, రాష్ట్ర మెడికల్ కమిటీ సభ్యులు బల్మూరి విజయసింహారావు, ఎన్ మహేంద్ర చారి రాష్ట్ర దాడుల కమిటీ సభ్యులు ఈద మధుకర్రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు ఏలేటి శైలేందర్ రెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు ఆర్ నర్సింగం జక్కుల సుమ బి సతీష్ నినాదం సంపత్, లావణ్య రెడ్డి, సుగుణకర్, నగేష్, జీఎస్ ఆనంద్తో పాటు సీనియర్ జర్నలిస్టులు, ఎలక్ట్రానిక్, ప్రింట్ మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో గొల్లకురుమలకు తీవ్ర అన్యాయం



.జమ్మికుంట, జూన్ 10 (నినాదం న్యూస్): తెలంగాణ రాష్ట్రంలో బీసీ సామాజిక వర్గానికి పెద్ద పీఠం వేస్తున్నామని చెప్తున్నటువంటి కాంగ్రెస్ ప్రభుత్వం గొప్పలు చెప్పడానికి తప్ప బీసీలకు మాత్రం ఎటువంటి న్యాయం చేయడం లేదనడానికి నిదర్శనం కాంగ్రెస్ ప్రభుత్వం మంత్రివర్గ విస్తరణలో కురుమ గొల్లలకు మంత్రి పదవి కేటాయించకపోవడమే నిదర్శనమని కొమ్ము నరేష్ అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో అత్యధిక జనాభా కలిగినటువంటి రెండవ బీసీ సామాజిక వర్గం కురుమగొల్ల కులం అలాంటి కులానికి మంత్రి పదవి ఇవ్వకపోవడం కాంగ్రెస్ ప్రభుత్వానికి సిగ్గుచేటు అని గొల్ల గొర్రెల పెంపకం దారుల సహకార సంఘం కార్యదర్శి కొమ్ము నరేష్ ఒక ప్రకటనలో తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. నాడు తెలంగాణ రాష్ట్రంలో తెలంగాణ బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర సమితి కెసిఆర్ అధికారంలో ఉన్న రోజున కురుమలకు గొల్లలకు మంత్రి పదవి ఇచ్చి గొర్లను యూనిట్లు కేటాయించి ఒక నూతన ఉరవడికి శ్రీకారం చుట్టింది అలాంటి కుర్మలకు విడుదలవారీగా రావాల్సిన గొర్ల యూనిట్ల స్కీముని ఇవ్వకపోవడమే కాకుండా ఈరోజు మంత్రి పదవి కేటాయించకపోవడం కూడా కురుమలపై గొల్లలపై ఈ ప్రభుత్వానికి కక్షపూరితమైనటువంటి ఉరవడిగా అని చెప్పవచ్చు. కాంగ్రెస్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకి వెంటనే మంత్రివర్గ విస్తరణలోకి తీసుకొని ఒక మంత్రి పదవి కేటాయించాలని డిమాండ్ చేశారు.

### కనీస వేతనం పెంచాలని బీఎంఎస్ ధర్నా




.కరీంనగర్, జూన్ 10(నినాదం న్యూస్): భారతీయ మజ్దూర్ సంఘ్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకుమంగళవారం రోజున కరీంనగర్ జిల్లా కలెక్టరేట్ ధర్నా కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ద్వారా ముఖ్యమంత్రి కి మెమోరాండం అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు పసుల శ్రవణ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కనీస వేతనాల జీవోలను వెంటనే సవరించి కార్మికుల కనీస వేతనం 25000 వేలకు పెంచాలని డిమాండ్ చేశారు., భవన నిర్మాణ సంక్షేమ బోర్డు నుండి అక్రమంగా నిధులు స్వాహా చేసిన వారిని శిక్షించి, బిఓసి బోర్డును ప్రక్షాళన చేసి కార్మిక సంఘాలకు ప్రాతినిధ్యం ఇవ్వాలని కోరారు. అదే విధంగా ఈపీఎఫ్ 95 కనీస పెన్షన్ 1000 నుండి రూపాయలు ఐదువేలకు పెంచాలని, మరియు అసంఘటిత రంగ కార్మికులకు సంక్షేమ బోర్డులు ఏర్పాటుచేసి ఈఎస్ఐ,పిఎఫ్ కల్పించాలని పేర్కొన్నారు కరీంనగర్ జిల్లా కేంద్రంలో వంద పడకలతో ఈఎస్ఐ హాస్పిటల్ ఏర్పాటు చేసి కార్మికులకు ఆధునిక వైద్యం అందించాలని పేర్కొన్నారు, రాష్ట్ర ప్రభుత్వం ఆటో డ్రైవర్లకు ఇస్తామన్న 12 000వేల రూపాయలు వెంటనే చెల్లించానని డిమాండ్ చేశారు లేని పక్షంలో కార్మికుల పక్షాన పెద్ద ఎత్తున రాబోవు కాలంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు .ఈ కార్యక్రమంలో బీడీ కార్మిక్ సంఘ్ రాష్ట్ర కార్యదర్శి రేణిగుంట శంకర్ పాల్గొన్నారు.



# మట్టి పరీక్షలు చేసుకుంటే మంచిది..

## ఎండాకాలం దుక్కులతో ఎంతో మేలు

వానాకాలం సాగుకు ఉపయోగం

### ఏ భూమిలో ఏ పంట వేయాలో తెలుసుకోవాలి

ఎరువులు, రసాయనాల వాడకం తగ్గిస్తే మేలు

**అధిక దిగుబడులకు సంరక్షణ చర్యలే కీలకం**

జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):
ఏ నెలలో ఎలాంటి పంటలు వేయాలో తెలుసుకోవడంతో పాటు నేలలో సహజంగా ఉండే పోషక పదార్థాలను గుర్తించేందుకు ఎరువులు, రసాయనాల వాడకంతో కలిగే నష్టాలను నివారించేందుకు మట్టి పరీక్షలు దోహదపడతాయి. మట్టి సారాన్ని పురుగు మందుల వాడకంతో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి తెలుసుకునే వీలు కలుగుతుంది. భూసార పరీక్షలు చేయించి సంరక్షణ చర్యలు పాటిస్తే అధిక దిగుబడులు పొందే అవకాశం ఉంది. ఇందుకోసం మినీ మొబైల్ పరీక్ష కేంద్రాలున్నాయి. రైతులు ప్రతి గ్రామంలో కేంద్రంలో తీసుకువచ్చి భూసార పరీక్షలు చేయించుకోవాలి. అంతే కాకుండా వేసవిలో దుక్కులు దున్నుకుంటే ఎంతో మేలు చేస్తాయి.

**ప్రయోజనాలు..!**

- పరీక్షల్లో ఉన్న ఆమ్ల, క్షార సూచిక లవణాలు వస్తాయి. సేంద్రియ కర్బనం లభ్యభాస్వరం, లభ్య పొటాషియం ఏ నిష్పత్తిలో ఉన్నాయో తెలుసుకోవడంతో పాటు ఆమ్లగుణం ఉన్న నేలలను జీప్సంతో బాగుచేయవచ్చు.
- పొలంలో ఉన్న మట్టినంతా పరీక్షించేందుకు వీలుకాదు. పొలంలో ఉన్న మట్టి నమూనాలను సేకరించి విశ్లేషణకు ఉపయోగిస్తారు. సాధారణంగా పొలంలో పంట తీసినప్పుడు నేల పొడిగా ఉన్నప్పుడు మట్టి నమూనాలను సేకరించాలి.

**ఎంత లోతులో తీయాలంటే..!**

- మొక్క వేరు పోయే లోతువరకు బహువార్షిక తోటల భూములకు 6 అడుగుల లోతువరకు మట్టి నమూనాలను సేకరించాలి. నేలలో పైరు లేకుండా ఉండె సమయంలో తీయడం మంచిది. నీరు పెట్టక ముందే నమూనాలు తీసుకోవాలి. చౌడు నేలల్లో రెండు నమూనాలను సేకరించాలి. పై పొరలో 22.5 సెంటీ మీటర్లు, కింది పొరలో 22.5 సెంటీమీటర్ల నుంచి 45 సెంటి మీటర్ల లోతు వరకు తీసి మట్టి నమూనాలు పంపించాలి.

**ఎండాకాలంలో దుక్కులు ఎంతో మేలు..!**

రైతులు వేసవిలో అడపా దడపా కురిసిన వర్షాలకు దుక్కులు దున్నుకోవాలి. వర్షపు నీటికి వేసవి దుక్కి ఆరు అంగుళాలు లోపలికి వెళ్లాలి. దీంతో వేసవి దుక్కులు వానాకాలం సాగుకు ఎంతగానో ఉపయోగపడతాయి. నీటి సదూపాయం ఉన్న చోట రైతులు ఒక వర్షాల కోసమే ఎదురు చూడకుండా భూమిని నీటితో తడిపి వేసవి దుక్కులు దున్నుకోవాలి. అంతే కాకుండా పంట కోత కోయగానే నేలలో ఉన్న పదునుతో కూడా దున్నుకోవవచ్చు.

**దుక్కుల వల్ల కలిగే ప్రయోజనాలు..!**

కోత అనంతరం పొలాన్ని వేసవిలో దున్నడం వల్ల తొలకరి వర్షాలు పడగానే నీరు భూమిలోకి ఇంకి భూమి కోతకు గురికాకుండా ఉంటుంది. నేలలో తేమ శాతం పెరుగుతుంది.
దుక్కి దున్నడం వల్ల నీరు భూమిలోకి ఇంకెందుకు అనుకూల పరిస్థితులు ఏర్పడటంతో పాటు భూమిని నీటిని నిల్వ చేసుకునే సామర్థ్యం పెరుగుతుంది. వేసవిలో కలుపు మొక్కలు నేల పైకి చేరి అవి అధిక ఉష్ణోగ్రతకుగురై వానాకాలంలో సాగు చేసే పంటలకు కలుపు సమస్య తగ్గుతుంది. వేసవిలో పంటలేని సమయంలో కలుపు మొక్కలు పెరిగి అవి నేలలోని నీరు పోషకాలను గ్రహించి తరువాత వేసే పంట దిగుబడిని తగ్గిస్తాయి. ఈ కలుపు మొక్కలు అనేక



### భూసారం తగ్గేందుకు కారణాలు..!

- మోతాదుకు మించి రసాయనఎరువుల వినియోగం
- సేంద్రియ ఎరువుల వినియోగం గణనీయంగా తగ్గడం ద్వారా చౌడు ఆమ్ల లక్షణాలు పెరగదు.
- పంట మార్పిడి పాటించకపోవడం.
- భూసార సంరక్షణ పద్ధతులు పాటించకపోవడం.
- ప్రకృతి వైపరీత్యాలు-వరదలు.

### భూసార పరీక్షలతో అనేక లాభాలు

- మట్టితో పోషక పదార్థాల స్థాయిని తెలుసుకోవచ్చు.
- నేల భౌతిక, రసాయనస్థితిని బట్టి ఆ భూములు ఏ పంటకు ఏ ఎరువులు ఎంత మోతాదులో ఏ రూపంలో వాడాలో తెలుసుకోవచ్చు
- పంట పొలాల్లో చౌడు ఆమ్ల స్థాయి నిర్ధారించి అదుపు చేసేందుకు తగు చర్యలు తీసుకోవచ్చు.
- ఎరువులపై అనవసరపు ఖర్చు తగ్గించుకోవచ్చు.



రకాల పురుగులు. శిలింధ్రాలను ఆశ్రయం కల్పించి పరోక్షంగా పంట నాశనానికి కారణం అవుతాయి. కాబట్టి వేసవిలో లోతు దుక్కులు దున్ని కోవాలి. వేసవి



### నమూనాల సేకరణ.. జాగ్రత్తలు..!

- ఎరువులు వేసిన వెంటనే మట్టి నమూనాలను సేకరించ వద్దు.
- చెట్ల కింద, గిట్ల పక్కన, కంచెర్ల వద్ద మట్టి పరీక్షలకు మట్టిని వాడొద్దు.
- కంపోస్ట్, పశువుల ఎరువుల కుప్పల కింద మట్టి కింద సేకరించవద్దు.
- మట్టి నమూనా తీసుకు వచ్చేటప్పుడు నేల పైన ఉన్న పై భాగంలో చెత్త చెదారం తొలగించాలి.
- తేమ తక్కువ ఉన్న చోట మట్టి నమూనాలను సేకరించ వద్దు. తేమ ఎక్కువగా ఉండే నీడలో ఆరబెట్టాలి.

అవి నేలలోకి పోయి ఎరువుగా మారుతాయి. తద్వారా పంటకు కావలసిన పోషకాలు లభిస్తాయి. పంట కోత అనంతరం వివిధ కీటకాలు నిద్రావస్థ దశకు, పంట కోయకాడల్లో, నెలల్లో చెత్తాచెదారంతో ఉంటాయి.



### మట్టి నమూనాలను సేకరించే విధానం..!

- నేలపై గడ్డి, చెత్త కలుపు తీసివేయాలి
- పొడ లేదా గడ్డపారతో తవ్వాలి
- V ఆకారంలో 7-8అంగుళాల లోతుదాకా గొయ్యి తవ్వాలి.
- ఎకరానికి 8నుంచి10చోట్ల ఉపనమూనాలు సేకరించాలి.
- సేకరించిన ఉపనమూనాలను శుభ్రమైన డబ్బాలోకి చేర్చి బాగా కలపాలి.
- ఆరబెట్టిన తర్వాత గడ్డలు పగలగొట్టి కలపాలి.తర్వాత మట్టిని పొడిగా చదునుచేసి నమూన 4భాగాలుగా విభజించాలి.
- మూలాలకు ఎదురుగా ఉన్న భాగాల మట్టిని తీసుకోవాలి. మిగిలిన మట్టిని పారవేయాలి. 1/2 కిలో మట్టిని నమూనా వచ్చేదాకా చేయాలి.
- తర్వాత నమూనాలను శుభ్రమైన చిన్న సంచిలో గాని, ప్లాస్టిక్ సంచిలో గాని నింపాలి.
- పైవిధంగా సేకరించిన మట్టి నమూనాలను భూసార పరీక్షా కేంద్రంలో పరీక్షించి ఆ భూముల్లో ఉదజని సూచిక (పిహెచ్) లవణ సూచిక సేంద్రియ కర్బనం, లభ్య నత్రజని, భాస్వరం, పొటాష్తో అధిక దిగుబడికి వేయాల్సిన ఎరువుల మోతాదు తెలుసుకోవాలి.

దుక్కులు దున్నే ముందు పశువుల మందను తోలడం లేదా, పశువుల పెంట చెరువు మట్టిని వెదజల్లి తర్వాత దున్నడం వల్ల పైన ఉన్న సారవంతమైన నేల లోపలికి పోయి భూసారం అభివృద్ధి చెందుతుంది తద్వారా పంట దిగుబడి పెరుగుతుంది. పంట కోత అనంతరం మిగిలిన అవశేషాలు ఎండు ఆకులు, చెత్త చెదారం, కాల్చి వేయకుండా వాటిని దున్నడం వలన

వేసవిలో లోతు దుక్కుల వల్ల కోశస్థ దశలు, గుడ్లు లార్వాలు బయటకు వచ్చి ఎండ వేడిమికి నశిస్తాయి. మిగిలిన వాటిని పశువులు తిని నాశనం చేస్తాయి. పంటలకు తెగుళ్లు కలుగజేసే శిలింధ్రాలు నేలలో ఆశ్రయం పొందుతాయి. అవి వేసవి దుక్కుల వలన వేసవి అధిక ఉష్ణోగ్రతకు నశించి వ్యాధి నిరోధక శక్తిని కోల్పోతాయి.

---

## పుట్టగొడుగులు తినడం మీకూ ఇష్టం ఉండదా?






కొంతమందికి పుట్టగొడుగులు అస్సలు నచ్చవు. వాటికి రుచి ఉండదని చెప్పే వారు కూడా లేకపోలేదు. కానీ ఇవి మన ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. అందుకే పుట్టగొడుగులను మన ఆహారంలో తప్పనిసరిగా తీసుకోవాలి. వీటిని రెగ్యులర్‌గా తీసుకుంటే నమ్మలేని ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తాయి . పుట్టగొడుగులు రోగనిరోధక శక్తిని బలోపేతం చేయడమే కాకుండా క్యాన్సర్‌తో సహా అనేక తీవ్రమైన వ్యాధుల నుంచి మనల్ని రక్షిస్తాయి . వీటిని ప్రతిరోజూ తినలేకపోయినా కనీసం వారానికి ఒకసారి తినడానికి ప్రయత్నించాలి. పుట్టగొడుగులు ఎందుకు తినాలి? వీటివల్ల ఎలాంటి ప్రయోజనాలు లభిస్తాయో ఇక్కడ తెలుసుకుందాం..

**పుట్టగొడుగులు తినడం వల్ల కలిగే ప్రయోజనాలు ఇవే..**

పుట్టగొడుగులలో లభించే యాంటీఆక్సిడెంట్లు రోగనిరోధక శక్తిని బలోపేతం చేస్తాయి. అవి శరీరాన్ని వ్యాధుల నుండి రక్షిస్తాయి. పుట్టగొడుగులలో లభించే సహజ పోషకాలు శరీరంలో కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించడంలో సహాయపడతాయి. పుట్టగొడుగులు గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గిస్తాయి. బరువు తగ్గాలనుకునే వారికి పుట్టగొడుగులు చాలా మంచివి. వీటిలో కేలరీలు తక్కువగా ఉండటం వల్ల, వీటిని క్రమం తప్పకుండా తినడం వల్ల మీకు ఆకలి తగ్గుతుంది. దీంతో క్రమంగా బరువు పెరగకుండా చేస్తుంది. పుట్టగొడుగులలో విటమిన్ డి అధికంగా ఉంటుంది, ఇది ఎముకల ఆరోగ్యానికి చాలా



అవసరం.పుట్టగొడుగులు మానసిక ఒత్తిడిని తగ్గించడంలో సహాయపడతాయి. రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో సహాయపడతాయి.
ఈ పుట్టగొడుగులు శరీరాన్ని నిర్విషీకరణ చేయడంలో సహాయపడతాయి. చెడు పదార్థాలను వేగంగా బయటకు పంపుతాయి.పుట్టగొడుగులలో ఉండే విటమిన్లు, ఖనిజాలు చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచడానికి, జుట్టు అందంగా పెరగడానికి సహాయపడతాయి.
పుట్టగొడుగులలో లభించే యాంటీఆక్సిడెంట్ ఎర్గోథియోనిన్ క్యాన్సర్‌ను నివారించడంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. రోజుకు 18 గ్రాముల పుట్టగొడుగులను తీసుకోవడం వల్ల క్యాన్సర్ ప్రమాదాన్ని 45% వరకు తగ్గించవచ్చని పరిశోధనలో తేలింది.పుట్టగొడుగులలో సోడియం తక్కువగా, పొటాషియం ఎక్కువగా, ఫైబర్ అధికంగా ఉండటం వల్ల రక్తపోటు నియంత్రణలో ఉంటుంది. వీటిలోని బీటా-గ్లూకాన్ గుండె ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి సహాయపడుతుంది.

---

రోజూ ఒకే కాఫీ ఎందుకు..?

## ఓ సారి ఇలా ట్రై చేయండి..

ఇందులోని ఆరోగ్య రహస్యాలు తెలిస్తే..

నెయ్యిలో ఉండే కొవ్వులు జీర్ణక్రియను ఉత్తేజపరుస్తాయి. శక్తిని అందిస్తాయి. నెయ్యి కాఫీ జీర్ణక్రియను, ప్రేగుల ఆరోగ్యాన్ని కాపాడుతుంది. కాఫీలోని యాంటీఆక్సిడెంట్లు మెదడు కణాలను దెబ్బతినకుండా కాపాడతాయి.అంతే కాదు, ఒత్తిడిని కూడా తగ్గిస్తాయి. దేశీ నెయ్యిలో ఒమేగా-3 కొవ్వు ఆమ్లాలు పుష్కలంగా ఉంటాయి. ఇవి ఆరోగ్యకరమైన బరువు తగ్గడం, మెదడు అభివృద్ధిలో ముఖ్యమైన పాత్ర పోషిస్తాయి.
బరువు తగ్గడానికి బ్లాక్ కాఫీ ప్రయోజనకరంగా ఉంటుంది. రోజూ ఒక గ్లాసు 'నెయ్యి కాఫీ' తాగడం వల్ల శరీరానికి నిరంతర శక్తి లభిస్తుంది. అతిగా తినాలనే కోరిక తగ్గుతుంది. ఇది మీరు సులభంగా బరువు తగ్గడానికి సహాయపడుతుంది.
నెయ్యిలో విటమిన్లు ఎ, ఇ ఉంటాయి. కాఫీతో కలిపితే శరీర రోగనిరోధక శక్తి రెట్టింపు అవుతుంది. నెయ్యిలోని బ్యూట్రిక్ యాసిడ్ పేగు పొరను పోషిస్తుంది. జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. అందుకే



నెయ్యి కాఫీ ఆరోగ్యకరమైనదిగా నిపుణులు చెబుతున్నారు. కాఫీలో యాంటీఆక్సిడెంట్లు ఉన్నట్లే, నెయ్యిలో యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు ఉంటాయి. కలిపితే ఆర్థరైటిస్, కీళ్ల నొప్పులు వంటి సమస్యల నుండి ఉపశమనం లభిస్తుంది. ఉదయాన్నే నెయ్యి కలిపిన కాఫీ తాగితే శరీరానికి పోషకాలు అందడం, బరువు తగ్గడం సహా మరెన్నో బెనెఫిట్స్ ఉంటాయి.
కాఫీలో నెయ్యి కలుపుకుని తాగడం వల్ల జ్ఞాపకశక్తి, దృష్టి శక్తిని పెంచుతుంది. నెయ్యి భారతీయుల ఆహారంలో ప్రధాన భాగం. చిన్న పిల్లల నుండి వృద్ధుల వరకు ప్రతి ఒక్కరూ నెయ్యిని ఆహారంలో తీసుకుంటారు. నెయ్యిలో ఆరోగ్యకరమైన కొవ్వులు ఉంటాయి. నెయ్యిలో ఉండే కొవ్వు ఆమ్లాలు జీర్ణక్రియను ఉత్తేజపరిచేందుకు సహాయపడతాయి. నెయ్యి కాఫీలో యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి కణాలను ఆరోగ్యంగా మార్చుతాయి.

---

నినాదం మార్కెట్

రెండేళ్ల కిందటి లక్ష..

## ఇప్పుడు 12 లక్షలు..

ధనవంతులను చేసిన స్టాక్స్!

స్టాక్ మార్కెట్లో పెట్టుబడిదారులకు గొప్ప రాబడిని ఇచ్చిన అనేక స్టాకులు ఉన్నాయి. దేశంలోని ప్రముఖ మెటీరియల్ హ్యాండ్లింగ్, మౌలిక సదుపాయాల పరికరాల తయారీదారులలో ఒకటైన TIL లిమిటెడ్, దలాల్ స్ట్రీట్ పెట్టుబడిదారులకు అద్భుతమైన రాబడిని అందించింది.

దాని షేర్లు పెరుగుతూనే ఉన్నాయి. రికార్డులను బద్దలు కొట్టాయి. ఇటీవలి కాలంలో భారత స్టాక్ మార్కెట్‌లో అతిపెద్ద సంపద సృష్టికర్తలలో ఒకటిగా ఉద్భవించాయి. రెండేళ్ల క్రితం రూ. 29 ట్రేడింగ్ ధర నుండి ఈ స్టాక్ 1,141% పెరిగి రూ.363.90 స్థాయికి చేరుకుంది.

మార్కెట్లో పెట్టుబడి పెట్టేటప్పుడు మీరు మల్టీబ్యాగర్ స్టాక్‌లను కనుగొని వాటి రాబడిని చూడాలి. 2 సంవత్సరాల క్రితం



రూ.29 ధర ఇప్పుడు రూ. 382 ధరకు చేరుకున్న మల్టీబ్యాగర్ స్టాక్ గురించి తెలుసుకుందాం. నేడు మల్టీబ్యాగర్ స్మాల్-క్యాప్ స్టాక్‌లు దృష్టి సారించాయి. TIL లిమిటెడ్ కంపెనీ షేర్లు మధ్యాహ్నం 12 గంటల ప్రాంతంలో BSEలో 4.99% లాభంతో రూ. 382.05 వద్ద ట్రేడవుతున్నాయి.

గత 1 నెలలో కంపెనీ స్టాక్ 82.97% వరకు రాబడిని ఇచ్చింది. అదే సమయంలో ఇది 3 నెలల్లో 102.70% రాబడిని, 3 సంవత్సరాలలో 1096.06% రాబడిని ఇచ్చింది. కంపెనీ మార్కెట్ క్యాప్ రూ. 2,529.21 కోట్లు. NSEలో ఈ స్టాక్ 2 సంవత్సరాలలో 1100% రాబడిని ఇచ్చింది. ఎవరైనా 2 సంవత్సరాల క్రితం ఈ స్టాక్‌లో రూ. 1 లక్ష పెట్టుబడి పెట్టి ఉంటే నేడు ఆ మొత్తం రూ. 12,41,979 అయ్యేది.

కంపెనీ EBITDA
కంపెనీ Q4 FY25లో రూ.110.9 కోట్ల ఆదాయ పనితీరును నమోదు చేసింది. ఇది సంవత్సరానికి 240% (YoY), త్రైమాసికానికి 34% (QoQ) పెరిగి Q3 FY25లో రూ.83 కోట్లుగా ఉంది. పూర్తి సంవత్సరం ఆదాయం FY24లో రూ.68.9 కోట్ల నుండి సంవత్సరానికి 398% పెరిగి రూ.343.1 కోట్లుగా ఉంది.

---

ఆన్‌లైన్ ఫుడ్ డెలివరీ మార్కెట్

## స్విగ్గీ, జొమాటోకు రాపిడో.. గట్టి పోటీ

బైక్, టాక్సీ యాప్ సేవలను అందించే రాపిడో కంపెనీ భారతదేశంలో ఆన్‌లైన్ ఫుడ్ డెలివరీ మార్కెట్‌లోకి ప్రవేశించబోతోంది. కంపెనీ ఈ నిర్ణయం తర్వాత స్విగ్గీ, జొమాటో కఠినమైన సవాలును ఎదుర్కోబోతున్నాయి.

స్విగ్గీ, జొమాటోలకు గట్టి పోటీని ఇస్తుంది.

నివేదికల ప్రకారం, రెస్టారెంట్లకు చాలా తక్కువ కమీషన్ అందించడం ద్వారా రాపిడో మార్కెట్‌ను పెంచుకోవాలని యోచిస్తోంది. ఆర్డర్ ధర ఆధారంగా రెస్టారెంట్ల నుండి రాపిడో 8-15 శాతం కమీషన్ వసూలు చేస్తుంది. ఈ ధర జొమాటో, స్విగ్గీ 16-30 శాతం కంటే చాలా తక్కువ. నివేదికల ప్రకారం, రాపిడో రూ.400 కంటే తక్కువ ఆర్డర్‌లకు రూ.25, రూ.400 కంటే ఎక్కువ ఆర్డర్‌లకు రూ.50 స్థిర రుసుము వసూలు చేస్తుంది.

నేషనల్ రెస్టారెంట్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా (NRAI)తో భాగస్వామ్య ఒప్పందం ద్వారా రాపిడో రెస్టారెంట్లతో వాణిజ్య నిబంధనలను కుదుర్చుకుంది. NRAI 5 లక్షలకు పైగా రెస్టారెంట్లకు ప్రాతినిధ్యం వహిస్తుంది. వినియోగదారులకు అత్యంత సరసమైన ధరలకు వేగవంతమైన సేవలను అందిస్తున్నట్లు రాపిడో పేర్కొంది. ప్రస్తుతం యాప్ బైక్, ఆటో, ఆటో షేర్, పార్శిల్, క్యాబ్ ఎకానమీ, క్యాబ్ ప్రీమియం వంటి సేవలను అందిస్తోంది.

ఆన్‌లైన్ ఫుడ్ డెలివరీ మార్కెట్‌లోకి ప్రవేశించిన మొదటి యాప్ రాపిడో కాదు. గతంలో ఓలా 2015లో ఓలా కేఫ్‌ను ప్రారంభించడానికి విజయవంతమైన ప్రయత్నం చేసింది. 2017లో ఫుడ్‌పాండా ఇండియాను కొనుగోలు చేసింది. ఇటీవల ఓలా ప్రభుత్వ మద్దతుగల డిజిటల్ ప్లాట్‌ఫామ్ అయిన ఓపెన్ నెట్‌వర్క్ ఫర్ డిజిటల్ కామర్స్ ద్వారా తిరిగి ప్రవేశించింది. అదేవిధంగా ఉబెర్ 2017లో దేశంలో ఉబెర్ ఈట్స్‌ను ఆన్‌లైన్ ఫుడ్ ఆర్డరింగ్, డెలివరీ ప్లాట్‌ఫామ్‌గా ప్రారంభించింది. కానీ అది విజయవంతం కాలేదు. అలాగే ఉబెర్ తన వ్యాపారాన్ని జోమాటోకు విక్రయించడం ద్వారా మార్కెట్ నుండి నిష్క్రమించింది. దీనిలో ఉబెర్ జొమాటోలో 10 శాతం వాటాను పొందింది.

---

ఇందులో ఇన్వెస్ట్ చేస్తే

## లక్షాధికారి కావచ్చు!

పోస్టాఫీసులో సూపర్ స్కీమ్..

ప్రతి ఒక్కరూ తాము కష్టపడి సంపాదించిన డబ్బును సురక్షితమైన, గొప్ప రాబడిని ఇచ్చే ప్రదేశంలో పెట్టుబడి పెట్టాలని కోరుకుంటారు. అందుకే మీరు కూడా ఈ ఆలోచనను దృష్టిలో ఉంచుకుని పెట్టుబడి పెట్టాలని ఆలోచిస్తుంటే, పోస్ట్ ఆఫీస్ పొదుపు పథకాలు మీకు గొప్ప ఎంపికగా ఉంటాయి.



ఈ పథకంలో పెట్టుబడి పెట్టడం ద్వారా మీరు మీకోసం ఒక బలమైన నిధిని సృష్టించుకోవచ్చు. పోస్టాఫీస్ పథకాన్ని ప్రభుత్వం నిర్వహిస్తుంది. అందుకే అందరూ జాతీయ పొదుపు ధృవీకరణ పత్రం అంటే పోస్ట్ ఆఫీస్ పొదుపు పథకాల NSCని పెట్టుబడికి ఉత్తమమైనదిగా భావిస్తారు. పోస్టాఫీసు నేషనల్ సేవింగ్స్ సర్టిఫికేట్ NSC పథకంలో పెట్టుబడి పెట్టడం ద్వారా మీరు కేవలం ఐదు సంవత్సరాలలో మీ కోసం మంచి నిధిని నిర్మించుకోవచ్చు. ఈ పథకంలో పెట్టుబడి పెట్టడం ద్వారా మీరు దాదాపు రూ.5 లక్షల ప్రయోజనాన్ని పొందవచ్చు.

**ఈ పథకంలో ఎంత వడ్డీ?**
జాతీయ పొదుపు ధృవీకరణ పత్రం NSCపథకం పెట్టుబడిదారులకు మంచి వడ్డీని ఇవ్వడానికి కూడా ప్రసిద్ధి చెందింది. ఈ పథకం దాని రాబడి, ప్రయోజనాల కారణంగా అత్యంత ప్రజాదరణ పొందిన చిన్న పొదుపు పథకాలలో ఒకటిగా ఉంది. జాతీయ పొదుపు ధృవీకరణ పత్రంలో పెట్టుబడి పెట్టడానికి, మీరు ఏదైనా పోస్ట్ ఆఫీస్ పథకంలో కనీసం రూ. 1,000 తో ఖాతాను తెరవవచ్చు. ఈ పథకంలో పెట్టుబడి పెట్టడంపై, పెట్టుబడిపై వార్షికంగా 7.7 శాతం వడ్డీని ఇస్తున్నారు.

నేషనల్ సేవింగ్స్ సర్టిఫికేట్ స్కీమ్ ద్వారా లభించే ఈ వడ్డీ రేటు కాంపౌండింగ్ ప్రాతిపదికన అందిస్తుంది. ఈ పథకంలో రాబడి మొత్తం 5 సంవత్సరాల తర్వాత మాత్రమే పెట్టుబడిదారుడి ఖాతాకు బదిలీ చేస్తారు.

**లాక్-ఇన్ వ్యవధి**

ఈ పథకం లాక్-ఇన్ పిరియడ్ 5 సంవత్సరాలు. మీరు ఈ పొదుపు పథకంలో పెట్టుబడి పెట్టడానికి మీ ఖాతాను తెరిచి, ఒక సంవత్సరం పాటు ఉంచిన తర్వాత దాన్ని మూసివేస్తే, మీరు చేసిన పెట్టుబడి మొత్తాన్ని మాత్రమే తిరిగి పొందగలరు. మీరు వడ్డీ ప్రయోజనాన్ని పొందే అవకాశాన్ని కోల్పోవచ్చు. మీరు 1 లక్ష డిపాజిట్ చేసినట్లయితే 5 సంవత్సరాల తర్వాత మీకు దాదాపు 1.45 లక్షలు లభిస్తాయి. ఈ పథకంలో, మీరు మీ పిల్లల పేరు మీద కూడా సులభంగా ఖాతాను తెరవవచ్చు. ఈ పథకం నిబంధనల ప్రకారం, మీరు 10 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న పిల్లల పేరు మీద ఖాతా తెరిస్తే, తల్లిదండ్రులు ఖాతాను నిర్వహిస్తారు.

పోస్టాఫీసులోని నేషనల్ సేవింగ్స్ సర్టిఫికెట్ NSCలో 5 సంవత్సరాల పాటు ఒకేసారి రూ. 5 లక్షలను డిపాజిట్ చేయడం ద్వారా పెట్టుబడిదారులు చాలా ప్రయోజనం పొందవచ్చు. దీనిపై ప్రస్తుత వడ్డీ రేటు సంవత్సరానికి 7.7%. ఈ పథకంలో ప్రతి సంవత్సరం మీ డిపాజిట్ మొత్తానికి వడ్డీ జోడిస్తారు. తరువాతి సంవత్సరంలో మీరు ఆ పెరిగిన మొత్తంపై వడ్డీని పొందుతారు. ఉదాహరణకు మొదటి సంవత్సరంలో 5 లక్షలపై రూ.38,500 వడ్డీ మొత్తాన్ని రూ.5,38,500. అదేవిధంగా ప్రతి సంవత్సరం వడ్డీని జోడించడం ద్వారా 5 సంవత్సరాలు పూర్తయిన తర్వాత మొత్తం రూ.7,24,513 అవుతుంది. మీరు మొత్తం రూ.2,24,513 నికర లాభం పొందవచ్చు.

# సమస్యలు పరిష్కరిస్తామని మంత్రి హామీతో దీక్ష విరమణ

- కలెక్టర్ వెంకటేష్ దోత్రే

.ఆసిఫాబాద్ ,జూన్ 10, (నినాదం న్యూస్): జిల్లాలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయం ముందు వివిధ సమస్యల పరిష్కారం పై తలపెట్టిన రిలే నిరాహార దీక్షను రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి, జిల్లా ఇన్చార్జి మంత్రి ధనసరి అనసూయ (సీతక్క) హామీతో విరమించడం జరిగిందని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే తెలిపారు. వివిధ సమస్యలపై రాజ్ గోండ్ సేవా సమితి, గోండ్వానా పంచాయతీ రాజ్ సెంటర్ జిల్లా మేడిలు చేపట్టిన రిలే నిరాహార దీక్షను జాతీయ నాయకులు సిడాం అర్జు, దీక్ష దారులను జిల్లా కలెక్టర్ ఛాంబర్ కు పిలిపించి రాష్ట్ర మంత్రి తో ఫోనులో మాట్లాడించి నిరాహార దీక్షను విరమింప చేయడం జరిగిందని



జిల్లా కలెక్టర్ తెలిపారు. టైగర్ జోన్ రద్దు కోసం తీర్మానం చేశామని, రోడ్లు, అటవీ భూముల సమస్యలు, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం, అంగన్వాడి కేంద్రాలు, పాఠశాలల భవనాల నిర్మాణానికి అటవీ శాఖ త మాట్లాడి పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటామని రాష్ట్ర మంత్రి హామీ మేరకు దీక్ష విరమించడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) దీక్షదారులకు నిమ్మరసం అందించి దీక్ష విరమణ చేశారు. ఈ కార్యక్రమంలో సి.ఐ., రెవెన్యూ డివిజన్ అధికారి, రాజ్ గోండ్ సేవాసమితి జిల్లా అధ్యక్షుడు మడావి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి మడావి నర్సింగ్ రావు, సర్పంచ్ సంఘం జిల్లా అధ్యక్షుడు మడావి గుణవంతరావు, ఆడ తాను తిర్యాణి సార్ మేడి, టేకం గంగారాం, కోర్కెట నానేశ్వర్, సిడం సూరు మాస్టారు, మహిళా ఆదర్శ సంఘం అధ్యక్షులు దాసరి విజయ, బావునే బాపురావు తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మృతుడి ధ్రువీకరణ పత్రం అందజేత



.సుల్తానాబాద్, జూన్ 10(నినాదం న్యూస్): సుల్తానాబాద్ మండల కేంద్రానికి చెందిన కీ.శే. పె గడ లక్ష్మి నారాయణ ఇటీవల అనారోగ్యంతో మృ తిచెందగా వారి ఆశయం మేరకు, కుటుంబ సభ్యు లు లయన్స్ క్లబ్ ఆఫ్ సుల్తానాబాద్, సదాశయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రతిమ మెడికల్ కాలేజీ కరీంనగర్ వారికి శరీర దానం చేపట్టడంతో మంగ ళవారం ప్రతిమ కళాశాల ప్రొఫెసర్,హెడ్ వైస్ ప్రిన్సి పాల్, సి కిషన్ రెడ్డి, అనాటమీ ఇన్చార్జి డాక్టర్ ఎన్ ప్రణయ్ కుమార్ ల చేతుల మీదుగా కుటుంబ స భ్యులు అయినపెగడ చందు కు మృతుడి మరణ, ధ్రువీకరణ దేహ దాన అంగీకార పత్రాన్ని అందిం చారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్సభ్యులు మా ట్లాడుతూ,మరణించిన అనంతరం మృతదేహాన్ని దహనం, ఖననం చేయడం ద్వారా మట్టిలో వృ థాగా కలవకుండా సమాజహితంతో పాటు వైద్య విద్యార్థుల పరిశోధనల నిమిత్తం స్వచ్ఛందంగా ముందుకు వచ్చిన కుటుంబ సభ్యులను అభినం దిస్తూ, దేహ దానాన్ని అందించడం గొప్ప ఆశయ మని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షు లు మాటేటి సంజీవ్ కుమార్ జిల్లా చీఫ్ కో-ఆర్డి నేటర్ వలస నీలయ్య, జిల్లా కో-ఆర్డినేటర్ మాటే టి శ్రీనివాస్, తమ్మనవేని సతీష్ కుమార్ కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### ట్రూ ఫిట్ జిమ్ సెంటర్ సందర్శించిన

# సినీ నటుడు సోహైల్







.గోదావరిఖని జూన్ 10 (నినాదం న్యూస్): ఎన్టీపీసీ ఎఫ్ సి ఐ ప్రాంతంలోని ట్రూ ఫిట్ జిమ్ సెంటర్‌ను మంగళవారం ప్రముఖ సినీ నటుడు, బిగ్ బాస్ ఫేమ్ సోహైల్ గారు సందర్శించారు. జిమ్ పరిసరాలను పర్యవేక్షించిన ఆయన, అక్కడి మోడరన్ ఫిట్‌నెస్ ఎక్విప్‌మెంట్, శుభ్రత మరియు సదుపాయాలపై ప్రత్యేకంగా ప్రశంసలు కురిపించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ "యువత ఆరోగ్యాన్ని కాపాడుకునేందుకు ఇలాంటి ఆధునిక జిమ్‌లు ఎంతో అవసరం. ట్రూ ఫిట్ జిమ్ అందిస్తున్న సదుపాయాలు ఎంతో ఉత్కృష్టంగా ఉన్నాయి" అని చెప్పారు. జిమ్ యాజమాన్యం తరపున అతిథిగా విచ్చేసిన సోహైల్ గారికి ఘనస్వాగతం పలికారు. కార్యక్రమంలో జిమ్ సభ్యులు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. సందర్శన అనంతరం అభిమానులతో ఫోటోలు దిగారు, వారి ప్రశ్నలకు సమాధానం చెప్పుతూ ముచ్చటించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎసిపి ప్రతాప్, బిజెపి రామగుండం ఇంచార్జీ కందుల సంధ్యారాణి, ఎన్సీపి పార్టీ రాష్ట్ర నాయకులు మేకల శ్రీధర్ యాదవ్,, టిఆర్ఎస్ నాయకులు దాసరి రాయలింగు మరియు జిమ్ నిర్వాహకులు ముజామిల్ తదితరులు పాల్గొన్నారు...

# భూ సమస్యల పరిష్కారం కోసమే భూ భారతి

- తహసీల్దార్ మహమ్మద్ బషీరుద్దీన్
- పూసాల, రేగడి మద్దికుంట గ్రామాలలో రెవెన్యూ సదస్సులు



.సుల్తానాబాద్, జూన్ 10 (నినాదం న్యూస్): భూ సమస్యల పరిష్కారం కొరకే భూభారతి ప్ర భుత్వం ప్రవేశ పెట్టిందని, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సుల్తానాబాద్ తాహసిల్దార్ మహ మ్మద్ బషీరుద్దీన్ పిలుపునిచ్చారు. మంగళవారం సుల్తానాబాద్ మండలం రేగడి మద్దికుంట, ము న్సిపల్ కేంద్రంలోని పూ సాల గ్రామాలలో భూభా రతి రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ, రైతుల భూసమ స్యలను శాశ్వతంగా పరిష్కరించేందుకే తెలంగా ణ ప్రభుత్వం భూభారతి చట్టము తీసుకొచ్చినట్లు పేర్కొన్నారు. ప్రతి దరఖాస్తును క్షేత్రస్థాయిలో వి చారణ జరిపి సమస్య పరిష్కారానికి కృషి చేయా లని అన్నారు. ఈ రెవెన్యూ సదస్సుల్లో సుల్తానా బాద్ మండలం రేగడి మద్దికుంట గ్రామంలో 42 దరఖాస్తులు రాగా, పూసాలలో 150 దరఖాస్తులు వచ్చాయని అన్నారు. రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ రెవెన్యూ సదస్సులో నాయబ్ తాహసిల్దార్ రాకేష్, ఆర్ ఐ లు వినోద్, సమ్మయ్య సీనియర్ అసిస్టెంట్ వినయ్, తో పాటు గ్రామాల ప్రజలు అధిక సంఖ్య లో పాల్గొన్నారు.

### 14,15 తేదీల్లో జిల్లా స్థాయి

# బ్యాడ్మింటన్ పోటీలు



.సుల్తానాబాద్, జూన్ 10 (నినాదం న్యూస్) : పెద్దపల్లి జిల్లా షటిల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల14,15తేదీల్లో షటిల్ బ్యాడ్మిం టన్ పోటీలను నిర్వహిస్తున్నామని జిల్లా షటిల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ సభ్యులు తెలిపారు. అండర్ 11, 13,15,17,19, ఓపెన్ మెన్, ఉమెన్ విభాగాల్లో వయస్సులవారిగా ఈ పోటీలను నిర్వ హించనున్నామన్నారు. 35, 40, 45, 50, 55, 60, 65, 70,75 పై వయస్సు విభాగాల్లో సింగిల్స్, డ బుల్ అంశాల్లో పోటీలను నిర్వహించి విజేతలకు బహుమతులను అందించడంతోపాటు రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొనే జిల్లా క్రీడాకారులను ఎంపిక చేయనున్నామని పేర్కొ న్నారు. ఈ పోటీలను రెం డు రోజులపాటు గోదావరిఖని ఆర్ సి ఓ ఏ క్లబ్, సి ఈ ఆర్ క్లబ్బుల్లో నిర్వహిస్తామని తెలిపారు. ఆ సక్తి ఉన్న జిల్లాలోని క్రీడాకారులు 13వ తేదీ సా యంత్రం 5 గంటల లోపు 9396540067, 8328 509690,9110565124 ఫోన్ నెంబర్లను సంప్ర దించాలని తెలిపారు. పోటీల్లో పాల్గొని క్రీడాకారు లు వర్జినల్ ఆధార్ కార్డ్, జిరాక్స్ ఒక కాపీ వెంట తీసుకునిరావాలని అన్నారు.

# దివ్యాంగులకు అన్నదానం



.సుల్తానాబాద్, జూన్ 10(నినాదం న్యూస్): సుల్తానాబాద్ మండల కేంద్రానికి చెందిన ఎలగం దుల మల్లేశం కుమారుడు ఎలగందుల దినేష్ కా ర్తీక్ పుట్టినరోజు సందర్భంగా మంగళవారం సు ల్తానాబాద్ మండల కేంద్రంలోని మానసిక పున ర్వాస కేంద్రంలో దివ్యాంగులకు అన్నదానం నిర్వ హించారు. ఈ సందర్భంగా వికలాంగు లు కార్తీక్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనం తరం ఆయన మాట్లాడుతూ, తన కొడుకు పుట్టినరోజు పురస్కరించుకొని మానసిక వికలాం గులకు అన్నదానం చేయడం సంతోషంగా ఉంద న్నారు. ప్రతి ఒక్కరూ వృధాగా చేయకుండా, మాన సిక వికలాంగులకు అన్నదానం చేయాలన్నారు.

# రేణుక ఎల్లమ్మ తల్లి.. జర సల్లగా చూడమ్మా..!

- చిన్నకల్వలలో వైభవంగా రేణుక ఎల్లమ్మ బోనాలు



.సుల్తానాబాద్,జూన్ 10(నినాదం న్యూస్): రేణుక ఎల్లమ్మ తల్లి.. జరసల్లగా చూడు తల్లి అం టూ సుల్తానాబాద్ మండలంలోని చిన్నకల్వల గ్రా మస్తులందరూ అమ్మవారిని వేడుకున్నా రు. గౌడ కులస్తుల ఆరాధ్య దైవమైన శ్రీ రేణుక ఎల్లమ్మ త ల్లి బోనాలుమంగళవారంగౌడ సంఘం ఆధ్వర్యం లో గ్రామ ప్రజలందరూ అంగరంగ వైభవంగా ని ర్వహించారు. మహిళలు నెత్తిన బోనం ఎత్తుకొని, బైండ్ల వారి ఆటపాటలతో, డప్పు చప్పులతో, శి వసత్తుల పూనకాలతో రేణుక ఎల్లమ్మ తల్లి వద్దకు చేరుకొని నైవేద్యం సమర్పించి, మొక్కులు చెల్లిం చుకున్నారు. రేణుక ఎల్లమ్మ తల్లి దీవెనలతో గ్రా మ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో,సుఖ సం తోషాలతో, పాడిపంటలతో ఉండాలని అమ్మవా రిని వేడుకున్నారు. అనంతరం పట్టభద్రుల ఎమ్మె ల్సీ అభ్యర్థి డా. ప్రసన్న హరికృష్ణ హాజరై, అమ్మ వారిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో చిన్నకల్వల గౌడ సంఘం అధ్య క్షులు గుర్రం సత్తయ్య గౌడ్, ఉపాధ్యక్షులు ఏరు కొండ మొగిలి గౌడ్, డైరెక్టర్లు గుర్రం శ్రీనివాస్ గౌ డ్,బండి అంజయ్య గౌడ్,ఏరుకొండ రాజీరు గౌడ్, పూదరి శ్రీనివాస్ గౌడ్, బొంగోని చంద్రయ్య గౌడ్, గుర్రం శ్రీనివాస్ గౌడ్, బండి ఎల్లయ్య గౌడ్, గ్రామ మాజీ సర్పంచ్ ఏరుకొండ రమేష్ గౌడ్,మాజీ ఎం పీటీసీ గుర్రం సంపత్ గౌడ్, గౌడ సంఘం నాయ కులు బండి శరువయ్య గౌడ్,ఏరుకొండ మొండ య్య గౌడ్, ఏరుకొండ లింగయ్య గౌడ్, మామిడి లింగయ్య గౌడ్,గుర్రం మొండయ్య గౌడ్, బొంగోని కుమార్ గౌడ్,గుర్రం శంకర్ గౌడ్, బొంగోని కిష్టయ్య గౌడ్, బండి తిరుపతి గౌడ్ గ్రామ ప్రజలు, తదిత రులు పాల్గొన్నారు.

### గొర్రెల ప్రాణాలు తీసిన

# పాత కరెంటు వైర్

- విద్యుత్ శాఖ నిర్లక్ష్యమే అంటున్న గొర్ల కాపరులు
- వీధిన పడ్డ కుటుంబాలు



.ధర్మారం జూన్ 10 (నినాదం న్యూస్). మండలంలోని చామనపల్లి గ్రామంలో ఈరోజు విద్యుత్ ఘాతంతో 40 గొర్రెలు చనిపోయిన సంఘటన చోటుచేసుకుంది. గొర్ల కాపరులు తెలిపిన వివరాల ప్రకారం దాడి ఓ దయ్య వి 5 ఆవుల భూమయ్యేయి ఎనిమిది దాడి ఐలయ్య ఆరు నిట్టు మల్లయ్య 5, నీట్టు లచ్చయ్య ఒకటి బైర రాయలింగు ఏడు నెట్టు ముచ్చయ్య 6 కొమ్మ లచ్చయ్య రెండు మొత్తం 40 గొర్రెలు మృత్యువాత పడ్డాయని, మేతకు తోలుకొని వెళ్లే గ్రామంలో నీరు త్రాగించడానికి కటికన పల్లి చామనపల్లి గ్రామాల మధ్య ఉన్న నల్లవాగు లో నీళ్ల వద్దకు తోలుకొని వెళ్లగా నీరు త్రాగే క్రమంలో పక్కనే ఉన్న విద్యుత్ వైరు 11 కేవీ, వైర్ తెగి నీళ్లలో పడడంతో మృతి చెందాయని ప్రత్యక్షంగా చూసిన గొర్ల కాపరులు తెలిపారు. అదృష్టవశాత్తు మేము ముందుగా వెళ్లి ఉంటే మాప్రాణాలు పోయేవని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇది పూర్తిగా విద్యుత్ శాఖ నిర్లక్ష్యమే అని వారు ఆరోపిస్తున్నా రు. ప్రతి నెలలో రెండవ శనివారం ఇలాంటి రిపేర్లు ఉన్నాయని విద్యుత్ సరఫరా నిలిపివేస్తు న్నారని అయినా గాని ఎక్కడి విద్యుత్ సమస్యలు అక్కడే ఉంటున్నాయని గ్రామస్తులు అంటు న్నారు. విద్యుత్ శాఖ ద్వారా ప్రభుత్వప రంగా వారికి ఆర్థిక సహాయం అందజే స్తామని అధికారులు హామీ ఇచ్చారని గొర్ల కాపర్లు అన్నారు. మంత్రి అట్లూరి లక్ష్మణ్ కుమార్ కూడా ప్రభుత్వపరంగా ఆదుకుం టామని హామీ ఇచ్చారని అన్నారు. సంఘ టన స్థలానికి విద్యుత్ శాఖ అధికారులు డిప్యూటీ తాసిల్దార్, జిల్లాస్థా యి యాదవ సంఘం నాయకులు పాల్గొన్నారు.

# నూతన మంత్రికి ఘన స్వాగతం



.ధర్మారం జూన్ 10 (నినాదం న్యూస్) : రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో మొన్న జరిగిన మంత్రివర్గ విస్తరణలో భాగంగా ధర్మపురి ఎమ్మెల్యే అట్లూరి లక్ష్మణ్ కుమార్ కు చోటు కల్పించి ప్రమాణ స్వీకారం చేసి, అనంతరం ఈరోజు ఆయన నియోజకవర్గమైన ధర్మపురికి మొట్టమొదటిసారి వస్తున్న క్రమంలో పార్టీ శ్రేణులు ఆయనకు ఘనంగా నియోజకవర్గ మొదటి గ్రామాలైన కమ్మరిఖాన్పేట్ ప్రతిపాక ఎక్స్ రోడ్డు వద్ద వివిధ మండలాల నుండి వచ్చిన నాయకులు ఆయనకు ఘనంగా స్వాగతం పలికారు. టపాకాయలు కాల్చుతూ డీజే సౌండ్స్ తో డప్పు సప్పులతో మహిళలు కోలాటాలతో ఆయనకు వీర తిలకం దిద్దారు .నాయకులు పోటీపడి పూల దండలు పూల వర్షంతో శాలువాలతో పూల బోకెలతో సన్మానం చేశారు. మండల కేంద్రంలో ఆయన అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు అనంతరం వెల్లటూరు మండలానికి వెళ్లే క్రమంలో భారీ సంఖ్యలో బైక్ ర్యాలీ నిర్వహించి పార్టీ నాయకులు తమ ప్రియతమ నేతకు అభిమానాన్ని చాటుకున్నారు.

### జిల్లాలో సాగు, తాగునీటి

# వనరులను సద్వినియోగం చేసుకోవాలి

- కేంద్ర పెట్రోలియం, సహజ వనరులు, గ్యాస్ సంయుక్త కార్యదర్శి వినోద్ శేషన్



.ఆసిఫాబాద్ ,జూన్ 10 (నినాదం న్యూస్) జిల్లాలోని సాగునీటి, త్రాగునీటి వనరులను సద్వినియోగం చేసుకోవాలని కేంద్ర పెట్రోలియం, సహజ వనరులు, గ్యాస్ సంయుక్త కార్యదర్శి వినోద్ శేషన్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టర్ రెడ్డి భవన సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే, జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి, కాగజ్ నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లా లతో కలిసి నీటిపారుదల, మిషన్ భగీరథ, గ్రామీణాభివృద్ధి శాఖల అధికారులతో సాగునీటి వనరుల రక్షణ, నీటి వినియోగం, త్రాగునీటి వనరుల ద్వారా ఇంటింటికీ నీరు అందించడం, అంగన్వాడీ కేంద్రాలు, పాఠశాలలకు శుద్ధమైన జలాన్ని సరఫరా చేయడం అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కేంద్ర పెట్రోలియం, సహజ వనరులు, గ్యాస్ సంయుక్త కార్యదర్శి మాట్లాడుతూ జిల్లాలో ఉన్న తాగునీటి వనరుల ద్వారా సాగు భూములకు నీటిని అందించాలని, చెరువులు, కుంటలు, ప్రాజెక్టుల ద్వారా సాగునీరు అందించి వ్యవసాయ రంగ అభివృద్ధికి కృషి చేయాలని తెలిపారు. సాగునీటి వనరుల ద్వారా వ్యవసాయ రంగమే కాకుండా మత్స్య సంపదను పెంపొందించడం ద్వారా ఆర్థిక అభివృద్ధి సాధించేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. మిషన్ భగీరథ పథకం ద్వారా ప్రతి గ్రామంలో ఇంటింటికి, అంగన్వాడీ కేంద్రాలకు, పాఠశాలలకు శుద్ధమైన జలాన్ని అందించాలని, ప్రతి వర్షపు నీటిబొట్టుని నిల్వ చేయాలని తెలిపారు. జగన్నాథపూర్ ప్రాజెక్టు పెండింగ్ పనులపై నీటిపారుదల శాఖ అధికారులను వివరాలు అడిగి తెలుసుకుని నివేదిక రూపొందించి అందించాలని తెలిపారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 1 భారీ నీటిపారుదల ప్రాజెక్టు, 3 మధ్య తరహా ప్రాజెక్టులు, 574 చెరువులు, కుంటలు, 13 లిఫ్ట్ ఇరిగేషన్ల ద్వారా సాగునీటిని అందించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. ప్రతి నీటిబొట్టును రక్షించేందుకు పర్కులేషన్ ట్యాంకులు, ఫారం పాండ్లు ఏర్పాటు చేస్తున్నామని, మిషన్ భగీరథ పథకం ద్వారా ప్రతి గ్రామానికి, ఇంటింటికి, అంగన్వాడి కేంద్రాలకు, పాఠశాలలకు శుద్ధ జలాన్ని అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. అంతకుముందు కేంద్ర బృందం గుండి గ్రామాన్ని సందర్శించి గ్రామంలో ఇండ్లు, అంగన్వాడీ కేంద్రాలు, పాఠశాలలకు శుద్ధ జలం అందిస్తున్న తీరును పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర బృంద సభ్యులు, నీటిపారుదల శాఖ అధికారులు గుణవంతరావు, ప్రభాకర్, మిషన్ భగీరథ అధికారి సిద్ధిఖీ, గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారులు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### భూ సమస్యల పరిష్కారానికి

# భూభారతి రెవెన్యూ సదస్సులు

-అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఎం. డేవిడ్



.ఆసిఫాబాద్ ,జూన్ 10 (నినాదం న్యూస్): ప్రభుత్వం భూ సమస్యల పరిష్కారానికి భూ భారతి రెవెన్యూ సదస్సుల ద్వారా దరఖాస్తులు స్వీకరిం చడం జరుగుతుందని జిల్లా అదనపు కలెక్టర్ (రెవె న్యూ) ఎం. డేవిడ్ తెలిపారు. మంగళవారం జిల్లాలో ని కాగజ్ నగర్ మండలం గన్నారం గ్రామంలోని రైతు వేదికలో ఏర్పాటు చేసిన భూభారతి రెవెన్యూ సదస్సు సందర్శించి దరఖాస్తుల ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ భూ సమస్యల పరిష్కారం దిశగా భూ భారతి చట్టం ద్వారా చర్యలు తీసుకోవ డం జరుగుతుందని, ఇందులో భాగంగా నిర్వ హిస్తున్న రెవెన్యూ సదస్సులను ప్రజలు సద్విని యోగం చేసుకోవాలని తెలిపారు. రెవెన్యూ సద స్సులలో అందిన దరఖాస్తులను పరిశీలించి రికార్డులతో సరిచూసి క్షేత్రస్థాయిలో విచారణ జరిపి శాశ్వతంగా సమస్య పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఇంటి పేరు, పేరు, తండ్రి పేరు, భూమి విస్తీర్ణం హెచ్చుతగ్గులు, ఇతర వివరాల నమోదుపై వచ్చిన దరఖాస్తులను త్వరగా పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. అనంతరం దుర్గానగర్ లో కొనసాగుతున్న భూభారతి సదస్సును సందర్శించి అధికారులకు పలు సూచనలు చేశారు.

# క్రీడా పాఠశాలలో ప్రవేశం కోసం ఎంపిక

- తెలంగాణ ప్రభుత్వ క్రీడా పాఠశాల సంచాలకులు సోనిబాలా దేవి



.ఆసిఫాబాద్ జూన్ 10, (నినాదం న్యూస్): రాష్ట్రంలోని హకీంపేట తెలంగాణ ప్రభుత్వ క్రీడా పాఠశాలలో 2025-26 సంవత్సరంలో 4వ తరగతిలో ప్రవేశం కొరకు ఎంపిక కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలంగాణ ప్రభుత్వ క్రీడా పాఠశాల సంచాలకులు ఎ.సోనిబాలా దేవి ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్రంలోని హకీంపేట, ఆదిలాబాద్లో జిల్లాని ప్రాంతీయ క్రీడా పాఠశాలలలో విద్యార్థుల ఎంపిక కొరకు మండల, జిల్లా, రాష్ట్రస్థాయి లలో ఎంపిక కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ నెల 16 నుండి 19వ తేదీ వరకు మండల స్థాయి, 23వ నుండి 26వ తేదీ వరకు జిల్లాస్థాయి, జూలై 1వ తేదీ నుండి 5వ తేదీ వరకు రాష్ట్రస్థాయిలో ఎంపిక జరుగుతుందని, జూలై 18, 19 తేదీలలో కౌన్సిలింగ్, 22వ తేదీ లోగా ఆయా పాఠశాలలలో అడ్మిషన్స్ జరుగుతాయని తెలిపారు. అభ్యర్థులు సెప్టెంబర్ 1, 2016 నుండి ఆగస్టు 31, 2017 మధ్య జన్మించి ఉండాలని తెలిపారు. అభ్యర్థుల ఎంపికలో ఎత్తు, బరువు, 30 మీటర్ల ఫ్లయింగ్ స్టార్ట్, స్టాండింగ్ బ్రాడ్ జంప్, 800 మీటర్ల పరుగు, 6%ఇ%10 మీటర్ల షటిల్ రన్, మెడిసిన్ బాల్ పుట్, వర్టికల్ జంప్, ఫ్లెక్సిబిలిటీ- మెడికల్ పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. మండల స్థాయిలో మండల విద్యాధికారి ఆధ్వర్యంలో ఎంపిక కార్యక్రమం జరుగుతుందని, ఎంపిక కమిటీ ఆధ్వర్యంలో ఉత్తమ ప్రతిభ కలిగిన 10 మంది బాలురు, 10 మంది బాలికల జాబితా రూపొందించి, జిల్లాస్థాయి ఎంపిక కార్యక్రమానికి పంపించాలని, అభ్యర్థుల పూర్తి వివరాలు జిల్లా యువజన సర్వీసుల శాఖ అధికారికి అందించాలని తెలిపారు. జిల్లాస్థాయిలో ఎంపికైన అభ్యర్థులను రాష్ట్రస్థాయికి సిఫార్సు చేయడం జరుగుతుందని తెలిపారు. మండల స్థాయిలో కనీసం 10 పాయింట్లు కలిగిన అభ్యర్థులను జిల్లా స్థాయికి, జిల్లాస్థాయిలో 10 పాయింట్లు కలిగిన అభ్యర్థులను రాష్ట్ర స్థాయికి ఎంపిక చేయడం జరుగుతుందని తెలిపారు. జిల్లా యువజన క్రీడా సర్వీసుల శాఖ అధికారి, ఎంపిక కమిటీతో కలిసి ఉత్తమ ప్రతిభ కలిగిన 10 మంది బాలురు ం 10 మంది బాలికలను రాష్ట్రస్థాయికి పంపించవలసి ఉంటుందని తెలిపారు. అభ్యర్థులు ఆధార్ కార్డు ఒరిజినల్, 4వ తరగతి బోనఫైడ్ సర్టిఫికెట్, జనన ధ్రువీకరణ పత్రం, 3వ తరగతి ప్రోగ్రెస్ రిపోర్ట్, కుల ధ్రువీకరణ పత్రం, 5 పాస్పోర్ట్ సైజ్ ఫోటోలతో హాజరు కావాలని తెలిపారు. ఆసక్తి, అర్హత కల అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. కుమ్రంభీమ్ ఆసిఫాబాద్ జిల్లా పౌర సంబంధాల శాఖ అధికారిచే జారీ చేయడమైనది.

# కేజీబీవీ విద్యార్థినులకు కొత్త మెనూ

మంచిర్యాల ప్రతినిధి, జూన్ 10(నినాదం న్యూస్): జిల్లాలోని కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయం లో విద్యార్థినులకు పౌష్టికాహారం అందించేందుకు ప్రభుత్వం ఫుడ్ మెనూ మార్చిందని జి సిడిఓ అధికారి యశోదర పేర్కొన్నారు. మంగళవారం సీసీసీలోని కేజీబీవీ లో నూతన మెనూపై వంట సిబ్బందికి శిక్షణ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈనెల 12 నుంచి నూతన మెనూ ప్రకారం ఫుడ్ అందించబడుతుందని పేర్కొన్నారు. మారిన ఆహార పట్టికను ప్రణాళిక బద్దంగా అమలు చేస్తామని పేర్కొన్నారు.



ఈ కార్యక్రమంలో విద్యాలయం ప్రత్యేక అధికారి మౌనిక పాల్గొన్నారు.

# అంగన్‌వాడీ కేంద్రాలు పిల్లల సమగ్ర అభివృద్ధికి పునాదులు

**జిల్లా అదనపు కలెక్టర్ విజయలక్ష్మి**

**అమ్మ మాట-అంగన్వాడి బాట" కార్యక్రమంపై సమీక్ష**



**భూపాలపల్లి, జూన్ 10 (నినాదం న్యూస్):** అంగన్వాడి కేంద్రాలు పిల్లల సమగ్ర అభివృద్ధికి పునాదులని భూపాలపల్లి జిల్లా అడిషనల్ కలెక్టర్ విజయలక్ష్మి అన్నారు. మంగళవారం "అమ్మ మాట-అంగన్వాడి బాట" కార్యక్రమంపై సమీక్షా సమా వేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లాలోని అంగన్వాడీ కేంద్రాల పనితీరు, పిల్లల నమోదు, కార్యక్రమ ప్రచార పద్ధతులపై విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ విజయ లక్ష్మి మాట్లాడుతూ, అంగన్వాడీ కేంద్రాలు పిల్లల సమగ్ర అభివృద్ధికి పునాదులని, వాటి ప్రాముఖ్యతను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాల్సి న అవసరం ఉందని చెప్పారు. ఈ నెల జూన్ 10 నుండి 17వ తేదీ వరకు జిల్లాలోని ప్రతి గ్రామంలో "అమ్మ మాట- అంగన్వాడి బాట" కార్యక్రమంపై విస్తృత ప్రచార ర్యాలీలు , గ్రామాలలో టాం టాం లు నిర్వహించాలని ఆదేశించారు. జిల్లా సంక్షేమ అధికారి మల్లీశ్వరి మాట్లాడుతూ ప్రతి అంగన్వాడీ టీచర్ తమ పరిధిలోని పిల్లలను అంగన్వాడీ కేంద్రాలకు వచ్చేలా ప్రోత్సహించాలని, అందు కు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని సూచించారు. పిల్లల తల్లిదండ్రులకు అంగన్వాడీ కేంద్రాల వల్ల కలిగే ప్రయోజనా లను వివరించి, వారిని చైతన్యపరచాలని కోరారు. ఈ సమీక్షా సమావే శంలో మహదేవపూర్ సిడిపిఓ రాధిక, ఇతర సూపర్వైజర్లు పాల్గొ న్నారు. ఈ సందర్భంగా సూపర్వైజర్లకు కార్యక్రమ అమలుపై తగిన దిశానిర్దేశం చేశారు.

## శానిటేషన్ వర్కర్స్‌కు శిక్షణ కార్యక్రమం



**కోదాడ(అనంతగిరి), జూన్ 10 (నినాదం):** జూన్ 12వ తారీకు నుండి పున ప్రారంభమవుతున్న నేపథ్యంలో మండలంలోని శాని టేషన్ వర్కర్లకు శిక్షణ కార్యక్రమం మంగళ వారం నిర్వహిం చారు. మండల విద్యా వనరుల కేంద్రంలో ఎంఈఓ తల్లాడ శ్రీనివాస్ ఆధ్వ ర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఆర్ పి వి రమేష్ శానిటేషన్ వర్కర్లకు పాఠశాలలు ఏ విధంగా శుభ్రపర చాలో తెలిపారు. 12వ తారీకు నుండి ప్రారంభమవుతున్నందున 11వ తారీకు లోపే పూర్తి స్థాయిలో పాఠశాలలను శుభ్రపరచి అందు బాటులోకి తేవాలని సూచించారు. అనంతరం జడ్.పి.హెచ్.ఎస్ త్రిపురవరం కాంప్లెక్స్ జెడ్పిహెచ్ఎస్ శాంతినగర్ కాంప్లెక్స్ పరిధిలోని పాఠశాల మధ్యాహ్నం భోజన కార్మికులకు ఎంఈఓ తలాడ శ్రీనివాస్ శిక్షణ కార్యక్రమం నిర్వహించారు... ఈ కార్యక్రమంలో జడ్.పి.హెచ్.ఎస్ త్రిపు రవరం ప్రధానోపాధ్యాయులు లక్ష్మీ నరసయ్య శాంతినగర్ ప్రధా నోపాధ్యాయులు పురుషోత్తం పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ రహిత సమాజం అందరి బాధ్యత

**మున్సిపల్, పరిపాలన కమిషనర్ టికే. శ్రీదేవి**



**కొడంగల్,జూన్ 10 (నినాదం న్యూస్):** ప్లాస్టిక్ రహిత సమాజ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు అయ్యేవిధంగా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని పురపాలక పరిపాలన కమిషనర్ మరియు డైరెక్టర్ టి.కే. శ్రీదేవి తెలిపారు. మంగళవారం కొడంగల్ మున్సిపాలి టీ పరిధిలో 100 రోజుల కార్యచరణ ప్రణాళికలో భాగంగా చేపడుతున్న వివిధ అభివృద్ధి పనులు, తడి, పొడి చెత్త విభజనపై ఇంటింటికి అవగాహన, ఆరోగ్య శిబిరాల నిర్వహణ, మురుగు కాలువల్లో పూడికతీత పనులు తదితర అంశాలపై జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తో కలిసి సిడిఎంఏ టి.కే. శ్రీదేవి కడ కార్యాలయంలో సమీక్ష నిర్వహించి పాల్గొన్నారు, ఈ సందర్భంగా అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ... ప్లాస్టిక్ వాడకం వల్ల పర్యావరణ పరిరక్షించలేకపోతున్నామన్నారు, మహిళా స్వయం సంఘాల సభ్యులచే టెంట్ హౌస్ లను ఏర్పాటుచేసి ప్లాస్టిక్ సంబంధించిన సామాగ్రి సరఫరా లేకుండా శుభ కార్యక్రమాలను ఏర్పాటు చేసుకునే విధంగా అవగాహన కల్పించాలని ఆమె తెలిపారు, దేశవ్యాప్తంగా పర్యావరణాన్ని కాపాడడానికి ప్రజల భాగస్వామంతో ముందుకు వెళ్లాలని ఆమె సూచించారు, ప్లాస్టిక్ కు ప్రత్యామ్నాయంగా వాడాల్సిన వస్తువులపై కూడా ప్రజలకు తెలియజేయాలని ఆమె తెలిపారు,మురుగు కాలువల్లో ఎప్పటికప్పుడు పూడిక తీసివేసి శుభ్రంగా ఉండేలా పారిశుద్ధ కార్యక్రమాలు చేపట్టాలని అధికారులకు తెలిపారు. దోమల బెడద నివారించేందుకు తగు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు, మున్సిపాలిటీ లో పనిచేస్తున్న పారిశుద్ధ కార్మికుల ఆరోగ్య సంరక్షణకు ప్రత్యేక శిబిరాల నిర్వహించాలని ఆమె సూచించారు, కొడంగల్ ను సుందరమైన పట్టణంగా తీర్చిదిద్దే దిశగా ఇప్పటికే ప్రభుత్వం నిధులు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధిలో భాగంగా మంజూరైన పనులను ఇలాంటి జాప్యం లేకుండా పురోగతి దిశగా పనులను చేపట్టాలని అధికారులకు సూచించారు, అదేవిధంగా దేవాలయ అభివృద్ధికి కృషి చేయాలని అధికారులకు సూచించారు, ఇంజనీరింగ్ విభాగం అధికారులు నిర్లక్ష్య ధోరణితో ఉండకుండా క్షేత్రస్థాయిలో పర్యవేక్షిస్తూ పనులు వేగవంతం పూర్తి చేయాలని ఆమె అధికారులను ఆదేశించారు, ముందుగా మున్సిపల్ పరిధిలోని ఎన్కేపల్లి లో ఏర్పాటు చేస్తున్న పార్కులో అధికారులతో కలిసి పురపాలక పరిపాలన కమిషన్ మరియు డైరెక్టర్ టి.కే. శ్రీదేవి మొక్కలు నాటారు, తదనంతరం పట్టణ కేంద్రంలోని జి.ఎన్. లహోటి కాలనీలోని పార్క్, పట్టణ ప్రకృతి వనంను అదేవిధంగా అమృత్ 2.0 నీటి సరఫరా పథకం కింద నిర్మాణం చేస్తున్న ట్యాంకు పనులను పరిశీలించారు ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సుధీర్. కడ ప్రత్యేక అధికారి వెంకట్ రెడ్డి. ఎంఏయుడి జాయింట్ డైరెక్టర్ పల్లున్ కుమార్. మున్సిపల్ కమిషనర్ బలరాం నాయక్. ఇంజనీరింగ్ విభాగాల అధికారులు పాల్గొన్నారు.



## దేవాదాయ శాఖ మంత్రిని కలిసిన చేవెళ్ల నియోజకవర్గం ఇంచార్జ్ భీమ్ భరత్

**చేవెళ్ల జూన్ 10(నినాదం న్యూస్):** చేవెళ్ల నియోజకవర్గం లోని షాబాద్ మండలం కొమర బండ గ్రామంలో శ్రీ బుగ్గ రామలింగేశ్వర స్వామి దేవాలయ కమిటీ ఛైర్మన్ ఆలయ కమిటీ మెంబర్స్ చేవెళ్ళ నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి పామేన భీమ్ భరత్ గారి ఆధ్వర్యంలో మంగళవారం కొమర బండ గ్రామంలో శ్రీ బుగ్గ రామలింగేశ్వర స్వామి దేవాలయం శిథిలావస్థలో ఉంది కావున ఈ ఆలయ పునర్నిర్మాణం కోసం సిజియఫ్ నిధులు మంజూరూ చేయాలని కోరుతూ తెలంగాణ రాష్ట్ర అటవీ దేవాదాయ శాఖ మంత్రివర్యులు కొండా సురేఖ గారిని మర్యాద పూర్వకంగా కలిశారు. అనంతరం వారికీ వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో వీరితో పాటుగా పాల్గొన్న ఆలయ కమిటీ చైర్మన్ వెంకటయ్య, మాధవ రెడ్డి సత్యనా రాయణ రాణి నరహర చారి , ఆయా గ్రామ అధ్యక్షులు సుభాష్ చంద్రబోస్ కమిటీ మెంబర్ సునీత సత్తయ్య , తదితర నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## నకిలీ విత్తనాలు అమ్మితే పిడి యాక్ట్

**టాస్క్ ఫోర్స్ టీమ్ హెడ్ సిఐ రమేష్**



**మంగపేట, జూన్10 (నినాదం న్యూస్):** నకిలీ విత్తనాలు, పురుగు మందు లు విక్రయిస్తే పిడి యాక్ట్ నమోదు చేస్తామని ఫర్టిలైజర్ షాప్ యజ మాను లను టాస్క్ ఫోర్స్ టీమ్ హెడ్ సిఐ రమేష్ హెచ్చరించారు. మండల కేంద్ర మైన మంగపేటలోని ధరణి ఫర్టిలైజర్ షాప్, లక్ష్మీ ప్రసన్న ఫర్టిలైజర్ షాప్, మన గ్రోమోర్ సెంటర్లను టాస్క్ ఫోర్స్ బృందం మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా టాస్క్ ఫోర్స్ టీమ్ హెడ్ సిఐ రమేష్ మాట్లా డుతూ లైసెన్స్ కలిగిన డీలర్ వద్దనే వితనాలు కొనగోలు చేయాలని, విత్తన కొనుగోలు సమయంలో రైతులకు తప్పని సరిగా రశీదులు ఇవ్వాలని, ఎరు వులు, విత్తన, పురుగు మందుల రికార్డులు సక్రమంగా నిర్వహించాలని ఫర్టిలైజర్ షాప్ యజమానులకు సూచించారు. నకిలీ విత్తనాలు, నకిలీ పురు గు మందులు అమ్మితే పిడి యాక్ట్ నమోదు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టాస్క్ ఫోర్స్ టీమ్ హెడ్ సిఐ రమేష్, మంగపేట ఎస్సై టీ.వీ.ఆర్.సూరి, మంగపేట మండల వ్యవసాయ అధికారి నేదునూరి చేరాలు, ట్రైనీ ఎస్.ఐ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# భూ నిర్వాసితుల అభ్యున్నతే ప్రభుత్వ లక్ష్యం

**ఎమ్మెల్యే నేభూనావత్ బాలు నాయక్**



**చింతపల్లి,జూన్ 10 (నినాదం న్యూస్):** రైతులకు సాగు, తాగునీరు అందించడానికి ప్రభుత్వం చేపట్టిన ఎత్తిపోతల పథకాల నిర్మాణంలో భాగంగా భూ నిర్వాసితుల అభ్యున్నతి కోసం తమ ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని స్థానిక ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అన్నారు. దేవరకొండ పట్టణంలోని క్యాంప్ కార్యాలయంలో ముదిగొండ రోడ్డు వద్ద పెద్దగట్టు పదిమంది నిర్వాసితులకు 13 లక్షల రూపాయలు,అంబా భవాని లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుల కింద భూములు కోల్పోయిన రైతులకు ప్రభుత్వం అందిస్తున్న 32 లక్షల రూపాయల విలువ గల నష్టపరిహార చెక్కులను 30మంది లబ్ధిదారులకు మంగళవారం ఆయన పంపిణీ చేశారు. నక్కలగండి ప్రాజెక్టులో ముంపునకు గురవుతున్న వారి పునరావాసం కోసం చింతపల్లి గ్రామం వద్ద నిర్మించ తలపెట్టిన ఆర్ అండ్ ఆర్ కాలనీ కోసం సేకరించిన భూములకు ఆయా రైతులకు ప్రభుత్వం నుంచి మంజూరైన 84లక్షల రూపాయల విలువ గల నష్టపరిహారం చెక్కులను 09 మంది లబ్ధిదారులకు ఆయన అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్అండ్ ఆర్. ప్యాకేజీ కింద భూ నిర్వాసితులకు ఆర్థిక సహాయం అందించడమే కాకుండా వారి జీవనోన్నతికి అవసరమైన సహాయ సహకారం అందించడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. పెద్దగట్టు, అంబా భవాని, నక్కలగండి ప్రాజెక్టు వంటి అభివృద్ధి కార్యక్రమాలు రాష్ట్రానికి ప్రగతి దిశగా ముందడుగు వేయిస్తాయని,ఈ ప్రాజెక్టుల కింద ప్రభావితమైన ప్రజల హక్కులు, జీవనోపాధి నష్టపోకుండా చూసుకోవడం ప్రభుత్వ బాధ్యత అని అన్నారు. భూ నిర్వాసితులు ఎవరూ కూడా కలత చెందవద్దని ఆయన కోరారు. భూ నిర్వాసితులను ఆదుకోవడమే తమ ప్రభుత్వ లక్ష్యమన్నారు. అనంతరం నియోజక వర్గంలో నిర్మాణ దశలో ఉన్న వివిధ ఇరిగేషన్ ప్రాజెక్టు పనుల పురోగతి, వివిధ దశల్లో ఉన్న భూ సేకరణ పనుల పూర్తికి ఫారెస్ట్ అనుమతులు, తదితర అంశాలపై రెవెన్యూ, ఇరిగేషన్, ఫారెస్ట్ అధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ శాఖఎస్ ఇ. భద్రు, ఇఇ. నెహ్రూ నాయక్, రాములు నాయక్, యాదన్ కుమార్, సత్యనారాయణ, ఎస్‌డిసి యూనిట్ -1 నీల,డి. ఎఫ్ఓ రాజశేఖర్, ఆర్ డిఓ.రమణా రెడ్డి, ఎఫ్ డిఓ సంగీత, డిఇ.లు, ఏఇలు, ఫారెస్ట్ అధికారులు, ప్రజా ప్రతినిధులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

NINADAM CINEMA

# విజయ్ దేవరకొండ కింగ్‌డమ్‌కు విఎఫ్ఎక్స్ ఎఫెక్ట్

***జూలైకి వాయిదా పడడం ఖాయమంటూ వార్తలు***



ఇవాళ భారీ తెలుగు సినిమాలన్నీ విఎఫ్ఎక్స్ మీదనే ఎక్కువగా ఆధార పడి వుంటుతున్నాయి. ఆ వర్క్ కాస్తంత ఆలస్యమైనా... పోస్ట్ ప్రొడక్షన్ లో ఊహకందని జాప్యం ఏర్పడుతోంది. దాంతో సినిమాలను ముందు ప్రకటించిన తేదీకి విడుదల చేయలేని నిస్సహాయ స్థితిలోకి నిర్మాతలు జారిపోతున్నారు. పవన్ కళ్యాణ్ సినిమా కూడా ఈ కారణంగానే వాయిదా పడింది. తాజాగా విజయ్ దేవరకొండ కింగ్ డమ్ మూవీ మళ్లీ వాయిదా పడేలా ఉంది. ఇప్పటికే మే 30న రిలీజ్ చేస్తామని గతంలోనే ప్రకటించినా.. చివరకు జులై 4కు వాయిదా వేశారు. ఇప్పుడు మళ్లీ వాయిదా వేస్తారని తెలుస్తోంది. కింగ్ డమ్ కంటే ముందే నితిన్ నటించిన తమ్ముడు మూవీ జులై 4న రిలీజ్ డేట్ ప్రకటించింది. తమ్ముడు మూవీ ఉన్నా సరే రిలీజ్ కు ముందు డేర్ చేసింది. కానీ ఇప్పుడు వెనకడుగు వేస్తున్నట్టు తెలుస్తోంది. పవన్ కల్యాణ్ నటించిన హరిహర వీరమల్లు జూన్ 12 నుంచి తప్పుకుంది. చూస్తుంటే వీరమల్లు జులై మొదటి వారంలోనే రిలీజ్ కు రెడీ అవుతున్నట్టు సమాచారం. వీరమల్లు జులై మొదటి వారం లోనే వస్తే తమ కింగ్ డమ్ మూవీని వాయిదా వేసుకుంటా మని ఇప్పటికే నాగవంశీ క్లారిటీ ఇచ్చాడు. నిన్న అమేజాన్ తో ముంబైలో వీరమల్లు టీమ్ చర్చలు జరిపింది. ఆల్రెడీ అమేజాన్ వాళ్లు అడ్వాన్స్ ఇవ్వడంతో.. ఇప్పుడు త్వరగా రిలీ జ్ చేయాలని ఒత్తిడి పెడుతున్నారంట. వీటన్నింటి నేప థ్యంలో వీరమల్లు జులైకే షిఫ్ట్ అయినట్టు తెలుస్తోంది. ఒకటి, రెండు రోజుల్లో ప్రకటన కూడా రాబోతోంది. ఎందుకంటే పోటీ నడుమ కింగ్ డమ్ ను రిలీజ్ చేయడానికి మేకర్స్ రెడీగా లేరు.

## చిన్నారుల సమక్షంలో పుట్టిన రోజు వేడుకలు

**బసవతారకం ఆస్పత్రిలో కేక్ కట్ చేసిన బాలకృష్ణ**



ప్రముఖ నటుడు, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ పుట్టినరోజు సందర్భంగా హైదరాబాద్‌లోని బసవతారకం ఇండో అమెరి కన్ క్యాన్సర్ ఆసుపత్రిలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఆసుపత్రి సిబ్బంది, చిన్నా రుల సమక్షంలో బాలకృష్ణ కేక్ కట్ చేశారు. చిన్నారులకు ఈ సందర్భంగా ఆయన బహుమతులను అందజేశారు. ఎన్టీఆర్ దంపతుల విగ్రహానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వయసు కేవలం ఒక నంబర్ మాత్రమేన్నారు. బాలకృష్ణ అంటే ఏంటో ఇక నుంచి చూపి స్తానని అన్నారు. నా దృష్టిలో నంబర్ పెద్ద విషయం కాదు. నా వయసు అందరికీ తెలిసిందే. తల్లిదండ్రుల దీవెనలతో 64 ఏళ్లు పూర్తి చేసుకున్నా. మా నాన్న కోరిక మేరకు ఒకసారి మెడిసిన్ ఎంట్రెన్స్ రాశాను. మెడిసిన్ చదవలేదు కానీ.. సినిమాల్లో డాక్టర్ పాత్రలు చేశాను. 15 ఏళ్ల క్రితం బసవతారకం ఆసుపత్రికి ఛైర్మన్ అయ్యాను. అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన వైద్యం అందించేలా కృషి చేస్తున్నాం. బాలకృష్ణ అంటే ఏంటో ఇక నుంచి చూపిస్తాను. నాకు చాలా పొగరని అందరూ అనుకుంటారు.. అవును నన్ను చూసుకొనే నాకు పొగరు. బిరుదులకు నేను అలంకారమేమో గానీ.. బిరుదులు నాకు అలంకారం కాదు. బిరుదులు వస్తుంటాయి.. కానీ మన పని మనం చేసుకుంటూ పోవాలని బాలకృష్ణ అన్నారు. ఇకపోతే బాలకృష్ణ పుట్టినరోజు సందర్భంగా సినీ, రాజకీయ ప్రముఖులు విషెస్ తెలిపారు. అభిమానుల కోసం పుట్టినరోజు కానుకగా ఆయన నటిస్తోన్న 'అఖండ 2' నుంచి పవర్‌ఫుల్ టీజర్‌ను చిత్రబృందం పంచుకుంది. ప్రస్తుతం అది భారీ వ్యూస్‌తో సోషల్ మీడియాలో -ట్రెండింగ్‌లో ఉంది. సెప్టెంబర్ 25న ఈ సినిమా విడుదల కానుంది.

## యోగా.. ప్రపంచానికి భారత్ ఇచ్చిన పెద్ద గిఫ్ట్



యోగాను ఉద్దేశించి అగ్ర కథానాయకుడు చిరంజీవి తన అభిప్రాయాన్ని తెలిపారు. ప్రపంచానికి భారత్ ఇచ్చిన బహుమతి అని ఆయన అన్నారు. జూన్ 21న యోగా దినోత్సవాన్ని అందరూ కలిసి సెలబ్రేట్ చేసుకోవాలని పిలుపునిచ్చారు. దీని గురించి ఎక్స్ వేదికగా పోస్ట్ పెట్టారు. "ఫోకస్ వల్ల ఫిట్‌నెస్ పెరుగుతుంది. యోగా చేస్తే ఈ రెండూ వస్తాయి. యెగా డేను సెలబ్రేట్ చేసుకుందాం.. ప్రపంచానికి మన దేశం ఇచ్చిన బహుమతి యోగా. సరిహద్దులు దాటి దీన్ని సెలబ్రేట్ చేసుకుందాం" అని ట్వీట్‌లో పేర్కొన్నారు. యోగాకు మరింత ప్రాచుర్యం కల్పించేందుకు ఏపీ ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా ప్రతిష్టాత్మకంగా అంతర్జాతీయ యోగా మాసోత్సవాలను నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. ఇందులో భాగంగా అన్ని రాష్ట్రాల్లో యోగా డేను నిర్వహిస్తున్నారు. దీనిపై ప్రధాని మోదీ కూడా హర్షం వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్‌లో యోగా దినోత్సవంపై ప్రజల్లో ఉత్సాహాన్ని చూస్తుంటే ఎంతో ఆనందంగా ఉందని, ఏపీ ప్రజలు చేస్తున్న కృషి ప్రశంసనీయమని కొనియాడారు. యోగాను నిత్య జీవితంలో భాగం చేసుకోవాలని ఆయన పేర్కొన్నారు. జూన్ 21న ఏపీలో యోగా దినోత్సవం నిర్వహించుకునేందుకు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నట్లు తెలిపారు.

## మాల్దీవుల బ్రాండ్ అంబాసిడర్‌గా కత్రినా



పర్యాటకులకి మాల్దీవ్స్ ఎంతటి ఉల్లాసాన్ని ఉత్సాహాన్ని ఇస్తుందనేది ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. నీలి రంగు సముద్రం చూస్తుంటేనే మనసు పులకరించిపోతుంది. అయితే మాల్దీవ్స్ జీవితంలో ఒక్కసారైన చూడాలని చాలా మందికి కల ఉంటుంది. ఇప్పుడు మాల్దీవులకి గ్లోబల్ బ్రాండ్ అంబాసి డర్‌గా కత్రినా కైఫ్ ఎంపికయింది. మాల్దీవులను ప్రముఖ పర్యాటక గమ్యంగా పరిచయం చేయడంలో భాగంగా కత్రినాని అంబాసిడర్‌గా ఎంపిక చేసినట్టు మాల్దీవుల టూరిజం ప్రమోషన్ సంస్థ అయిన మా ల్దీవ్స్ మార్కెటింగ్ అండ్ పబ్లిక్ రిలేషన్స్ కార్పొరేషన్ తాజాగా ప్రక టించింది. కత్రినా కైఫ్ రాయబారిగా ఎంపిక కావడం పట్ల ఆనం దం వ్యక్తం చేస్తూ.. మాల్దీవులు అనేవి సహజసిద్ధమైన అందం, ఎంతో ప్రశాంతంగా ఉండే ప్రదేశం. మాల్దీవుల అధ్యక్షుడు మొహ మ్మద్ ముఇజ్జు ఇచ్చిన ఆహ్వానానికి సానుకూలంగా స్పందించిన , భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జూలై నెలలో మాల్దీవులకు వెళ్లే అవకాశముందంటూ నెట్టింట ప్రచారం జరుగుతుంది. ఇదే నిజమైతే ముఇజ్జు అధ్యక్షుడిగా పదవీ బాధ్యతలు చేపట్టిన తర్వాత ప్రధాని మోదీ మొదటి పర్యటన అవు తుంది. కత్రినా కైఫ్ గ్లోబల్ అంబాసదర్‌గా, మరోవైపు ప్రధాని మోదీ పర్యటన ..ఈ రెండు సంఘటనలూ మాల్దీ వులను ఒక ప్రపంచ స్థాయి పర్యాటక కేంద్రంగా బలోపేతం చేయడం ఖాయం అని నెటిజన్స్ అంటున్నారు.

## ది ఢిల్లీ ఫైల్స్' టైటిల్ బెంగాల్ ఫల్స్‌గా మార్పు

'ది కశ్మీర్ ఫైల్స్', 'ది తాష్కెంట్ ఫైల్స్' వంటి సంచలన చిత్రాలతో దేశవ్యాప్తంగా గుర్తింపు పొందిన దర్శకుడు వివేక్ రంజన్ అగ్నిహోత్రి తన తదుపరి చిత్రం 'ది ఢిల్లీ ఫైల్స్' అనే సినిమాతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్న విషయం తెలిసిందే. ఈ సినిమాను 'ది కశ్మీర్ ఫైల్స్' నిర్మించిన టాలీవుడ్ బ్యానర్ అభిషేక్ అగర్వాల్ ఆర్ట్స్ పతాకంపై అభిషేక్ అగర్వాల్ నిర్మిస్తున్నారు. ఇప్పటికే షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ చిత్రం సెప్టెంబర్ 5న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో చిత్రయూనిట్ చిత్ర టైటిల్‌పై సంచలన నిర్ణయం తీసుకున్నాడు. ఈ సినిమా టైటిల్‌ను 'ది ఢిల్లీ ఫైల్స్ నుంచి 'ది బెంగాల్ ఫైల్స్: రైట్ టు లైఫ్ అని మార్చినట్లుగా ప్రకటించాడు. దీంతో ఈ చిత్రం ది బెంగాల్ ఫైల్స్ అంటూ ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ సినిమా టీజర్‌ను జూన్ 12న విడుదల చేయనున్నారు. అభిషేక్ అగర్వాల్, పల్లవి జోషి సహనిర్మాతలుగా వ్యవహరించిన ఈ చిత్రంలో మిథున్ చక్రవర్తి, అనుపమ్ ఖేర్, పల్లవి జోషి, గోవింద్ నామ్‌దేవ్ వంటి ప్రముఖ నటులు కీలక పాత్రల్లో నటించారు.

## 'కన్నప్ప' ట్రైలర్‌కు ముహూర్తం ఫిక్స్.!




మంచు ఫ్యామిలీ ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న కన్నప్ప చిత్రం నుంచి మేకర్స్ ట్రైలర్ అప్డేట్‌ను పంచుకున్నారు. కలెక్షన్ కింగ్ మంచు మోహన్ బాబు నిర్మిస్తున్న ఈ భారీ ప్రాజెక్ట్‌లో మంచు విష్ణు కథానాయకుడిగా నటిస్తున్న విషయం తెలిసిందే. ఈ చారిత్రక చిత్రానికి మహాభారతం సీరియల్ ఫేమ్ ముఖేష్ కుమార్ సింగ్ దర్శకత్వం వహిస్తున్నారు. ఈ సినిమాలో ప్రభాస్‌తో పాటు బాలీవుడ్, కోలీవుడ్ అగ్రతారలు కూడా నటిస్తున్న విషయం తెలిసిందే. భారీ బడ్జెట్ తో రాబోతున్న చిత్రం జూన్ 27న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ సందర్భంగా మూవీ నుంచి ట్రైలర్ అప్‌డేట్‌ను పంచుకున్నారు మేకర్స్. ఈ సినిమా ట్రైలర్‌ను శుక్రవారం(జూన్ 13) రోజున విడుదల చేయనున్నట్లు చిత్ర బృందం ఎక్స్ వేదికగా ప్రకటించింది.

6tPrinted, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai Enterprises Plot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S). Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, RNI NO. APTEL /2003/11288, CELL : +91 80742 79741